మాటల్ గత వారం పుస్తకాల పై విహంగ వీక్షణ్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

గుంటూరు

: fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

23-5-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 111 పేజీలు: 12 వెల: 6.50

ఇడి అన్ని హద్దులు దాటేసింది: 'సుప్రీం'

కేరళలో మళ్లీ విజృంభిస్తున్న కరోనా

9లో



గురువారం విజయవాడలో జీవ వైవిధ్యంపై ప్రచురించిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డి.సిఎం పవన్

# ప్రతి జిల్లాలో బయో డైవర్సిటీ పార్కు

## ప్రతి గ్రామంలో పల్లెవనం

## సనాతన ధర్మం మతోన్మాదం కాదు: డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకృతిని పరిరక్షించుకుంటేనే మనం ఉంటాం. చెట్లు తొలగించడం కాదు. ప్రతిఒక్కరు మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలి. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, అటవీ పర్యావరణశాఖ మంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ప్రకృతి నుంచి తీసుకోవడం కాదు. ఇవ్వడానికి అలవాటు పడాలని పిలుపునిచ్చారు. నేటి సమాజంలో ప్రకృతి నుంచి తీసుకోవడమే కానీ ఇవ్వడం >>2

# పంటలవారీగా సాగు ప్రణాళిక

## ● డిమాండ్ ఉన్న పంటలనే రైతులు వేయాలి ● హెచ్డీ బర్లే పొగాకుకు ఈ యేడాది క్రాప్ హాలిడే ● ప్యూర్ జ్యూస్‌లపై జిఎస్టీ తగ్గింపునకు కృషి: సిఎం చంద్రబాబు



**విజయవాడ, మే 22, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పంటల సాగు అనేది జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ల డిమాండ్‌కు అనుగుణంగా జరగాలని, ఇందుకు సంబంధించి పంటల వారీ సాగు ప్రణాళికపై వ్యవసాయ శాఖ ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఏ పంటలు ఎంతమేర విస్తీర్ణంలో సాగు చేయాలో రైతులకు ముందే చెప్పడం వల్ల డిమాండ్‌సప్లయ్ మధ్య సమతూకం ఉంటుందన్నారు. అలాగే కేవలం డిమాండ్ ఉన్న పంటల్ని మాత్రమే సాగు చేస్తే రైతులు నష్టపోకుండా పోకుండా ఉంటారని అన్నారు. క్రాప్ ప్లానింగ్ అనేది చాలా శాస్త్రీయంగా జరగాలని, జాతీయ అంతర్జాతీయ ప్రరిణామాలు, మార్కెట్లు, దిగుబడులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆర్టీజీఎస్, వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న స్వల్పకాలిక, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం క్యాబినెట్ సబ్ కమిటీ దృష్టిపెట్టాలన్నారు. కమిటీలోకి కొత్తగా మంత్రులు గొట్టిపాటి రవికుమార్, రామానాయుడును సభ్యులుగా తీసుకున్నారు. పొగాకు, కోకో, మామిడి, ధాన్యం రైతుల సమస్యలపై సిఎం క్యాంపు కార్యాలయంలో గురువారం అధికారులు, మంత్రులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు.

**అవసరాన్ని బట్టి ప్రభుత్వం ద్వారా కోకో కొనుగోళ్లు :**
రైతుల దగ్గర ఉన్న కోకో పంట నిల్వలను కేజీ రూ.500కు కంపెనీల ద్వారా కొనుగోళ్లు జరిపేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రూ.500 కన్నా తక్కువకు రైతులు పంట అమ్మాల్సిన అవసరం లేదని... అవసరమైతే ప్రభుత్వం ద్వారా నేరుగా కొనుగోళ్లు జరపాలని చెప్పారు. ప్రస్తుతం 1,200 మెట్రిక్ టన్నుల నుంచి 1500 మెట్రిక్ టన్నుల కోకో నిల్వలు ఉన్నాయని... వీటిలో 600 మెట్రిక్ టన్నులు మాత్రమే రైతుల దగ్గర ఉన్నాయని వాటిని మాత్రమే కొనుగోళ్లు చేయాల్సి ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

**హెచ్డీ బర్లే పొగాకు నిల్వల వివరాల నమోదు :**
సుమారు 20,000 మిలియన్ కేజీల మేర రాష్ట్రంలో రైతుల దగ్గరున్న హెచ్డీ బర్లే పొగాకు నిల్వలను కొనుగోళ్లు చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు. డిమాండ్ లేనందున రైతులు నష్టపోకుండా ఉండడానికి ఈ ఏడాది హెచ్డీ బర్లే పొగాకు రకానికి క్రాప్ హాలిడే ప్రకటిస్తున్నట్టు అధికారులు చెప్పారు. రైతుల దగ్గర హెచ్డీ బర్లే రకం పొగాకు నిల్వలు ఎంత ఉన్నాయనే దానిపై యాప్ ద్వారా కచ్చితమైన వివరాలు సేకరించాలని చెప్పారు. టొబాకో బోర్డులో ఇందుకు సంబంధించి సెల్ ఏర్పాటు చేసి రోజువారీ కొనుగోళ్ల వివరాలను నమోదు చేస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మరోవైపు హెచ్డీ బర్లే, వైట్ బర్లే రకాలను టొబాకో బోర్డులో చేర్చాల్సిందిగా ముఖ్యమంత్రి ఇప్పటికే కేంద్ర వాణిజ్య శాఖ మంత్రికి >>2

# రాష్ట్రంలో సంక్షేమం ఊసేలేదు..

## విజయసాయిరెడ్డి అమ్ముడుపోయారు: మాజీ సిఎం జగన్



**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఖజానాను ప్రైవేట్ వ్యక్తులకు తాకట్టు పెట్టారని మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆరోపించారు. వైకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇందులో భాగంగా అయన రాష్ట్రంలో జరుగుతున్న వివిధ అంశాల మీద ఆయన ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లుతెలిపారు. ఆయనవివిధంశాలపై ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ,వాటికి సంబంధించి పవర్ పాయింట్ ప్రజంటెషన్ చేసారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక నాణేనికి రెండో వైపులా.. కూటమి ప్రభుత్వం గురించి ప్రజలకు వాస్తవాలను తెలియజేసే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న సచివాలయం, అసెంబ్లీ భవనాలు సరిపడా ఉన్నప్పటికీ, 53 లక్షల చదరపు అడుగుల పైచిలుకు విస్తీర్ణంతో కొత్త నిర్మాణాలు చేపట్టాల్సిన అవసరం ఏముందని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అనవసరపు వ్యయంతో పాటు, కాంట్రాక్టులు కట్టబెట్టి ఆర్థిక ప్రయోజనాలు పొందడానికే ఈ భారీ నిర్మాణాలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. ప్రస్తుతం తాత్కాలిక అసెంబ్లీ, సచివాలయం ఆరు బ్లాకుల్లో >>2

# 26కు 'సీమ'లోకి రుతు పవనాలు!

## భారీ వర్షసూచన

**విజయవాడ,మే 22,ప్రభాతవార్త ప్రతినిధి:** నైరుతి రుతుపవనాలు మే 23 లేదా 24 నాటికి కేరళలోకి ప్రవేశించడానికి అత్యంత అనుకూల పరిస్థితులు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది. 26 నాటికి రాయలసీమ మీదుగా ఆంధ్రాలోకి ప్రవేశిస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇకపోతే వచ్చే 2,3రోజుల్లో రాష్ట్రంలో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని తెలిసింది.తూర్పు మధ్య అరేబియా సముద్రం మీదుగా ఉత్తర కర్ణాటక-గోవా తీరాల నుండి కోస్తాంధ్రవరకు సముద్ర మట్టా >>2

# ఢిల్లీలో సిఎం చంద్రబాబు

## రెండు రోజులు పర్యటన, నేడు పలువురు కేంద్ర మంత్రులతో భేటీ

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు రెండ్రోజుల పర్యటన కోసం అమరావతి నుంచి ఢిల్లీకి గురువారం బయలుదేరి వెళ్లారు. శుక్రవారం ఈ నెల 23వ తేదీన ఏడుగురు కేంద్ర మంత్రులతో సీఎం భేటీ కానున్నారు. రాష్ట్రానికి సంబంధించి పలు ప్రాజెక్టులు, కేంద్ర పథకాలపై మంత్రులతో చర్చించి సహకారం కోరనున్నారు. అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్, ప్రహ్లాద్ జోషి, అశ్వినీ వైష్ణవ్, సిఆర్ పాటిల్, జితేంద్ర సింగ్‌లతో ముఖ్యమంత్రి భేటీ కానున్నారు. డిఫెన్స్ పరిశ్రమలు, స్పేస్ మాన్యుఫాక్చరింగ్ పరిశ్రమలు, ఎలక్ట్రానిక్ తయారీ పరిశ్రమలు, పోలవరం బనకచర్లకు కేంద్ర సాయం, ప్రతి ఇంటికీ తాగునీరు, రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులు, తదితర అంశాలపై సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రులతో ప్రధానంగా చర్చించనున్నారు. సిఎం ఢిలీ పర్యటన షెడ్యూల్ ఉదయం 10గంటలకు పునరుత్పాదక ఇంధనశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో సిఎం భేటి కానున్నారు. ఉదయం 11 గంటలకు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశం కానున్నారు.

మధ్యాహ్నం 12 గంటలకు జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో, మధ్యాహ్నం ఒంటిగంటకు సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్‌తో సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం 3గంటలకు ఆర్థికశాఖ మంత్రి >>2



23-5pg2exHMNWJQE.qxd:23-5pg2exHMNWJQE.qxd 01/01/01 10:02 AM Page 1





గురువారం రాజస్థాన్‌లోని బికనీర్‌లో కర్ణిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ప్రధాని మోడీ

# పంటలవారీగా సాగు ప్రణాళిక

>> లేఖ రాశారు. అలాగే ఈ వారం తన ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులతో రైతాంగ సమస్యలపై చర్చిస్తానని సిఎం తెలిపారు.

**మ్యాంగో జ్యూస్ వినియోగం పెంచేలా చర్యలు**

మ్యాంగో పల్ప్‌కు సంబంధించి ఆర్డర్లు రాకపోవడంతో మామిడి రైతులు ఆందోళన చెందకుండా తక్షణమే పల్ప్ ప్రాసెసింగ్ కంపెనీలు కొనుగోళ్లు జరిపేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. అయితే పాతనిల్వలు కంపెనీల దగ్గర మిగిలి పోవడంతో కొత్తగా కొనుగోళ్లు చేయడానికి ఆస్కారం లేకుండా పోయిందని అధికారులు వివరించారు. అలాగే పల్ప్ ప్రాసెసింగ్ కంపెనీలకు బ్యాంకులు రుణాలు ఇవ్వకపోవడం కూడా ఇందుకు కారణమైందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి పల్ప్ ప్రాసెసింగ్ కంపెనీలకు బ్యాంకులు రుణాలు ఇచ్చేలా అధికారులు చూడాలని సిఎం అన్నారు. ప్యూర్ జ్యూస్‌లపై సైతం కేంద్ర ప్రభుత్వం 40 శాతం జీఎస్టీ విధించడంతో మామిడి కొనుగోళ్లు మందగించాయని... ప్యూర్ జ్యూసెస్‌కు జీఎస్టీ తగ్గించేలా కేంద్రంతో సంప్రదింపులు జరపాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. అలాగే మ్యాంగో పల్ప్ జ్యూస్ వినియోగం పెంచేందుకు మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు అందించడంతో పాటు... తిరుమలకు వచ్చే భక్తులకు టిటిడి మ్యాంగో జ్యూస్ అందించే అంశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు.

**వరి, టొమాటా రైతుల సమస్యపైనా చర్చ**

టొమాటో పంట గురించి కూడా ముఖ్యమంత్రి చర్చించారు. రాష్ట్రంలో టొమాటో ప్రాసెసింగ్ యూనిట్లు పెరిగేలా ప్రోత్సహించి... రైతులు ఆశించిన ధర వచ్చేలా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి చెప్పారు. మరోవైపు ధాన్యం సేకరణలో ఎలాంటి సమస్య లేదని, ఏ ప్రాంతాల్లో అయితే తడిచిన ధాన్యం ఉందో వాటిని కూడా కొనుగోలు చేశామని అధికారులు ముఖ్యమంత్రికి చెప్పారు. ఈ సమీక్షలో మంత్రులు అచ్చెన్నాయుడు, నాదండ్ల మనోహర్, గొట్టిపాటి రవి, రామానాయుడు, పయ్యావుల కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

**ఢిల్లీ బయలు దేరిన వెళ్ళిన సిఎం చంద్రబాబు**

గురువారం తన వ్యక్తిగత కార్యాలయంలో వివిధ సమీక్షలు,సమావేశాల్లో పాల్గొన్న సిఎం చంద్రబాబు సాయంత్రం ఢిల్లీ బయలు దేరి వెళ్లారు. ఢిల్లీలో ఆయనకు ఎపికి చెందిన కేంద్రమంత్రులు కూటమి ఎంపీలు ఘనస్వాగతం పలికారు. అక్కడ నుంచి ఆయన జనపథ్‌లోని తన నివాసగృహానికి చేరుకున్నారు. ఈ రాత్రి అక్కడే బస చేసారు. ఈ నెల 23న ఢిల్లీలో ఏడుగురు కేంద్రమంత్రులతో చంద్రబాబు భేటీకానున్నారు., ఈ నెల 24న నీతి ఆయోగ్ పాలక మండలి భేటీకి హాజరవుతారు. తిరిగి 24న ఢిల్లీ నుంచి నేరుగా సీఎం కుప్పం వెళ్లనున్నారు.

# బయో డైవర్సిటీ పార్కు

>> అలవాటు లేకుండా పోయిందని అన్నారు. ప్రకృతిని రక్షించుకుంటే.. ప్రకృతి మనల్ని రక్షిస్తుందని తెలిపారు. మన రాష్ట్రంలోనూ అటవీ భూములు ఆక్రమించుకునే వారు ఉన్నారు... కొత్తగా అడవులు సృష్టించాలన్న ఆలోచన ఉన్నవారు కరవయ్యారన్నారు. జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు మన ఇంటి నుంచే మొదటి అడుగు వేయాలని కోరారు. జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం తరఫున ప్రతి జిల్లాలో ఒక బయో డైవర్సిటీ పార్కు, ప్రతి గ్రామంలో ఒక పల్లెవనం ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. గురువారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ పర్యావరణం అంటే కేవలం మొక్కలకు సంబంధించిన విషయం కాదు. అది మన జీవన శైలి. ప్రకృతిని పరిరక్షించుకుంటేనే పర్యావరణ సమతౌల్యం సాధ్యపడుతుంది. ప్రకృతి పరిరక్షణకు మనం ఏమైనా చేయాలి అనుకుంటే ముందుగా ఉన్నదాన్ని చెడగొట్టకుండా ఉంటేచాలు. నా వరకూ నేను 8 ఎకరాల పొలంలో దున్నడం మానేసి అక్కడ సహజంగా మొక్కలు పెరిగే ఏర్పాటు చేశాను. మన సంస్కృతి చెప్పే వసుధైక కుటుంబం ప్రతి జీవికి బతికే హక్కు కల్పిస్తుంది. జీవ వైవిధ్యాన్ని పరిరక్షించుకోవడానికి మన వంతు మనం చిన్న చిన్న పనులు చేస్తే చాలు. ప్రకృతి విధ్వంసం ప్రమాదకరం. దాన్ని సరిదిద్దుకోకపోతే సమస్త మానవ జాతి నష్టపోతుంది. మొక్కలు నాటితే దాన్ని ఆధారంగా చేసుకుని ఎన్నో జీవులు వస్తాయి. మనతో పాటు సమస్త జీవరాశులు బతకాలన్నదే జీవ వైవిధ్యం తాలూకు సారాంశం. జీవ వైవిధ్యాన్ని పెంచడం మనందరం బాధ్యతగా స్వీకరించాలి. మన పూర్వీకులు చెట్లను పూజించే వారు. నదులను దేవతలుగా భావించేవారు. సనాతనధర్మం అంటే మతోన్మాదం కాదు.. ప్రకృతిలో మమేకమయ్యే జీవన విధానం. ప్రకృతిని కాపాడుకోవడం మన బాధ్యత. మనిషి చేసే విధ్వంసం ఊహించని స్థాయిలో ఉంది. తూర్పు కనుమలలో మనకున్న శేషాచలం, నల్లమల, పాపికొండలు జీవ వైవిధ్యానికి నిలయాలు. అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో ఒక బయో డైవర్సటీ పార్కు, ప్రతి గ్రామంలో ఒక పల్లెవనం ఏర్పాటు చేస్తాం. ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా మొక్కలు నాటాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి బయో డైవర్సిటీ బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయకుమార్, ఏపీటీఎస్ ఛైర్మన్ మోహన్ కృష్ణ, బోర్డు మెంబర్ సెక్రెటరీ రామకృష్ణ, అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.అనంతరాము, ఏపీ ఎఫ్.డి.సి. ఎండీ ఆర్.పి. ఖజురియా తదితరులు పాల్గొన్నారు.

# స్లీపర్ సెల్స్‌పై విచారణ చేయండి

## డిజిపికి హైకోర్టు ఆదేశం

**విజయవాడ,మే 22,ప్రభాతవార్త ప్రతినిధి:** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో రాష్ట్రంలో 'స్లీపర్ సెల్స్'గా వ్యవహరిస్తు్న వ్యక్తులను గుర్తించేందుకు విచారణ జరపాలని డిజిపిని హైకోర్టు ఆదేశించింది. పిటీషనర్లు సమర్పించిన వివరాలను పరిగణనలోకి తీసుకొని స్లీపర్‌సెల్స్ పై విచారణ జరిపి, నివేదిక ఇవ్వాలని స్పష్టం చేసింది. తదుపరి విచారణను వాయిదా వేసింది. లిటిగేషన్ పిటిషన్ లో ప్రతివాదిగా ఉన్న ఎన్ఐఎకు కూడ నోటీసులు జారీ చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ ఈ ఉత్తర్వులిచ్చారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం కేంద్ర నిఘా వర్గాల సమాచారం ప్రకారం... పాకిస్తాన్-ఐఎస్ఐకి చెందిన పలువురు స్లీపర్ సెల్స్‌గా భారత్‌లో ఉన్నారని, అందులో కొందరు నంద్యాల, గుంటూరు, కడప తదితర ప్రాంతాల్లో ఆశ్రయం పొందుతున్నారని పేర్కొంటూ న్యాయవాది ఎస్.గౌతమి ప్రొద్దుటూరుకు చెందిన ఎ.శివకుమార్ హైకోర్టులో వ్యాజ్యాలు దాఖలు చేశారు.

## తల్లికి వందనం రూ.15వేలు

# వచ్చేనెల జమ

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర విద్యార్థులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. తల్లికి వందనం కింద కుటుంబం చదువుకుంటున్న పిల్లలందరికీ ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా వాగ్దానంచేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఓ విద్యా సంవత్సరం కూడ ముగిసింది. ఇంకా తల్లికి వందనం పథకం క్రింద డబ్బు జమ చేయక పోవడంపై పలు విమర్శలు వస్తున్నాయి. స్కూళ్లు తెరిచేలోగా తల్లుల అకౌంట్‌లోకి రూ.15వేలు జమ చేయను న్నట్లు ప్రభుత్వం తెలిపింది. సంక్షేమ పథ కాల వార్షిక క్యాలెండర్ విడుదల చేయాలని సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అందులో ఏనెలలో ఏ పథకం అమలు చేస్తామనే వివరాలు ప్రజలకు తెలియచేయాలని అన్నారు. తల్లికి వందనం పథకం కింద స్కూళ్లు తెరిచేలోగా విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లోకి రూ.15వేలు జమ చేస్తామని సిఎం చంద్రబాబు అన్నారు.

# సిఎం చంద్రబాబు

>> నిర్మలా సీతారామన్‌తో సిఎం భేటీ కానున్నారు. సాయంత్రం 4 గంటలకు కేంద్ర హోంమంత్రి అధ్యక్షతన కొత్త క్రిమినల్ చట్టాల అమలుపై సమీక్షకు హాజరుకానున్నారు. రాత్రి 9గంటలకు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీశాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్‌ను కలవనున్నారు. 24న భారత్ మండపంలో జరిగే నీతిఆయోగ్ పాలక మండలి సమావేశానికి సీఎం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ హాజరుకానున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 23-05-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
ఏకాదశి రా.10.26
ఉత్తరాభాద్ర మ.3.58
వర్జ్యం రా.2.51-4.19
దు.8.12-9.04, 2) మ.12.31-మ.1.23
శుభసమయం : ఉ.9.10-9.40
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** పాత మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. విందు, వినోదాలలో పాల్గొంటారు. వస్తుసేకరణ.

**వృషభం:** ఆర్థిక అభివృద్ధి సాధిస్తారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. దైవదర్శనాలు.

**మిథునం:** కుటుంబంలో సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. పనులలో ఆటంకాలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు.

**కర్కాటకం :** విలువైన వస్తువులు, పత్రాలు జాగ్రత్త అవసరం. ఉద్యోగాలలో స్థానమార్పులు వుంటాయి. ప్రయాణాలు.

**సింహం:** దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు. సభలు సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు.

**కన్య :** ఉద్యోగయత్నాలు ఫలిస్తాయి. బాకీలు వసూలవుతాయి. జీవిత భాగస్వామి నుండి ధనలాభం పొందుతారు.

**తుల :** వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. అనుకోని ఖర్చులు పెరుగుతాయి. వాహనయోగం.

**వృశ్చికం:** జీవితభాగస్వామితో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**ధనుస్సు:** మీలోని ప్రతిభ వెలుగులోకి వస్తుంది. అనుకోని అవకాశాలు లభిస్తాయి వాటిని సద్వినియోగం చేసుకోండి.

**మకరం:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. వస్తులాభాలు.

**కుంభం:** సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఆధ్యాత్మికచింతన.

**మీనం :** ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. దూరప్రాంతాల నుండి శుభవార్తలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



కల్నల్ మన్‌ప్రీత్‌సింగ్‌కు కీర్తిచక్ర పురస్కారం మరణానంతరం గురువారం న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో వారి కుటుంబసభ్యులకు ప్రదానం చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

# అబద్ధపు హామీలతో పనిచేస్తున్న ప్రభుత్వం

## మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

**ఒంగోలు, మే 22, ప్రభాతవార్త :** మాయ మాటలు, అబద్దపు హామీలతో చంద్రబాబునాయుడు ప్రభుత్వం రాష్ట్రంలో పని చేస్తుందని మాజీ మంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజియన్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. ఒంగోలులో వైసీపీ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో రైతుల పట్ల కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో వ్యవసాయం దండగా అని మాట్లాడిన చంద్రబాబునాయుడు మాటకి తగినట్టుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో మార్క్‌ఫెడ్ ద్వారా రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిది అని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన గిట్టుబాటు ధరలు కల్పించాలని ఆయన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పొగాకు రైతులకు సరైన గిట్టుబాటు ధర కల్పించి పొగాకు రైతులను ఆదుకోవాలని కోరారు. లేని పక్షంలో రైతుల ఆగ్రహానికి కూటమి ప్రభుత్వం గురి కాక తప్పదని హెచ్చరించారు. పొగాకు రైతులకు అండగా నిలిచేందుకు ఈనెల 28వ తేదీన వైసీపీ పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి పొదిలి పట్టణానికి రానున్నారని తెలియజేశారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పొగాకు రైతులు గిట్టుబాటు ధరలు లేక ఆందోళన చెందుతున్న తరుణంలో పొగాకు రైతులకు అండగా నిలిచేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తమ పోరాటాన్ని చేస్తుందని అందులో భాగంగా ఈనెల 28వ తేదీ పొదిలి పట్టణానికి జగన్‌మోహన్‌రెడ్డి రానున్నట్లు ఆయన తెలిపారు. పొదిలి నందు పొగాకు వేలం కేంద్రాన్ని ఆయన పొగాకు రైతులతో కలిసి పరిశీలిస్తారని జిల్లాలోని పొగాకు రైతులతో పాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కోరారు.

# జమ్ముకాశ్మీర్ మాజీ గవర్నర్‌పై సిబిఐ ఛార్జ్‌షీట్!

**శ్రీనగర్, మే 22:** కిరు జలవిద్యుత్ ప్రాజెక్టులో రూ.2,200 కోట్ల సివిల్ పనుల కేటాయింపులో అవినీతి ఆరోపణలపై జమ్మూ కశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్‌తో పాటు మరో ఐదుగురిపై గురువారం కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) చార్జిషీట్ దాఖలు చేసింది. మూడేళ్ల దర్యాప్తు తర్వాత సీబీఐ తన నివేదికను ప్రత్యేక కోర్టుకు సమర్పించింది. జమ్మూ కశ్మీర్ ప్రభుత్వ అభ్యర్థన మేరకు సీబీఐ ఏప్రిల్ 2022లో కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. సత్యపాల్ మాలిక్ ఆగస్టు 2018 నుంచి అక్టోబర్ 2019 వరకు జమ్మూ కశ్మీర్ గవర్నర్‌గా కొనసాగారు. ఈ వైపు సీబీఐ చార్జిషీట్ దాఖలు చేసిన తర్వాత ఆయన ఆసుపత్రిలో చేరారు. ఈ విషయాన్ని ఆయన సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. తాను ఎవరితోనూ మాట్లాడలేని స్థితిలో ఉన్నానని ఇన్‌స్టా పోస్ట్‌లో పేర్కొన్నారు. తనకు చాలామంది శ్రేయోభిలాషుల నుంచి ఫోన్‌కాల్స్ వస్తున్నాయని.. వాటికి తాను సమాధానం చెప్పలేకపోతున్నానన్నారు. మాలిక్ 2018 ఆగస్టు 23 నుంచి 2019 అక్టోబర్ 30 వరకు జమ్మూ కశ్మీర్ గవర్నర్‌గా ఉన్నారు. కిరు జల విద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించిన రెండు ఫైల్స్‌ను అప్రూవ్ చేసేందుకు తనకు రూ.300కోట్ల లంచం ఆఫర్ చేశారని ఆయన వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. గతేడాది సిబిఐ సోదాల తర్వాత తనపై వచ్చిన అవినీతి ఆరోపణలను ఆయన ఖండించారు. తానే ఫిర్యాదు చేస్తే తన ఇంట్లో సోదాలు నిర్వహించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తనపై వచ్చిన ఆరోపణలను ఆయన ఖండించారు. అవినీతికి పాల్పడిన వారిపై దర్యాప్తు చేయడానికి బదులుగా సీబీఐ తన నివాసంపై దాడులు చేసిందని మాలిక్ పేర్కొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలలకు ఎన్ఎంసి నోటీసులు

**విజయవాడ,మే 22,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సుమారు 15 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో బోధకుల కొరత,ఇతర లోపాలపై జాతీయ వైద్య కమీషన్(ఎన్ఎంసీ) సంజాయిషీ నోటీసులు జారీ చేసింది. ఇతర రాష్ట్రాల్లోని కళాశాలలకూ ఇదే విధంగా నోటీసులు పంపింది. రాష్ట్రంలోని కళాశాలలకు వచ్చిన నోటీసుల్లో డిపార్ట్‌మెంట్ల వారీగా ప్రొఫెసర్లు/ట్యూటర్ల కొరతను ప్రధానంగా ప్రశ్నించింది. క్లినికల్ అండ్ పారా క్లినికల్ విభాగాల్లో ఫాకల్టీ తక్కువగా ఉండటంపై ఆక్షేపణ తెలియచేసింది. నిర్ణీత సంఖ్యలో పడకలు లేవని, విద్యార్థులకు శరీర నిర్మాణాన్ని నేర్పించేందుకు మృతదేహాలు తగిన సంఖ్యలో లేవని, మైనర్,మేజర్ శస్త్రచికిత్సన గురించి వివరాలు సమర్పించలేదని, అనుభవంలేని బోధకులున్నారంటూ ఆయా ప్రిన్సిపాళ్లకు పంపిన నోటీసుల్లో ఎన్ఎంసి స్పష్టం చేసింది. ఈ నెల 5నుండి నోటీసులు వస్తున్నట్లు ఓ ప్రిన్సిపాల్ తెలిపారు. విజయవాడ లోని ప్రభుత్వ వైద్య కళాశాలలోని 19 డిపార్ట్‌మెంట్లలో ఫ్యాకల్టీ/రెసిడెంట్/ట్యూటర్లు తక్కువగా ఉండటంపై వివరణ కోరింది. భోధన సిబ్బంది ఆదాయ వివరాలు డిక్లరేషన్‌ద్వారా సమర్పించకపోవడంపై పలుకళాశాలలను తప్పుబట్టింది. ఎస్వీఎంసీ(తిరుపతి) వారు పంపిన కమ్యూనిటీ మెడిసిన్ వీడియో ఫైలు తక్కువ సైజులోపంపాలని పేర్కొనడం గమనార్హం. ప్రిన్సిపాళ్లు ఇచ్చే వివరణలకు అనుగుణంగా ఎన్ఎంసి తదుపరి చర్యలు తీసుకోనుంది. వివరణలు సంతృప్తికరంగా లేకుంటే, కిందటేడాది మాదిరిగానే జరిమానా విధించే అవకాశం ఉంది.

# 26కు 'సీమ'లోకి రుతు పవనాలు!

>> నికి 3.1 కి.మీ ఎత్తు వరకు ఆవర్తనం కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. దీని ప్రభావంతో రాష్ట్రంలో మరోరెండు రోజులు మేఘావృతమైన వాతావరణంతో పాటు చెదురుమదురుగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. గంటకు 40-50కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నందున హోర్డింగ్స్, చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు దగ్గర నిలబడరాదన్నారు. పిడుగులతో కూడిన భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గురువారం రాష్ట్రంలో అక్కడక్కడ భారీవర్షాలు పడ్డాయి. విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో పలు చోట్ల మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. శుక్రవారం) అల్లూరి సీతారామరాజు జిల్లాలో మోస్తరు నుండి భారీ వర్షాలు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు, నంద్యాల, కర్నూలు, అనంతపురం, వైఎస్సార్, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుండి మోస్తరు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. బుధవారం రాత్రి 7 గంటల నాటికి అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో 52 మి.మీ., అనంతపురం జిల్లా చిన్నముష్టురులో 51.5మి.మీ, అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో 50మి.మీ., గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో 48 మి.మీ., కృష్ణాజిల్లా గిలకలదిండిలో 47మి.మీ., 43 ప్రాంతాల్లో 30మి.మీ., కు పైగా వర్షపాతం రికార్డయిందన్నారు. నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే సమయం దగ్గరపడుతున్న కొద్దీ వాతావరణంలో మార్పులు కనిపిస్తున్నాయి. పరిస్థితి అనుకూలంగా ఉండటంతో ఇవి దక్షిణ అరేబియా సముద్రం ఈశాన్య బంగాళాఖాతంలో విస్తరించినట్లు వెల్లడించింది.

# కొత్త రేషన్ కార్డులకు వివాహ ధ్రువీకరణ పత్రం తప్పనిసరి కాదు..

## రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** కొత్త రేషన్ కార్డు పొందాలంటే వివాహ ధృవీకరణ పత్రం తప్పనిసరి అంటూ జరుగుతున్న ప్రచారంపై ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. రేషన్ కార్డుల జారీకి ఎట్టి పరిస్థితుల్లోనూ పెళ్లి సర్టిఫికెట్ గానీ, పెళ్లి పత్రిక గానీ, వివాహానికి సంబంధించిన ఫోటోలు గానీ అవసరం లేదని ఆయన తేల్చి చెప్పారు. ఈ విషయంలో క్షేత్రస్థాయిలోని సిబ్బంది ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని ఆదేశించారు. విజయవాడ సివిల్ సప్లై భవన్ నందు పౌర సరఫరా శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు కోసం ఎవరు దరఖాస్తు చేసుకున్నా తప్పనిసరిగా స్వీకరించాలన్నారు, ఏవైనా సందేహాలుంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని మంత్రి నాదెండ్ల భరోసా ఇచ్చారు. దరఖాస్తు అందిన 21 రోజుల్లోగా సమస్యను పరిష్కరించి కార్డులు జారీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. విజయవాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ పలు కీలక విషయాలను వెల్లడించారు. రాష్ట్రంలో అర్హులైన 4.24 కోట్ల మందికి జూన్ నెలలో ఉచితంగా రేషన్ కార్డులు (స్మార్ట్‌రైస్‌కార్డులు) జారీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇందుకు సంబంధించిన పూర్తి సమాచారం తమ వద్ద సిద్ధంగా ఉందని, పంపిణీ ప్రక్రియలో ఎలాంటిలోపాలు లేకుండా చర్యలుతీసుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వం సామాన్యులకు మరింతచేరువగా ఉంటూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగుతోందని చెప్పారు. ఇందులో భాగంగానే క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ రైస్‌కార్డులను అందిస్తామని, దీనికోసం వివిధ ప్రభుత్వ శాఖలు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేస్తున్నాయని వివరించారు. కుటుంబ సభ్యుల్లో ఎవరినైనా వయసుతో నిమిత్తం లేకుండా రేషన్ కార్డులో చేర్చుకునే వెసులుబాటు కల్పిస్తున్నట్లు మంత్రి మనోహర్ తెలిపారు. అయితే, కార్డు నుంచి పేర్ల తొలగింపునకు మాత్రం ప్రస్తుతం మరణించిన వారి వివరాలను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా, రేషన్ కార్డులో కుటుంబ పెద్ద (హెడ్ ఆఫ్ ది ఫ్యామిలీ) పేరు మార్చుకునేందుకు కూడా అవకాశం కల్పిస్తున్నామన్నారు. కార్డులో నమోదైన తప్పుడు వివరాలను సరిచేసుకునేందుకు గతంలో ఉన్న జాయింట్ కలెక్టర్ స్థాయి వరకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, ఇకపై తహసీల్దార్ స్థాయిలోనే పరిష్కరించుకునేలా సులభతరం చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. రేషన్ కార్డులు దాఖలు చేసే ప్రక్రియలో ప్రజలు ఎదుర్కొంటున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించుటకు గాను కొంత వెసులుబాటును కల్గించబడును. ప్రభుత్వం వారు తీసుకున్న నిర్ణయం అత్యంత సున్నితమైనందున, లబ్దిదారులకు ఎటువంటి అసౌకర్యము కల్గకుండా నిత్యావసరసరుకుల పంపిణీ నిర్వహించాన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబందించి ప్రస్తుతం అమల్లో ఉన్న మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ల ద్వారా సరుకులను పంపిణీ చేసే విధానాన్ని నిలిపివేస్తూ, గతంలో మాదిరిగానే చౌక ధర దుకాణాల ద్వారా నేరుగా సరుకులను పంపిణీ చేసే విధానాన్ని పునరుద్ధరించేందుకు వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు పౌర సరఫరాల శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. రేషన్ కార్డుదారులు ఇచ్చిన ఫీడ్బ్యాక్ ప్రకారం 25 మంది నిత్యావసర సరుకులు అందకపోవడం, 26 మంది ఎండియు ఆపరేటర్లు అధిక ధరలు వసూలు చేయడం వంటి ఫిర్యాదులు చేశారు. అదనంగా, ప్రతి మూడు ఎండియు ప్రాంతాలను 15-17 రోజుల్లో మాత్రమే కవర్ చేయడం, వస్తువుల మళ్లింపు (288 కేసులు నమోదు), మరియు ఆపరేటర్ల కొరత వంటి సమస్యలు ఈ పథకం రద్దుకు కారణాలయ్యాయి. దీపం2 పథకం క్రింద మొదటి ఫేజ్‌లో దాదాపు 99,700 మంది లబ్దిపొందారు. ఉచిత గ్యాస్ సిలిండర్ సౌకర్యాన్ని వినియోగించుకోవడం జరిగింది. దీపం2 ఫేజ్ టూ అమల్లో భాగంగా ఇప్పటికే దాదాపు 70 లక్షల మంది ఉచిత గ్యాస్ సిలిండర్ కోసమై బుక్ చేసుకోవడంజరిగింది. ఫేజ్3లో ముందుగానే గ్యాస్ రాయితీ సొమ్మును లబ్దిదారులఖాతాలో జమయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# రాష్ట్రంలో సంక్షేమం ఊసేలేదు..

>> సుమారు 6 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్నాయని జగన్ గుర్తుచేశారు. అన్ని హెచ్‌ఓడీ కార్యాలయాలు, సచివాలయంలోని సిబ్బంది మొత్తం కలిపినా 12 వేల మందికి మించి లేరని, వారంతా ఇప్పటికే ఉన్న 6 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలోనే విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. అలాంటప్పుడు, కొత్తగా 53 లక్షల 57 వేల 389 చదరపు అడుగుల విస్తీర్ణంలో సచివాలయం, హెచ్‌ఓడీ కార్యాలయాలు నిర్మించాల్సిన ఆవశ్యకత ఏముందని ఆయన నిలదీశారు. సిబ్బంది సంఖ్య పెరగనప్పుడు, ఇంత భారీ విస్తీర్ణం ఎందుకు? ప్రస్తుతం ఉన్న భవనాలు సరిపోవా? అని జగన్ ప్రశ్నించారు. హైదరాబాద్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ కట్టించిన నూతన సచివాలయం కూడా అన్ని హెచ్‌ఓడీ కార్యాలయాలతో కలిపి 8 లక్షల 58 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలోనే ఉందని జగన్ పోల్చి చెప్పారు. అంతకంటే చాలా రెట్లు అధిక విస్తీర్ణంలో ఎపిలో సచివాలయం నిర్మించాల్సిన అవసరం ఎందుకొచ్చిందని ఆయన అన్నారు. కేవలం అమరావతిని ఇలాగే కొనసాగించాలని, తద్వారా నిరంతరాయంగా కాంట్రాక్టులు పొందుతూ, ఆర్థిక లబ్ధి పొందాలనేదే ఈ ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని వైఎస్ జగన్ విమర్శించారు. అలాగే మనం యుద్ధం చేస్తోంది చంద్రబాబుతోనే కాదు.. చెడిపోయిన కొన్ని సామాజిక మాధ్యమాలతో అంటూ వ్యాఖ్యానించారు.

రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డిపై మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ మీడియా సమావేశంలో సంచలన ఆరోపణలు చేశారు. విజయసాయిరెడ్డి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు పూర్తిగా లొంగిపోయారన్నారు., ఆయన కూటమికి మేలు చేసేందుకే కీలక నిర్ణయాలు తీసుకున్నారని జగన్ ధ్వజమెత్తారు. "విజయసాయిరెడ్డి లాంటి వ్యక్తులు చేసే ప్రకటనలకు ఏం విలువ ఉంటుంది? ఆయన చంద్రబాబుకు లొంగిపోయిన మరో వ్యక్తి" అని తీవ్రస్థాయిలో విమర్శించారు. రాజ్యసభ సభ్యుడిగా విజయసాయి రెడ్డికి ఇంకా మూడున్నర సంవత్సరాల పదవీకాలం మిగిలి ఉందని, అయినప్పటికీ కేవలం చంద్రబాబు నేతృత్వంలోని కూటమికి ప్రయోజనం చేకూర్చేందుకే ఆయన తన పదవికి రాజీనామా చేశారని జగన్ ఆరోపించారు. ప్రస్తుత పరిస్థితుల్లో వైకాంగ్రెస్‌పార్టీకి తగినంత ఎమ్మెల్యేల బలం లేనందున, విజయసాయిరెడ్డిని మళ్లీ రాజ్యసభకు పంపించే అవకాశం లేదన్న విషయం ఆయనకు కూడా తెలుసని జగన్ అన్నారు. "తన రాజీనామా వల్ల చంద్రబాబు కూటమికి మేలు జరుగుతుందని తెలిసి, తన మూడున్నరేళ్ల పదవీకాలాన్ని ఆ కూటమికి, ప్రలోభాలకు లోనై అమ్ముకున్నారు. అలాంటి వ్యక్తి ఇచ్చే స్టేట్మెంట్లకు ఏం విలువ ఉంటుంది?" అని జగన్ ప్రశ్నించారు.

**స్కాములకు అడ్డాగా రాష్ట్రం**

రాష్ట్రంలో లిక్కర్, ఇసుక, క్వార్ట్జ్, మైనింగ్, సిలికా వంటి అన్ని రంగాల్లో మాఫియాలు రాజ్యమేలుతున్నాయని జగన్ ఆరోపించారు. మైనింగ్ నుంచి రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా రావడం లేదు. చంద్రబాబు ప్రైవేట్ వ్యక్తులకు దోచిపెడుతున్నారు. 4గంటల పీక్అవర్ కోసమంటూ 24 గంటలకు యూనిట్‌కు రూ.4.60 చొప్పున విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకున్నారు. మా హయాంలో రూ.2.49కే విద్యుత్ కొన్నాం, రాష్ట్ర ఖర్చు తగ్గించాం. ఇప్పుడు విద్యుత్ కొనుగోలులోనూ పెద్ద స్కామ్ జరిగింది అని ఆయన వివరించారు. ఉర్సా అనేసంస్థకు బిడ్‌లేకుండా రూ.2 వేల కోట్ల విలువైన భూమిని అప్పనంగా కట్టబెట్టారని, అమరావతి పేరుతో దోపిడీ స్కాములకు పరాకాష్టగా నిలిచిందని జగన్ ఆరోపించారు. తాము కూటమి ప్రభుత్వం గురించి ప్రజలకు వాస్తవాలను తెలియజేసే ప్రయత్నం చేస్తున్నామని, తమయుద్ధం చంద్రబాబుతోనే కాకుండా, చెడిపోయిన ఎల్లో మీడియాతో కూడా అని ఆయన వ్యాఖ్యానించారు.

# ఆర్జీయుకేటిలకు 49,200 మంది దరఖాస్తు

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** రాజీవ్ గాంధీ వైజ్ఞానిక, సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) పరిధిలోని ఇడుపులపాయ, నూజివీడు, ఒంగోలు, శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలలో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు 49,200 మంది దరఖాస్తు చేసుకున్నారు. నాలుగు ట్రిపుల్ఐటీలలో ఈడబ్ల్యూఎస్ కోటాతో కలిపితే 4,400 సీట్లున్నాయి. ఒక్కో ట్రిపుల్ఐటీలో 1,100 సీట్లు ఉండగా, అన్ని సీట్లకు 49,200 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఇందులో తెలంగాణ, ఇతర రాష్ట్రాలకు చెందిన 3,100 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరికి ఇక్కడ సీట్లు వచ్చినా ఎలాంటి రాయితీలు లేకుండా ఏటా రూ.1.50 లక్షల ఫీజుతో పాటు అదనంగా హాస్టల్ ఫీజు చెల్లించాల్సి ఉంది. ఎంపికైన విద్యార్థుల జాబితాను జూన్ 6న విడుదల చేయనున్నామని అధికారులు వెల్లడించారు.

# డి. సిఎం పవనన్నకు అభినందనలు : మంత్రి లోకేష్

**విజయవాడ,మే 22,ప్రభాతవార్త ప్రతినిధి:** కర్ణాటక నుండి ఏపీకి కుంకీ ఏనుగులు రప్పించిన నేపథ్యంలో డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌కు మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌వేదికగా ఆయన పోస్ట్ చేశారు. ఉమ్మడి చిత్తూరుజిల్లాలో రైతు సోదరుల కష్టాలకు చెక్ పెట్టేందుకు కర్ణాటక నుంచి కుకీ ఏనుగులను రప్పించిన డిప్యూటీ సిఎం పవనన్నకు నా శుభాభినందనలు. ఏనుగుల విధ్వంసంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని పలుమార్లు ప్రాంత రైతన్నలు నా దృష్టికి తెచ్చారు. అన్నదాతల ఇక్కట్లను తొలగించేందుకు పవనన్న ప్రత్యేకంగా చొరవ చూపి కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి ఒప్పించారు.ఏపీ అవసరాలకు మరిన్ని కుంకీ ఏనుగులు ఇస్తామని హామీ ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి కృతజ్ఞతలు అని లోకేష్ పేర్కొన్నారు.

# డిజిటల్ విధానంలో స్త్రీనిధి రుణాల చెల్లింపు

## యాప్‌ను ప్రారంభించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్



గురువారం స్త్రీనిధి యాప్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**సచివాలయం,మే 22,ప్రభాతవార్త :** పేదరిక నిర్మూలనలో భాగంగా పేదల జీవనోపాధి అభివృద్ధికి అవసరమైన రుణాలు అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్న స్త్రీనిధి ఆంధ్రప్రదేశ్, డిజిటల్ విధానం ద్వారా లబ్ధిదారులు రుణాలను చెల్లించే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది.ప్రభుత్వ, బ్యాంకుల,ఇతర ఆర్థిక సంస్థలతో సహకరించి పేద మహిళలకు అవసరమైన రుణాలను మొబైల్ టెక్నాలజీ మరియు బయోమెట్రిక్ వంటి ఆధునిక సాంకేతిక పద్ధతుల ద్వారా 48గంటల్లోపు అందించేందుకు స్త్రీనిధి చర్యలు చేపట్టింది.ఈ రుణాల చెల్లింపు ప్రక్రియను వేగవంతం చేయడానికి,ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకత కొరకు మరియు చెల్లింపుల భద్రతా కోణంలో లబ్దిదారులు పురోగతిని సాధించడం కోసం స్త్రీనిధి మరియు యూనియన్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా స్త్రీనిధి పేరుతో ఒక డిజిటల్ యాప్‌ను రూపొందించినట్లు స్త్రీనిధి మేనేజింగ్ డైరెక్టర్ హరిప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచే్సిన రాష్ట్ర సూక్ష్మ,చిన్న మధ్య తరహా పరిశ్రమలు మరియు గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం (సెర్ప్) మంత్రి,కొండపల్లి శ్రీనివాస్ మాటా్లడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నిర్వీర్యం అయిన సెర్ప్ విభాగానికి పూర్వ వైభవం తీసుకురావడానికి అధికారులు చేస్తున్న కృషిని అభినందించారు. నిరక్షరాస్యత వలన గ్రామాల్లో మహిళలు తాము పొందిన రుణాలను తిరిగి సాంప్రదాయ పద్దతిలో చెల్లింపులు జరపడం వలన చాలా రోజుల సమయం వృధా కావడంతో పాటు,ఆర్థిక లావాదేవీలపై అవగాహన లోపం మరియు తాము ఎంత రుణాలను తిరిగి చెల్లించామో వంటి అంశాలపై స్పష్టత లేకపోవడం కారణంగా వారు మోసానికి గురికావొచ్చు తద్వారా వారిపై మరింత ఆర్థికభారం పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా ఒక స్వయం సహాయక సభ్యురాలు మంత్రి ఆధ్వర్యంలో యాప్ ద్వారా ప్రత్యక్షంగా యాప్ డౌన్‌లోడ్, లాగిన్ ప్రక్రియ, చెల్లింపు లావాదేవి చేసి చూపించారు.డిజిటల్ విధానంలో రేపేమెంట్ యాప్ తీసుకురావడాన్ని స్వాగతిస్తూ స్త్రీనిధి సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో భాగంగా యూనియన్ బ్యాంక్ జనరల్ మేనేజర్ భాస్కరరావు మాట్లాడుతూ డిజిటల్ పేమెంట్ యాప్‌లో యూనియన్ బ్యాంకును భాగస్వామిగా చేసుకున్నందుకు ఆనందంగా ఉందన్నారు. అనంతరం సెర్ప్ సీఈఓ వాకాటి కరుణ ఐఏఎస్ మాట్లాడుతూ స్త్రీనిధి,సెర్ప్ సంస్థలో అంతర్భాగమని,గ్రామీణ, పట్టణాల్లో ఉన్న పేద మహిళల ఆర్థికాభివృద్ధికి స్త్రీనిధి దోహదం చేస్తుందన్నారు. కార్యక్రమంలో స్త్రీనిధి,సెర్ప్ విభాగాలకు చెందిన అధికారులు, బ్యాంకు అధికారులు, స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.

# జగన్ చెప్పేవన్నీ అసత్యాలే: మంత్రి అనగాని సత్యప్రసాద్



**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** అసత్యాలకు అలవాటుపడ్డ జగన్ రెడ్డి నాలుక ఎటు తిప్పినా అబద్దాలనే మాట్లాడుతోందని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. గత ఐదేళ్లలో జనాన్ని నమ్మించి చివరికి శుష్క హస్తాలు చూపారన్నారు.గురువారం మీడియాతో అనగాని మాట్లాడుతూ జగన్ నిజ స్వరూపం తెలుసుకున్నాకే ఆయనను ప్రజలు అత్యంత ఘోరంగా ఓడించారన్నారు. ప్రజలు బుద్ధి చెప్పినప్పటికీ ఇంకా ఫేక్ బతుకు నుండి మాత్రం జగన్ బయటపడలేకపోతున్నారు. అప్పులు నుండి విద్యుత్ కొనుగోలు వరకు అన్నింటిపైనా అబద్దాలనే చెప్పారు. ఇష్టానుసారంగా అప్పులు చేసి స్కీమ్ ల పేరుతో స్కామ్ లు చేసిన చరిత్ర జగన్ రెడ్డిదిఅప్పు తెచ్చిన ప్రతి రూపాయిని సంక్షేమంతోపాటు అభివృద్ధి కోసం ఖర్చు చేస్తున్నది చంద్రబాబు ప్రభుత్వం యాక్సిస్ ఎనర్జీతో యూనిట్ కు రూ. 5.12 చొప్పున ఒప్పందం చేసుకున్న జగన్ రెడ్డి రూ.2.10 కే ఒప్పందం చేసుకున్నట్లు నంగనాచిలా అబద్దాలు చెబుతున్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వంతో పోలిస్తే చంద్రబాబు ప్రభుత్వంలో రెవెన్యూ రాబడి 4.74 శాతం అధికం. కానీ జగన్ రెడ్డి మాత్రం అంకెల గారడీ చేస్తున్నారు. అమరావతి రాజధానిపై ఇచ్చిన మాట తప్పి ప్రజలతో ఛీ కొట్టించుకున్న బుద్ధిరాని జగన్ రెడ్డి ఇంకా విష ప్రచారం చేస్తున్నారు. జగన్ ఎన్ని అబద్దాలు చెప్పినా ప్రజలు నమ్మరన్నారు.సీఎం చంద్రబాబు ప్రతి అభివృద్ధి పథకాన్ని ప్రజలకు వివరించిన తరువాత కార్యాచరణ చేపడుతున్నారన్నారు. సీఎం ఏ పనిచేసినా అందులో పారదర్శకత ఉంటుందన్నారు.

# క్రీడాకారిణి మౌనికకు మంత్రి ఆర్థికసాయం



మోనికకు క్రీడా మంత్రి రాంప్రసాద్ ఇచ్చిన రూ.50వేల ఆర్థిక చేయూతను అందిస్తున్న మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఫరూక్ షిబ్లీ ,అధికారులు

**విజయవాడ, మే 22,ప్రభాతవార్తప్రతినిధి:** వీరమాచినేని సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ (వీఎస్), విజయవాడలో చదువుతున్న నాలుగో తరగతి విద్యార్థిని వి.మోనిక 2025 మే 29 నుండి జూన్ 1 వరకు దుబాయ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో జరగనున్న 3వ ఆసియన్ ఏరోబిక్స్ హిప్‌హాప్ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశం తరపున పాల్గొనబోతున్నది. ఆమెకు అంతర్జాతీయ క్రీడాపోటీ కోసం అవసరమైన వ్యయాన్ని తల్లిదండ్రులు భరించలేని పరిస్థితిని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఫరూఖ్ షిబ్లీ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్ళారు. తన సొంత నిధుల నుండి రూ.50,000/ను మోనికకు సచివాలయంలోని మంత్రి చాంబర్లో ఓఎస్డీలు కె విశ్వనాథం, ఏ. కోటేశ్వరరావు మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఫరూక్ షిబ్లీ చేతుల మీదుగా ఆర్థిక సహాయంగా అందజేశారు.మంత్రి చేసిన ఈ సహాయం పట్ల మోనిక తల్లిదండ్రులు ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "దుబాయ్‌లో జరిగే ఛాంపియన్‌షిప్‌లో ఉత్తమ ప్రతిభ కనబరచి భారతదేశానికి గర్వకారణంగా నిలవాలనే సంకల్పంతో ఉన్నానని మోనిక తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసి, సియం చంద్రబాబు నాయుడు, మంత్రి రాంప్రసాద్ రెడ్డి, షిబ్లీకి ధన్యవాదాలు తెలిపారు.

# భోగాపురం ఎయిర్‌పోర్టు సిటీ సైడ్ డెవలప్‌మెంట్‌కు 500 ఎకరాలు

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఏవియేషన్ హబ్ నిర్మాణంలో భాగంగా సిటీ సైడ్ డెవలప్‌మెంట్ కోసం 500 ఎకరాలు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జీవీఐఎఎల్ సంస్థకు 500 ఎకరాల భూ కేటాయింపునకు రాష్ట్ర కేబినెట్ ఇటీవలే ఆమోదం తెలిపింది. మంత్రుల కమిటీ సిఫార్సుల మేరకు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి ఈ భూ కేటాయింపునకు ఆమోదం తెలిపింది. మాస్టర్ ప్లాన్ ప్రకారం విమానాశ్రయ అభివృద్ధి కోసం 1,733 ఎకరాలు, జాతీయ రహదారి నుంచి విమానాశ్రయ అనుసంధానం కోసం 92 ఎకరాల మేర ప్రతిపాదన చేశారు. విమానాశ్రయంలో కార్గో ఏరియా కోసం 83.5 ఎకరాలు, నార్త్ టెర్మినల్ భవనం కోసం 98 ఎకరాలు, ఎయిర్ పోర్టు బౌండరీ కోసం 494 ఎకరాలు మేర ప్రతిపాదన చేశారు. నివాస ప్రాంతం, ఇతర అవసరాల కోసం 201 ఎకరాలు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఏటా 36 మిలియన్ల మంది ప్రయాణికుల రాకపోకలకు వీలుగా మూడు దశల్లో అంతర్జా తీయ విమానాశ్రయ నిర్మాణానికి మాస్టర్ ప్లాన్ రూపొందించారు. మాస్టర్‌ప్లాన్ ప్రకారం 2,703 ఎకరాల్ని కేటాయించాల్సి ఉన్నా గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం 2,203 ఎకరాలను మాత్రమే విమానాశ్రయానికి కేటాయించింది. ప్రస్తుతం ప్రాజెక్టు వయబిలిటితోపాటు భవిష్యత్ అవసరాలు, సిటీ సైడ్ డెవలప్‌మెంట్ కోసం 500 ఎకరాలను కేటాయిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# హైదరాబాద్ వెంకన్న ఆలయంలో జూన్ 2నుండి బ్రహ్మోత్సవాలు



**తిరుమల,మే 22 ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని టిటిడి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో 20వ వార్షికోత్సవాలు జూన్ 2నుండి 7వరకు జరగనున్నాయి. ఈ వార్షిక బ్రహ్మోత్సవాల గోడపత్రికలను టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఆలయ ఎఇఒ యు.రమేశ్‌తో కలసి ఆవిష్కరించారు. హిమాయత్‌నగర్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జూన్ 2వతేదీ సాయంత్రం అంకురార్పణ, 3వతేదీ నుండి 7వరకు వాహనసేవలు జరుగుతాయి. వేసవినేపథ్యంలో ఆలయంలో భక్తుల సౌకర్యార్థం చలువపందిళ్ళు, తాగునీరు. ఆకర్షణీయంగా విద్యుత్ అలంకరణలు తదితర ఏర్పాట్లను అధికారులు సమిష్టిగా సమన్వయంతో చేపట్టాలని ఛైర్మన్ సూచించారు. జూన్ 3వతేదీ ఉదయం 6.30గంటల నుండి 8.45గంటల వరకు మిధునలగ్నంలో ధ్వజారోహణం, 3వతేదీ ఉదయం 10నుండి 11గంటలవరకు శేషవాహనం, రాత్రి 8గంటలకు హనుమంతవాహనం, 4న ఉదయం 8.30గంటలకు సూర్యప్రభవాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం, 5వతేదీ ఉదయం 8.30గంటలకు గజవాహనం, ఉదయం 10.30 గంటలకు శ్రీవారిశాంతి కల్యాణం, రాత్రి 8గంటలకు గరుడవాహనం, 6న ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వవాహనం, 7న ఉదయం 11.30 గంటలకు చక్రస్నానం, సాయంత్రం 6గంటలకు పుష్పయాగం, రాత్రి 9గంటలకు ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. ఈ సందర్భంగా ప్రతిరోజూ ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం అన్నప్రసాద వితరణ జరుగుతుంది.

# పోలీసు కానిస్టేబుల్ నియామకానికి నోటిఫికేషన్

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** పోలీస్ కానిస్టేబుల్ (సివిల్) (పురుషులు, మహిళలు), పోలీస్ కానిస్టేబుల్ (పురుషులు) పోస్టుల భర్తీకి సంబంధించి పోలీస్ విభాగంలో నియామకానికి సంబంధించిన నోటిఫికేషన్ ప్రకారం విడుదల చేసారు.

ఫిజికల్ మెజర్‌మెంట్స్ టెస్ట్,ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్ డిసెంబరు 2024 నుండి ఫిబ్రవరి వరకు 13 జిల్లా ప్రధాన కార్యాలయాలలో నిర్వహించారు.

పై పోస్టులకు తుది లిఖిత పరీక్ష జూన్1 న నిర్వహించబడుతుంది. ఈ పరీక్ష ఒకే పేపర్ (ఆబ్జెక్టివ్ రకం) రూపంలో ఉంటుంది. అభ్యర్థులు అందరూ ఈ తుది పరీక్ష విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, కర్నూలు మరియు తిరుపతి కేంద్రాలలో నిర్వహించబడుతుంది. అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లు 23-05-2025 సాయంత్రం గంటల నుండి 31 వరకు వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేయడంలో ఏవైనా సమస్యలు వస్తే, అభ్యర్థులు హెల్ప్ లైన్ నెంబర్లు 9441450639/9100203323ను సంప్రదించవచ్చు, కార్యాలయ వేళల్లో ఇమెయిల్ పంపవచ్చు.

# ఆయాశాఖల పనితీరుపై పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశం



**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పెండింగ్ ఆడిట్ పేరాలు,పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సిఫార్సులపై తీసుకున్న చర్యలపై గురువారం రాష్ట్ర అసెంబ్లీ కమిటీ హాల్లో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ప్రెసిడెంట్ పులపర్తి రామాంజనేయులు అధ్యక్షతన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పెండింగ్ ఆడిట్ పేరాలు,పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సిఫార్సులపై ఆయా శాఖలు తీసుకున్న యాక్షన్ టేకెన్ రిపోర్టులు(ఎటిఆర్)పై కమిటీ సమీక్షించింది.ఈసందర్భంగా పిఏసి కమిటీ ఛైర్మన్ పి.రామాంజనేయులు మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖల్లోని పెండింగ్ ఆడిట్ పేరాలపై సకాలంలో చర్యలు తీసుకుని పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అంతేగాక పిఏసి కమిటీ సిఫార్సులపై తీసుకున్న చర్యల నివేదికను కూడా సకాలంలో సమర్పించాలని సూచించారు. ఇంకా ఈసమావేశంలో వివిధ శాఖల వారీ పెండింగ్ ఆడిట్ పేరాలు, ఎటిఆర్‌లపై కమిటీ అధికారులతో సమీక్షించింది. ఈసమావేశంలో కమిటీ సభ్యులైన ఎంఎల్ఏలు, ఎమ్మెల్సీలు విష్ణుకుమార్ రాజు, ఆరిమిల్లి రాధా కృష్ణ, నక్కా ఆనంద బాబు, అశోక్ రెడ్డి, కోళ్ళ లలిత కుమారి,ఆర్ శ్రీరామ్,అరుణ కుమార్ మొండితోక పాల్గొన్నారు.ఈ సమావేశంలో ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ శరత్ చతుర్వేది, డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ సుష్మ రవిరాజ్,అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర, అసెంబ్లీ ఉప కార్యదర్శి వనితా రాణి,వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్యకార్యదర్శులు, కార్యదర్శులు, శాఖాధిపతులు తదితర అధికారులు పాల్గొన్నారు.

# 20సూత్రాల అమల్లో నిర్మాణాత్మక మార్పులు: ఛైర్మన్ లంకా దినకర్



**సచివాలయం,మే 22,ప్రభాతవార్త :** లక్ష్యాలకు అనుగుణంగా 20సూత్రాల కార్యక్రమం అమల్లో నిర్మాణాత్మక మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఎంతో ఉందని ఆంధ్రప్రదేశ్ 20సూత్రాల కార్యక్రమం అమలు ఛైర్మన్ లంకా దినకర్ తెలిపారు.ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ కేంద్రానికి తాను రాసిన లేఖకు ప్రధానమంత్రి కార్యాలయం సానుకూలంగా స్పందిస్తూ ప్రత్యుత్తరం పంపడం జరిగిందన్నారు.గురువారం రాష్ట్ర సచివాలయంలోని తన చాంబర్‌లో పాత్రికేయులతో మాట్లాడుతూ 20సూత్రాల కార్యక్రమం అమల్లో నిర్మాణాత్మక మార్పులు చేర్పులు చేయాల్సిన అవశ్యకతను ఆయన వివరించారు. 20సూత్రాల కార్యక్రమాల అమల్లో 2006లో నాటి అవసరాలకు తగినవిధంగా మార్పులు చేర్పులు చేయడం జరిగిందని,అప్పటినుండి ఇప్పటి వరకూ అంటే గత 19సంవత్సరాల నుంచి 2006 నాటి విధానంలోనే కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రం నుండి మాస,త్రైమాసిక,అర్ధ సంవత్సర,సంవత్సర నివేదికలు పంపడం జరుగుతుందన్నారు.అయితే 2047 నాటికి అభివృద్ధి చెందిన దిశగా భారతదేశాన్ని తీర్చిదిద్దే సంకల్పంతో వికసిత్ భారత్ 2047 కార్యక్రమాన్ని దేశప్రధాని నరేంద్రమోడీ అమలు చేయడం జరుగుతుంటే,2047నాటి 15శాత వృద్ధి రేటుతో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. 20సూత్రాల కార్యక్రమాల అమలు ఛైర్మన్‌గా ఇప్పటివరకు 24జిల్లాల కలెక్టర్లు,అధికారులతో వివిధ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలు మరియు ప్రాజెక్టుల అమలు తీరుపై సమీక్ష చేయడం జరిగిందని,మిగిలిన రెండు జిల్లాల్లో కూడా ఈ నెలాఖరులోపు సమీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# తిరుమల సమాచారం

# రేపు డయల్ యువర్ 'టిటిడి ఇఒ'



**తిరుమల,మే 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనంలోగానీ, వసతి కల్పనలో ఎదురైన అనుభవాలు, ఇబ్బందులు, తమతమ సూచనలు,సలహాలు తెలిపేందుకు తిరుమలలో 'డయల్ యువర్ ఇఒ' కార్యక్రమం రేపు (శనివారం) జరగనుంది. దేశవిదేశాల్లోని భక్తులు తమతమ ఫిర్యాదులు, సూచనలను శనివారం ఉదయం 9నుంచి 10గంటల వరకు 0877-2263261 నంబర్‌కు ఫోన్ చేసి నేరుగా టిటిడి ఇఒ శ్యామలరావుతో మాట్లాడే అవకాశం కలుగుతుంది. పరిపాలనపరమైన కారణాలతో గత కొంతకాలంగా ఈ కార్యక్రమం రద్దు చేసిన విషయం తెలిసిందే.



# 'జైశ్రీరామ్,శ్రీ ఆంజనేయం' నామంతో హోరెత్తిన తిరుమల

## హనుమజ్జయంతిన వేడుకగా అభిషేకాలు

**తిరుమల,మే 22 ప్రభాతవార్తప్రతినిధి:** గురువారం దేవదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి నేత్రదర్శనం అద్భుతంగా కాంక్షించేరోజు ఏడు కొండలు 'జై శ్రీరామ్..శ్రీ ఆంజనేయం' నామంతో హోరెత్తింది. హనుమజ్జయంతి పర్వ దినాన ఆలయం పరిసరాలు గురువారం ఉదయం నుండి రాత్రివరకు "జైశ్రీరామ్"నినాదాలు ప్రతిధ్వనించాయి. ఉదయం తిరుమలలో మరో ప్రసిద్ధ క్షేత్రం అంజనాద్రిలోని "బాలాం జనేయ స్వామి ఆలయంలో బాలాంజనేయునికి, అంజ నాదేవికి అర్చకులు విశేషఅభిషేకాలు నిర్వహిం చారు. బాలాంజనే యస్వామికి ఉపచారాలు, పంచామృత్నపన తిరుమంజనం నిర్వహించారు. భక్తులు బాలాంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.సింధూరం ధరించిన వారికి ఆయురారోగ్యాలు, అష్టయిశ్వర్యాలు, కీర్తి గడిస్తారని తెలిపారు.

**జపాలి హనుమాన్‌కు పట్టువస్త్రాలు :** తిరుమలలో పాపవినాశనం మార్గంలో జపాలి తీర్థంలో కొలువైన ఆంజనేయస్వామికి హనుమజ్జయంతిన టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు,టిటిడి అదనపు ఇఒ చిరుమామాళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్ఒ సురేంద్రతో కలసి టిటిడి తరపున పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయ మహంతు సింధూర వస్త్రంతో ఛైర్మన్ నాయుడుని సత్కరించారు. జపాలి మహర్షి త్రేతాయుగంలో ఆకాశగంగలో స్నానం చేయడంతో హనుమంతుడు ప్రత్యక్షమై వరాలిచ్చారని,అనంతరం ఇక్కడ జాపాలి తీర్థంలో హనుమంతుని విగ్రహాన్ని ప్రతిష్టించారని తెలిపారు. ఇక్కడి స్వామివారిని భక్తులు దర్శించుకునేలా ఏర్పాట్లు చేశారు. శ్రీవారి ఆలయానికి ఎదురుగాఉన్న బేడి ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామివారికి వేదమంత్రోచ్చ రణలతో ప్రత్యేక అభిషేకాలుచేశారు. స్వయంగా టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, ఇఒ సతీమణి పాల్గొని పూజలు నిర్వహించారు. అర్చకులు భక్తులకు ప్రసాద వితరణ చేశారు.



# భజన సంప్రదాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## యువతను భక్తిమార్గం వైపు నడిపించేలా కార్యక్రమాలు: టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుమల,మే 22 ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన ధర్మమూలాలను పిల్లలకు తెలిపేలా, భజన సంప్రదాయాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్ళేలా కార్యక్రమాలు రూపొందించాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. ఎస్వీబిసి కార్యక్రమాలు తెలుగు, తమిళం, కన్నడం, హింధీ నాలుగు భాషల్లో వినూత్నంగా, సృజనాత్మక కార్యక్రమాలను రూపొందించి ప్రసారం చేసేలా కార్యాచరణ సిద్ధంచేయాలన్నారు.టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, ఎస్వీబిసి ఒఎస్‌డి కె.పద్మావతి, వివిధ విభాగాల అధికారులతో యువతను భక్తిమార్గం వైపు నడిపించేలా,సనాతన ధర్మాన్ని విస్తృతంగా ప్రచారం కల్పించేలా ఎస్వీబిసిలో కార్యక్రమాలు రూపొందించాలన్నారు. తిరుమల ప్రాముఖ్యత, వైష్ణవ సాంప్రదాయాలు, పచ్చ దనం, దాససాహిత్యం,టిటిడి భక్తులకు అంది స్తున్న సేవలు, సనాతన హిందూ ధర్మమూ లాలను పిల్లలకు తెలిసేలా చూడాలని ఇఒ ఆదేశించారు. టిటిడి ప్రచురించిన ప్రముఖ పుస్తకాల సారాంశాన్ని, స్ఫూర్తిదాయక కథలను నవతరానికి తెలియజేసేలా చూడాలన్నారు. యువతను, మధ్యవయస్కుల వారిని, వృద్ధులను ఆకట్టుకునేలా సరికొత్త కార్యక్రమాలను రూపొందించాలన్నారు. కార్యక్రమాల కల్పనలో నిపుణుల సలహాలను తీసుకోవాలని ఇఒ శ్యామలరావు సూచించారు.



# జూన్ 12నుండి శ్రీవారి జ్యేష్టాభిషేకం

**తిరుమల,మే 22ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమలలో కొలువైన వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు అరిగిపోకుండా పరిరక్షణకు మూడురోజులపాటు జ్యేష్టాభిషేకాలు నిర్వహిస్తారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతి ఏడాది జూన్‌మాసంలో జ్యేష్టానక్షత్రానికి ముగిసేలా జరిపించే ఈ జ్యేష్టాభిషేకాల్లో ఉత్సవమూర్తులకు ఉన్న బంగారు కవచాలు తొలగించి రోజుకో కవచం ధరింపజేస్తారు. మళ్ళీ మూడవరోజు బంగారుకవచంలోనే ఉత్సవమూర్తులను అలంకరింపజేసి ఏడాది పూర్తిగా అలాగే ఉంచుతారు. దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రతిరోజూ ఎన్నో రకాల సేవలు,కైంకర్యాలు నిర్వహిస్తారు. వీటివల్ల ఉత్సవమూర్తులు అరిగిపోకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు వైఖానస ఆగమోక్తంగా జ్యేష్టాభిషేకాలు జరిపిస్తారు. సంపంగి ప్రాకారంలోని కల్యాణోత్సవ మండపంలో జరిగే ఈ ఉత్సవాల్లో తొలిరోజు జూన్ 12వతేదీ గురువారం రుత్వికులు శాంతి హోమం నిర్వహిస్తారు. హోమాలు, అభిషేకాలు, శ్రీదేవి భూదేవిసమేత మలయప్పస్వామికి పంచామృత స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఉత్సవమూర్తులకు వజ్రకవచం అలంకరిస్తారు.ఆలయ మాఢవీధుల్లో ఊరేగిస్తారు. రెండవరోజు యధావిధిగా కైంకర్యాలు నిర్వహించి ఉత్సవమూర్తులకు ముత్యాలకవచం ధరింపజేస్తారు. చివరగా మూడవరోజు జూన్ 14వతేదీ శనివారం విశేష పూజలు,అభిషేకాలు జరిపించి మళ్ళీ బంగారుకవచం ధరింపజేస్తారు. బంగారుకవచంలోనే ఏడాదంతా విశేష పూజలు, ఉత్సవాలు జరిపించుకుంటారు. ఇప్పటికే జూన్‌నెలలో జరిగే ఈ మూడురోజుల జ్యేష్టాభిషేకాలకు ఆన్‌లైన్‌లో సేవా టిక్కెట్లు విడుదల చేశారు.

# రాష్ట్రంలో ప్రశాంతంగా కొనసాగుతున్న ఏపి ఈఏపి సెట్

## -గురువారం 56,065 మందికి 52,919 మంది హాజరు

గుంటూరు విద్య,మే 22,ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏపి ఈఏపి సెట్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి.ఈ నెల 19వ తేది నుంచి ఈ పరీక్షల ప్రారంభం కాగా 19,20తేదీల్లో ఫార్మసీ, అగ్రికల్చర్ పరీక్షలు జరగ్గా 21వ తేది నుంచి ఇంజనీరింగ్ స్ట్రీమ్ పరీక్షలు ప్రారంభమయ్యాయి .ఈ పరీక్షలు ఈనెల 27వ తేది వరకు కొనసాగనున్నాయి.21వ తేదిన 56,363మందికి గాను 52,612 మంది హాజరకాగా హాజరు శాతం 93.85గా నమోదైంది.22వ తేదిన జరిగిన పరీక్షకు 56,065మందికి గాను 52,919మంది హాజరయ్యారు. హాజరు శాతం 94.39గా నమోదైంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
బాక్స్ టెండరు ప్రకటన
సుమారు రూ.1.97 లక్షల విలువ గల 2 (రెండు) పనులకు బాక్స్ టెండర్ చిట్ నిట్ నెం. 30 & 31/TO/2025-26, తేదీ: 15.05.2025 ద్వారా టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. వివరములకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్& బి) డివిజన్, గుంటూరు కార్యాలయము నందు సంప్రదించవలెను. టెండర్లు దాఖలు చేయుటకు చివరి తేదీ: 03.06.2025, సా.4.00గం.ల వరకు.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) డివిజను, గుంటూరు.
DIPR.NO. 16472/CL/ADVT/1/1/2022-23 తేదీ: 22.05.2025

వార్త

అధికారం నిలుపుకోలేనివారు వేరొకరిపై అధికారం చూపడం భావ్యం కాదు.

-ఎడ్వర్డ్స్

# పటిష్టమైన విత్తన చట్టమే పరిష్కారం!

బాధపడడం తప్ప బాధించడం తెలియని అన్నదాతల్లో ఇటీవల కాలంలో సహనం, ఓర్పు, సన్నగిల్లి ఆందోళనబాటపడుతున్నారు. తమకు ఎలాంటి నష్టం జరిగినా, ఎవరు ఎంతగా మోసగించినా తమలో తాము కుళ్లి కుళ్లి మనసులోనే బాధపడి చివరకు ప్రాణత్యాగం చేయడానికి కూడా సిద్ధపడతారే తప్ప తమను దగా చేసినవారిపై కక్ష కట్టి దాడులు చేసేందుకు సాహసించలేకపోయేవారు. పంటలకు గిట్టుబాటు ధర రాకపోయినా, దళారుల హస్తలాఘవంతో కోలుకోలేని దగాకు గురవుతున్నా తమ కర్మకు తామే బాధపడుతూ మౌన రోదనతో ఇంటిముఖం పట్టేవారు. కానీ ఇటీవల కాలంలో రోడ్లపైకి రావడం, ధర్నాలు, నిరసనలు లాంటి కార్యక్రమాలు తెలిపేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. అంతేకాదు ఓట్లకోసమో, లేక వివిధ కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు తమ ప్రాంతాలకు వస్తున్న నాయకులను నిలదీస్తున్నారు. గతంలో ఈ సంప్రదాయం ఎప్పుడో ఒకప్పుడు అక్కడక్కడ కన్పించినా ఇటీవల కాలంలో పెరిగిపోయిందనే చెప్పొచ్చు. కొన్ని సందర్భాల్లో నాయకులను నిలదీస్తున్నారు కూడా. అష్టకష్టాలు పడి పండించి తెచ్చిన పంటలను అమ్ముకోవడంలో వారు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. దేశవ్యాప్తంగా చూసినా అధిక శాతం మార్కెట్ యార్డుల్లో దళారులదే రాజ్యం. కొలతల్లో మోసం, ధరలను నిర్ణయించడంలో దగా, ఒక్కటేమిటి ఎక్కడ వీలైతే అక్కడ చేతివాటం ప్రదర్శించేందుకు కొందరు దళారులు నిత్యం పొంచి ఉంటూనే ఉన్నారు. రైతులు మోసపోతూనే ఉన్నారు. మోసపోయేవారు ఉన్నంతకాలం మోసం చేసేవారు ఉంటారన్నట్టే ఈ దళారీ వ్యవస్థ ఉన్నంత కాలం రైతులకు ఈ బాధలు తప్పవు. విత్తే దగ్గర నుంచి విక్రయించేవరకు అన్నిస్థాయిల్లో దగా జరుగుతున్నది. మొన్నటి రబీ సీజన్‌లో పండించిన ధాన్యం అమ్ముకోవడంలో అన్నదాతలు పడుతున్న అవస్థలు అన్నీఇన్నీ కావు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. తడిసినధాన్యం సైతం కొనమని ఆదేశాలు ఇస్తున్నారు. ఎలాంటి జాప్యం చేయొద్దని, రైతులను ఇబ్బందిపాలు చేయొద్దని పాలకులు ఆదేశాలు ఇస్తున్నారు. అయినా అవి అమలు కావడం లేదు. ఒకటి, రెండు రోజులు కాదు. వారాల తరబడి రైతులు కొనుగోలు కేంద్రాల్లో పడిగాపులు కాస్తున్నారు. ఇక ఈసారి ఖరీఫ్ సీజన్ ముందుగానే ఆరంభం కావొచ్చునని వాతావరణ శాస్త్రజ్ఞులు అంచనాలు వేస్తున్నారు. నైరుతి రుతుపవనాలు ఈ మూడవ వారం అంటే రోహిణి కార్తె కంటే ముందే తెలుగు రాష్ట్రాలకు తాకే అవకాశాలు న్నాయని వారు చెప్తున్నారు. ఇప్పటికే గత రెండు నెలలు గా అకాల వర్షాలతో తెలుగు రాష్ట్రాలు తడిసిపోతు న్నాయి. ఏదిఏమైనా ఖరీఫ్ సీజన్ మే చివరివారంలో ఆరంభమవుతుంది. అందుకు రైతులు సమాయత్తం అవుతున్నారు. ముందుగా వారికి కావల్సింది నాణ్యమైన విత్త నాలు. పంటలకు విత్తనాలు మూలం. ప్రతియేటా ఎందరో రైతులు నకిలీ విత్తనాలతో మోసపోయి ప్రాణాలు తీసుకుంటున్నారు. ఈ నకిలీ, నాసిరకం విత్తనాలు అమ్మేవారిపై కఠినంగా వ్యవహరిస్తామని, ఉక్కుపాదం మోపి జైళ్లకు పంపుతామని గత రెండు, మూడు దశాబ్దాలుగా పాలకులు హెచ్చరిస్తూనే ఉన్నారు. అయినా ఈ వ్యాపా రం యేడాదియేడాదికి పెరుగుతున్నదే తప్ప తగ్గడంలేదు. గతవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి వ్యవ సాయశాఖ మంత్రితో కలిసి వ్యవసాయశాఖ అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. వానాకాలం సాగుకు పూర్తిగా సన్నద్ధంగా ఉండాలని, విత్తనాలు, ఎరువులు సరిపడా అందుబాటులో ఉంచాలని ప్రధానంగా నకిలీ, నాసిరకం విత్తనాలు విక్రయించి రైతులను మోసం చేసే కంపెనీలు, వ్యాపారులపై కఠినచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర సరిహద్దుల్లో టాస్క్‌ఫోర్స్ నిఘా ముమ్మరం చేయాలని, ఎవరి ఉపేక్షించకుండా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. నకిలీ విత్తనాలతో మోసపోవద్దని రైతులను అప్రమత్తం చేశారు. విత్తనాలప్యాకెట్లు కొనేటప్పుడు బిల్లులు తీసుకొని పంటకాలం ముగిసేవరకు భద్రపర్చుకోవాలని సూచించారు. కల్తీ విత్తనాల బారిన పడి రైతులు మోసపోకుండా వారిలో అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఇప్పుడే కాదు ప్రతి యేటా ఈ కార్యక్రమం జరుగుతూనే ఉన్నది. హెచ్చరికల మీద హెచ్చరికలు జారీ చేస్తూనే ఉన్నారు. యేడాదియేడాదికి రెట్టింపుస్థాయిలో నకిలీ విత్తనాల వ్యాపారం జరుగుతున్నది. నకిలీ విత్తన వ్యాపారులు కొందరు పట్టుబడుతూనే ఉన్నారు. కేసులు పెడుతూనే ఉన్నారు. కొన్ని సందర్భాల్లో జైలుకు కూడా వెళ్తున్నారు. అయినా తిరిగి వచ్చి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. రైతుల అవసరాలను డిమాండ్‌ను ఆసరాగా తీసుకొని నకిలీ విత్తనాలు భారీఎత్తున సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వపరంగా ఎన్ని చర్యలు తీసుకుటున్నా విత్తనాల కొరత దృష్ట్యా ఈ నకిలీ వ్యాపారులపై ఆధారపడక తప్పలేదు. పోలీసులన్నా, చట్టాలన్నా వ్యవసాయశాఖ అధికారులన్నా ఆ వ్యాపారంలో భయభక్తులు లేకుండాపోయాయి. ఇందుకు ఎన్నో కారణాలున్నాయి. లోపభూయిష్టమైన విత్తన చట్టమే ప్రధాన కారణంగా చెప్పొచ్చు. ఆ చట్టం దళారులకే ప్రయోజనకరంగా ఉంది. ఆ చట్టాన్ని మార్చాలని, దాని స్థానంలో పటిష్టమైన చట్టాన్ని తేవాలని ఏనాటి నుంచో ప్రయత్నాలు చేస్తున్నా ఫలించడం లేదు. విదేశాల్లోనకిలీ, నాసిరకం విత్తనాలతో మోసంచేసిన దళారులపై తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నారు. అలాంటి చర్యల కారణంగానే చైనా వంటి దేశాల్లో నకిలీ విత్తనాలు లేవు. అందుకే పటిష్టమైన చట్టమే ఇందుకు పరిష్కారం.

> ఈ ప్రపంచంలో సాధ్యం కానిదంటూ ఏమీ ఉండదు. అయితే అందుకు అవలంబించే విధానం లోపభూయిష్టంగా ఉండరాదు.
>
> ఎల్లెన్ గ్లాస్గో



> జీవితం ఒక పాఠశాల వంటిది. ఇక్కడ ప్రతి బాధ, ప్రతి హృదయం విదారకత మనకు అమూల్యమైన పాఠాన్ని నేర్పుతుంది.
>
> స్వామి వివేకానంద



# రోడ్డు ప్రమాదాలను ఆపేదెలా?

**నిలబడిన వాహనాలను ఢీకొడుతున్న వారు మద్యం మత్తులో గాని, నిద్ర మత్తులోగాని వాహనాలను నడుపుతుండవచ్చుననే నిపుణుల అభిప్రాయంతో ఏకీభవించక తప్పదు. ఈ నేపథ్యంలో నేషనల్ పర్మిట్ కలిగిన భారీ వాహనాలను, ట్రక్కులనూ,కంటైనర్లను నడిపే వాహనాల డ్రైవర్లకు ఒత్తిళ్లు లేని విధంగా పని గంటలను కేటాయించడంతో పాటువారు మానసిక, శారీరక అలసట నుండిసేద దీరడానికి అవసరమైన సెలవులను ఇచ్చేలా మార్గదర్శకాలను రూపొందించి వాటిని త్రికరణ శుద్ధిగా అమలు పరిచేలా యజమానులపై సంబంధిత ప్రభుత్వశాఖలు తగు చర్యలను తీసుకోవాలి. అదే క్రమంలో హెవీ మోటర్ డ్రైవర్లు సైతం ఓ వైపు రోడ్ల నిర్మాణంలో, మరో వైపు వాహనాల ఫీచర్ల లో వస్తున్న మార్పుల కనుగుణంగా ఎప్పటికప్పుడు తమ డ్రైవింగ్ నైపుణ్యాలను అప్‌గ్రేడ్ చేసుకోవాల్సిందే.**



డాక్టర్ నీలం సంపత్

గత తేడాది డిసెంబర్ ముప్పైఒకటి నాటికి 66,17,100 కిలోమీటర్ల రోడ్ల విస్తీర్ణతతో ప్రపంచంలోనే అధిక విస్తీర్ణం కలిగిన రోడ్లతోఅలరారుతున్న మన దేశంలో ఎక్స్‌ప్రెస్ వేలు, నేషనల్ హైవేలు, స్టేట్ హైవేలు,డిస్ట్రిక్ట్ రోడ్లు, పట్టణ రోడ్లు, గ్రామీణ రోడ్లు, ప్రాజెక్ట్ రోడ్లు కలగలిసి దేశ ప్రజల గరిష్ట రవాణా అవసరాలను తీరుస్తున్న వైనం బహిరంగ రహస్యమే. దేశంలో మొత్తం సరుకుల రవాణా 71శాతం రోడ్డు రవాణా పై ఆధార పడుతుంటే ప్యాసింజర్ల రవాణా 85శాతం రోడ్డు మార్గం ద్వారానే జరుగుతున్న వైనం గమనార్హం. దేశంలోని మొత్తం రోడ్‌నెట్ వర్క్‌లో ఎక్స్‌ప్రెస్ వేలు, నేషనల్ హైవేలు,స్టేట్ హైవేల వాటా ఐదు శాతానికి మించిలేదు. ఐతే దేశంలో జరుగుతున్నరోడ్డు ప్రమాదాలలో సదరు హైవేల వాటా మాత్రం అరవై శాతానికి మించి వుంటుండడం ఒకింత ఆందోళన కలిగిస్తోంది. హైవేల పై జరుగుతున్న ఘోర రోడ్డుప్రమాదాలలో25శాతం ప్రమాదాలు రోడ్లపై అత్యవసర స్థితిలో ఆగిన వాహనాలతోనే జరుగుతున్నాయని మోర్త్ లెక్కలే తేల్చి చెప్తున్నాయి. అందులో మితిమీరిన వేగంతో, అలసటతో, నిద్ర మత్తులో, మద్యం మత్తులో వాహనాలను నడపడంతో పాటు రోడ్ల నిర్మాణంలో లోపాలు, వాహనాల ఫిట్‌నెస్ లేకపోవడం లాంటి కారణాలకు తోడుగా జాతీయ రహదారులపై పార్కింగ్ పూర్తిగా నిషేధించబడిన ఏరియాల్లో భారీ వాహనాలను, ట్రక్కులను పార్క్ చేస్తుండడం మూలాన వంద, వంద ఇరవై కిలోమీటర్ల వేగంతో వాహనాలను నడిపే వెసులుబాటు వున్న సదరు రోడ్లపై నిబంధనలకు విరుద్ధంగా నిలిపివేస్తున్న వాహనాల ఉనికిని కలలో కూడా ఊహించని వాహన చోదకులు వాటిని ఢీకొట్టి ఘోర రోడ్డు ప్రమాదాలకు తెరదీస్తుండడం మన దేశ రహదారులపై భద్రతతో కూడిన ప్రయాణాల పట్ల శరాఘాతంగా మారుతుందని భావించక తప్పదు. నేషనల్ పర్మిట్‌తో వేల కిలోమీటర్ల దూరం ప్రయాణం చేస్తున్న భారీ ట్రక్కులు, కంటైనర్లు, లారీలు, వ్యాన్‌ల డ్రైవర్లే తమ అత్యవసర అవసరాలను తీర్చుకోవడానికో లేదా అలసట నుండి కాసింత సేద దీరడానికో లేదా తమ వాహనాలకు ఏర్పడిన రిపేర్లకోసమో గాని హైవేలపై నిబంధనలకు వ్యతిరేకంగా జాతీయ రహదారులపై వాహనాలను నిలిపివేస్తున్న మూలాన మొన్నటికి మొన్న లక్నోలోని ప్రయాగ్‌రాజ్‌లో, కటక్ భువనేశ్వర్ హైవే పైన తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై కోదాడ ,సూర్యాపేట దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదాలతో పాటు పంజాబ్, హర్యానా, గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ,తమిళనాడులలోనూ నిరంతరంగా జరుగుతుండడం బహిరంగ రహస్యమే. వాటికి కొనసాగింపుగా నిన్నటికి నిన్న తెలంగాణ రాష్ట్రంలో వికారాబాద్ జిల్లా పరిగి మండలం రత్నాపూర్ గ్రామ సమీపంలో బీజాపూర్‌హైదరాబాద్ 163వ జాతీయ రహదారిపై ఆగివున్న లారీని పెళ్లి బస్సువెనుక నుండి ఢీకొట్టిన ఘోర ప్రమాద దుర్ఘటనలో నలుగురు స్పాట్‌లో మరణించగా, ఆరుగురి పరిస్థితి విషమంగా వుంది. మరో ఇరవై మంది క్రిటికల్ కేర్ హాస్పిటల్లలో చావు బతుకులతో పోరాడుతున్నారు. రహదారులపై ఆగివున్న వాహనాలతో జరుగుతున్న ఈ మారణకాండ ప్రతి రోజూ దేశంలో ఏదో ఒక రాష్ట్రంలో ఏదో ఒక రహదారిపై అవిశ్రాంతంగా కొనసాగుతున్న వైనంతో సురక్షిత ప్రయాణానికి నెలవుగా కొనసాగాల్సిన అన్ని రహదారులు నరకానికి రాదారులుగా మారుతుండడం దురదృష్టకరమే. ఎక్స్‌ప్రెస్ వేలు,జాతీయ, రాష్ట్ర రహదారులన్నింటిపై ప్రతి ఏభై కిలోమీటర్లకు ఒకటి చొప్పున డ్రైవర్లు విశ్రాంతి తీసుకోవడానికి అవసరమైనరెస్ట్ రూములను అన్ని వసతులతో నిర్మించాలి. సదరు విశ్రాంతి



గదులలో డ్రైవర్ల వస్తువులతో పాటు వారి వాహనాలకు పూర్తి భద్రతను కల్పించాలి. అదే విధంగా ఏవైనా వాహనాలు ఫిట్‌నెస్ లోపించి రహదారులపై బ్రేక్ డౌన్ అయి నడిరోడ్డు పై మొరాయించినప్పుడు సదరు వాహనం ఉనికిని తెలియ జేస్తూ అవసరమైన మలుపు కోసంఇండికేటర్లూ, రేడియం స్టిక్కర్లు, తాత్కాలిక బ్యారికేడ్లతో ఆ రోడ్డు పై నడిచే ఇతర వాహనాలకు దారి మళ్లిస్తూ హెచ్చరికలను జారీచేయాలి. ప్రమాద దుర్ఘటనలో గాయపడిన వారికి అవసరమైన తక్షణ వైద్య సహాయాన్ని అందించడానికి సకల వసతులతో కూడిన అంబులెన్స్ సదుపాయంతో పాటు గోల్డెన్ అవర్‌లో ప్రమాదాల్లో గాయపడిన వారిని చేర్చడానికి అవసరమైన క్రిటికల్ కేర్ హాస్పిటల్స్‌ని స్థాపించాల్సిందే. నేషనల్ హైవే అథారిటీ నిబంధనల ప్రకారం హైవే నుండి 250 మీటర్లలోపు ఎలాంటి దాబాలు, హోటల్‌లూ,మద్యం షాప్‌లతో పాటు మరే ఇతర కమర్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లను నెలకొల్పరాదు. నిజానికి ఈ దేశ ప్రజలకు పూర్తి భద్రతతో కూడిన రహదారి ప్రయాణం కలగా కాకుండా నిజంగా మారాలంటే మోర్త్‌చే గుర్తించబడిన రోడ్ సేఫ్టీ స్టేక్ హోల్డర్లయిన రవాణాశాఖ, రోడ్లు భవనాల శాఖ, వైద్యశాఖ, పోలీసుశాఖలు పరిపూర్ణ సమన్వయంతో తమ విధులను నెరవేర్చాల్సిందే. నేషనల్ రోడ్ సేఫ్టీ అథారిటీ నియమ నిబంధనలను ఉల్లంఘిస్తూ జాతీయ రహదారులను ఆనుకొని ఉన్న హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాల దగ్గర,నీటి సదుపాయాలు గలిగిన చోట జాతీయ రహదారులపై వాహనాలను నిలిపివేస్తూ ఘోర రోడ్డు ప్రమాదాలకు కారణాలుగా మారుతున్న డ్రైవర్లను ట్రాఫిక్ నియమాల ననుసరించి కఠినంగా శిక్షించాల్సిందే. అదే విధంగా నిర్మాణ లోపాల తో రోడ్లపై బ్లాక్ స్పాట్లుగా మారిన ప్రదేశాలను గుర్తిస్తూ వాటిని ఎప్పటికప్పుడు తొలగించాలి. లేదా హెచ్చరిక బోర్డులను ఏర్పరచాలి. జాతీయ రహదారులపై విద్యుచ్ఛక్తి సదుపాయం అందుబాటులో లేని చోట సోలార్ సహాయంతో ఎల్.ఇ.డి లైట్లను అమర్చాలి. కృత్రిమ మేధస్సును గరిష్ఠస్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ సి.సి కెమెరాలుఇతర సాంకేతిక వ్యవస్థల తోడ్పాటుతో హైవేల పై వాహనాల కదలికలను వాటి వేగాన్ని ఎప్పటికప్పుడు గుర్తించి సంబంధిత నియంత్రణ శాఖలకు తెలియ జేసే ఓ శాశ్వత నిరంతర నిఘావ్యవస్థను ఏర్పాటు చేయాల్సిందే. ఈ నేపథ్యంలో జాతీయ రహదారులపై బస్ బేలు,ఇతర అనుమతించబడిన ప్రదేశాలలో తప్ప రోడ్లపై, రోడ్డు క్రాసింగ్‌లూ,మూల మలుపులూ,ఎత్తైన ప్రదేశాల్లో , వంతెనల లాంటి ప్రదేశాల్లో రోడ్లపై వాహనాలను నిలిపివేసినా విధించబోయే శిక్షలూ, జరిమానాల పట్ల వాహన చోదకులను చైతన్య పరచాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. అదే విధంగా జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనాల ఫిట్‌నెస్‌ని సైతం రవాణాశాఖ ఆకస్మికంగా తనిఖీ చేయాల్సిందే. వివిధ సందర్భాలలో ట్రాన్స్‌పోర్ట్ యజమానులు వివిధ ఉత్పత్తి సంస్థలు, డిస్ట్రిబ్యూటర్లతో చేసుకున్న ఒప్పందాల మేరకు కన్ సైన్‌మెంట్‌ను నిర్ణీత సమయం లోపు గమ్యస్థానాలకు చేర్చాల్సిన షరతులను తృప్తిపరిచే క్రమంలో డ్రైవర్లను వేగంగా వెళ్లమని ఒత్తిళ్లకు గురిచేయడం పరిపాటిగా మారుతోంది. ఈ నేపథ్యంలో డ్రైవర్లు మితిమీరిన వేగంతో వాహనాలను నడుపుతూ ప్రమాదాలకు కారకులౌతున్నారు. ఓ వైపు విరామం లేకుండా వాహనాలను నడపాల్సి రావడం మూలాన తమ వాహనాలకు ఏర్పడిన ఏదో రిపేర్ కారణంగా అక్కడనుండి కదల లేక అనుమతి లేని ప్రదేశాల్లో వాహనాలను నిలిపేవారు.మరో వైపు నిర్దిష్ట కాలపరిమితి లోపు సరుకులను గమ్యానికి చేర్చాలనే తొందరలో అతివేగంతో వాహనాల ను నడిపేవారు.ఇద్దరూ కలిసి జాతీయ రహదారుల పై ఘోర రోడ్డు ప్రమాదాలను సృష్టిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. నిలబడిన వాహనాలను ఢీకొడుతున్న వారు మద్యం మత్తులో గాని, నిద్ర మత్తులోగాని వాహనాలను నడుపుతుండవచ్చుననే నిపుణుల అభిప్రాయంతో ఏకీభవించక తప్పదు. ఈ నేపథ్యంలో నేషనల్ పర్మిట్ కలిగిన భారీవాహనాలను, ట్రక్కులనూ,కంటైనర్లను నడిపే వాహనాల డ్రైవర్లకు ఒత్తిళ్లు లేని విధంగా పని గంటలను కేటాయించడంతో పాటువారు మానసిక, శారీరక అలసట నుండిసేద దీరడానికి అవసరమైన సెలవులను ఇచ్చేలా మార్గదర్శకాలను రూపొందించి వాటిని త్రికరణ శుద్ధిగా అమలు పరిచేలా యజమానులపై సంబంధిత ప్రభుత్వశాఖలు తగు చర్యలను తీసుకోవాలి. అదే క్రమం లో హెవీ మోటర్ డ్రైవర్లు సైతం ఓ వైపు రోడ్ల నిర్మాణం లో, మరో వైపు వాహనాల ఫీచర్ల లో వస్తున్న మార్పుల కనుగుణం గా ఎప్పటికప్పుడు తమ డ్రైవింగ్ నైపుణ్యాల ను అప్ గ్రేడ్ చేసుకోవాల్సిందే. ●

# సామాజిక మాధ్యమాలకు బానిసలవుతున్న యువత

తంగళ్ళ పల్లి కుమార స్వామి

నేడు యువత సామాజిక మాధ్యమాల బారినపడి విలువైన భవిష్యత్‌ని సర్వనాశనం చేసుకుంటూ వున్నారు. కొంత మందికి క్రికెట్ అంటే పిచ్చి. స్నేహితులతో కలిసి ఐపీఎల్‌లో ప్రతి క్రికెట్ మ్యాచ్ తిలకించిన తర్వాత సెల్‌ఫోన్లో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లోకి ప్రవేశించి పందేలు కట్టడం ప్రారంభించడం జరుగుతుందని ఆరోపణలు వినవస్తూ వున్నాయి. ఆరంభంలో నగదు రావడంతో మరింత ఉత్సాహం చూపిస్తారు. తరువాత పందేల్లో రూ.వేలనగదు పోగొట్టుకున్న సందర్భాలు ఉన్నాయి. తొలుత బంధువులు, తెలిసినవారి వద్ద అప్పులు చేయడం,నగదు కోసం ప్రైవేటు వ్యాపారుల వద్ద అధిక వడ్డీకి రుణాలు తీసుకున్న తర్వాత బకాయిలు పెరిగిపోవడంతో చోరీలకు దిగి పోలీసులకు చిక్కిపోతూ వున్నారు. అరచేతిలో ఇమిడే సెల్‌ఫోన్‌తో సమస్త ప్రపంచాన్ని వీక్షించే అవకాశం వచ్చింది. తాము చదివే కోర్సులకు సంబంధించి సమాచారాన్ని సేకరించి, జ్ఞానాన్ని విస్తృతం చేసుకుంటున్నారు. కొందరు మాత్రం సామాజిక మాధ్యమాలు, క్రికెట్ బెట్టింగ్‌లు, ఓటీటీల్లో సినిమాల వీక్షణతో కాలక్షేపం చేస్తూ జీవితాన్ని బలిచేసుకుంటున్నారు. డిగ్రీ, ఇంజినీరింగ్ విద్యార్థులు సెల్‌ఫోన్‌లను ఎక్కువగావాడతారు. తల్లిదండ్రులు కొని ఇస్తే అప్పటి నుంచి వానిని రోజూ రాత్రి ఫోన్లో ఓటీటీ ప్లాట్‌ఫాం, యాప్‌లలో వీడియోలు చూడటం ప్రారంభించడం, నిద్రపోకుండా తెల్లవారుజామున రెండు, మూడు గంటల వరకు సెల్‌ఫోన్ చూస్తూ గడిపేస్తున్నారు. రాత్రి నిద్రపోకపోవడం వల్ల ఉదయం తరగతి గదిలో మత్తుగా ఉండి అధ్యాపకులు చెప్పే పాఠాలు వారికి అర్థం కావడం లేదు. ఏకాగ్రత దెబ్బతిని చదువుపై దృష్టి కేంద్రీకరించలేకపోతున్నారు. అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. కరోనా లాక్‌డౌన్ కారణంగా ఇంట్లోనే ఉండాల్సి రావడం, ఖాళీ సమయం ఎక్కువగా లభించడంతో యువతఓటీటీలు, యాప్‌లు చూడటానికి అలవాటుపడ్డారు. ఓటీటీలో కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌ల్లో అశ్లీల సన్నివేశాలు, సంభాషణలు నేరుగా ప్రసారమవుతున్నాయి. ప్రస్తుతం ఎలాంటి సెన్సార్‌షిప్ లేకపోవడంతో వీటిని చూసి పిల్లలు, యువత పాడైపోతున్నారని సామాజికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హింసాత్మక, లైంగిక కార్యకలాపాల దృశ్యాలు నేరుగా ప్రసారం అవుతుండటంతో యువత తీవ్రంగా ప్రభావితమై చెడిపోతున్నారు. విద్యార్థులు ఏకాగ్రత దెబ్బతిని సరిగా చదువుపై దృష్టిసారించలేకపోతున్నారు. తలనొప్పి, కంటిచూపు ఇతర అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి.యాంత్రిక జీవనంలో సంస్కృతి, సంప్రదాయాలు మరిచిపోతున్నారు. నైతిక విలువలు, ప్రమాణాలు దిగజారిపోయి అడ్డదారులు తొక్కుతున్నారు. గంజాయి, మత్తు పదార్థాలు, మద్యం అక్రమ రవాణాచేస్తూ పోలీసులకు చిక్కుతున్నారు.జల్సాలకు అలవాటు పడి ఈ దందాలోకి దిగినట్లు పోలీసుల విచారణలో తేలుతుంది. ఎనిమిది నుంచి పది గంటలు స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లలో సినిమాలు, వీడియోలు చూడటం వల్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోంది. పిల్లలు, యువతలో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. తలనొప్పి, కంటి చూపు సమస్యలు వస్తున్నాయి. మానసిక కుంగుబాటుకు లోనవుతున్నారు. మత్తుపదార్థాల సేవనానికి అలవాటుపడి బానిసలై నగదు కోసం నేరాలకు దిగడంచాలా ఆందోళనకరం. ఆన్‌లైన్ బెట్టింగ్‌లు వచ్చిన తర్వాత పోలీసులు నిఘాపెట్టి పట్టుకోవడం కష్టసాధ్యంగా మారింది. ఐపీఎల్ సమయంలో పెద్దఎత్తున బెట్టింగ్‌లలో యువత భారీ ఎత్తున నగదు పోగొట్టుకున్నారు. రూ.లక్షల అప్పు చేసి తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతూ తల్లిదండ్రులకు పుత్రశోకాన్ని మిగుల్చుతున్నారు.సెల్‌ఫోన్‌ను సద్వినియోగం చేసుకుంటే ఎన్నో కొత్త విషయాలు తెలుసుకోవచ్చు. విద్యార్థులు, యువత పలురకాల ఆటలు ఆడేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని నిపుణులు సూచిస్తున్నారు. వారికి ఇష్టమైన కళలో శిక్షణఇప్పిస్తే రాణిస్తారు.యోగ, ధ్యానం సాధన చేయించడం ద్వారా ఏకాగ్రత సాధిస్తారు. పిల్లల నడవడికపై ప్రత్యేక దృష్టి పెట్టి దారితప్పక ముందే వారు సన్మార్గంలో నడిచేలా చూడాలి. తల్లిదండ్రులు ఎంత తీరిక లేకుండా ఉన్నా పిల్లలకు మాత్రం తగిన సమయం కేటాయించాలి. వారితో ప్రేమగా మాట్లాడి ఇష్టాయిష్టాలు తెలుసుకోవాలి. మంచి, చెడు గురించి వివరంగా చెప్పాలి. సానుకూల దృక్పథంలో ఆలోచించేలా వుండాలి. విద్యార్థులు,యువత బలహీనతలను ఆసరాగా తీసుకొని బెట్టింగ్ తరహా వ్యాపారాలు కొంతమంది చేస్తున్నారని సామాజికవేత్తలు అభిప్రాయం వెలిబుచ్చుతూ వున్నారు. తొమ్మిది గంటల కల్లా పిల్లలని నిద్రపుచ్చి తెల్లవారుజామున ఐదు గంటలకే నిద్ర లేపి ధ్యానం, యోగా సాధన చేయించాలి. ●

# ప్రజావాక్కు



## చదువు ఖరీదైన వస్తువు

**అన్ని** ప్రయివేటు విద్యా సంస్థలు కేజి నుండి పీజి వరకు సంవత్సరంఫీజులను ఇబ్బడిముబ్బడిగా పెంచేస్తున్నారు. అంతలా వేతన జీవులకు, రైతులకు, ఇతర వృత్తులవారికి రాబడి లేదు. చదువులు రానురాను అధిక ఖరీదైన వస్తువుగా మారిపోతున్నది. ఇంజినీరింగ్ ఫీజు సాలీనా రెండునుంచి రెండున్నరలక్షల వరకూఉంది. మేనేజిమెంటు సీటుకు సబ్జెక్టును బట్టి కాలేజి స్టేటస్‌ను బట్టి నిర్ణయిస్తారు.అప్పోసొప్పో చేసి నాలుగేళ్ల చదివిస్తే తరువాత తగినఉద్యోగం వస్తుందా రాదాఅనే బెంగ మొదలవుతుంది. ఏటా లక్షల ఇంజినీర్లు కాలేజీల నుండి ఉత్పత్తి అవుతున్నారు.కానీ ఉద్యోగాల్లో అంత డిమాండు లేదు. లక్షల ఖర్చు, నిరుద్యోగం,నిరాశ నిస్పృహలతో ఏదో ఉద్యోగంలో చేరి వచ్చినదాంతో తృప్తిపడి జీవించడం నేర్చుకోవలసి వస్తోంది.ప్రభుత్వంఫీజులు తగ్గించదు.తగ్గిస్తే ఫ్రొఫెసర్లకు ఇతర స్టాఫ్‌కు జీతాలివ్వలేమని యాజమాన్యాల ఆవేదన.

- డా. ఎన్.ఎస్.ఆర్. మూర్తి, సికింద్రాబాద్

## జీవవైవిధ్య పరిరక్షణ

**మానవునికి** ప్రకృతి, జీవవైవిధ్యం రెండు కళ్లు వంటివి. ఆధునిక మానవుని జీవనశైలి మార్పు వలన పర్యావరణ లేమితో పుడమి వేడెక్కిపోవటంతో పాటు జీవవైవిధ్యం దెబ్బతింటుంది. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక వన, జల, జీవరాశులున్న దేశాల్లోఇండియ స్థానం8వది.ఈ సంవత్సరం జీవవైవిధ్య దినోత్సవం నినాదంప్రకృతితో సామరస్యం, స్థిరమైనఅభివృద్ధి. భారత్‌లో ఉన్న 18 జీవావరణ ప్రదేశాల పరిరక్షణ కోరకు ప్రజల్లో జీవ, పర్యావరణంపై అవగావనను ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు మరింత కృషి చేయాలి. పర్యావరణంపై అవగాహన కల్పించాలి.

-షేక్ మీరా, రాజమండ్రి

## పెరుగుతున్న కరోనా కేసులు

**ముంబయిలో** ఇద్దరు వ్యక్తులు కరోనాతో మరణించడంతో మళ్లీ కరోనా భూతం మొదటికి వచ్చింది అప్పుడు అంత భయం లేకున్నా ఇప్పటికి స్వీయ రక్షణ చర్యలు అవసరంఅని ఈ ఉదంతంచాటుతోంది. అయితే దీనికి ప్రధాన కారణం ప్రజలలో కరోనా పట్ల పెరిగిన అవగాహన కూడా ఒక కారణం కావొచ్చు. ఏది ఏమైనా కరోనా పట్ల తగు జాగ్రత్త అవసరం అని చాటుతున్న సందర్భం ఇది

-భారత అవినాష్, జనగామ

## స్టేషన్ పాయింట్లలో గరిష్ట పరిమితిని తొలగించాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్ర ప్రభుత్వం టీచర్ల బదిలీ ప్రక్రియ చేపడుతున్నది.ఇందులోభాగంగానే సర్వీస్‌పాయింట్లు,స్టేషన్ పాయింట్లు, స్పెషల్ పాయింట్లు ఇస్తున్నారు. వాటి ఆధారంగా ప్లేసులకు ఆప్షన్స్ ఇవ్వవలసి ఉంటుంది. అయితే ఉపాధ్యాయులు ఒకే పాఠశాలలో ఎనిమిది సంవత్సరాల మించి పనిచేసిన వారు ఉన్నారు. వారు తప్పనిసరిగా బదలీ కావాల్సి ఉంది. అయితే టీచర్లకు స్టేషన్ పాయింట్లు కేటాయించేటప్పుడు ఎనిమిది సంవత్సరాల గరిష్టసీలింగ్ పెట్టినందున వాళ్లకువస్తున్న స్టేషన్ పాయింట్లలో కోత విధించబడుతున్నది.అందువల్ల వారు బదిలీలలో నష్టపోతారు. కాబట్టి వాళ్ల పని చేసిన గరిష్ట కాలానికి మొత్తం స్టేషన్ పాయింట్లు ఎటువంటి సీలింగ్ లేకుండా కేటాయించవలసిందిగా ఉపాధ్యాయులుకోరుతున్నారు.కావున టీచర్ల బదలీల్లో స్టేషన్ పాయింట్లు కేటాయించేటప్పుడు గరిష్టంగా ఎనిమిది సంవత్సరాల పరిమితి తొలగించాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

## ఆహార పదార్థాల కల్తీ

**తెలుగు** రాష్ట్రాలలో ఆహార పదార్థాలు కల్తీ విపరీతంగా పెరిగిపోతూ వున్నది.ముఖ్యంగాహోటల్స్, బేకరీలు,ఫ్రై సెంటర్ల్‌లో ఎక్కువగా కల్తీ పదార్థాలు విక్రయిస్తువున్నారు.ఆహార పదార్థాలల్లో రుచికోసం రంగులుకలపడం,మసాలాలు అధికంగా వాడటంవల్ల అవితిన్నవారికి జీర్ణావస్థలో మార్పులువచ్చి జీర్ణాశయం దెబ్బ తినడం, అల్సర్ల్, కాలేయ వ్యాధులు సంభవించి మృత్యువాత పడుతూ వున్నారు. సంబంధిత ఫూడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు లేకపోవడంవల్ల వారుఇష్టానుసారం పదార్థాలు తయారు చేసి విక్రయిస్తు వున్నారు.ముఖ్యంగా యువత, విద్యార్థులు వీరిబారిన పడి అనారోగ్య సమస్యలు తెచ్చుకొని డబ్బులు కూడా విపరీతంగా ఖర్చు పెడుతూ వున్నారు. కల్తీ ఆహార పదార్థాల సెంటర్‌ల మీద దాడులు చేసి వానిని సీజ్ చేయాలి.

-కామిడి సతీష్ రెడ్డి భూపాల్ పల్లి జిల్లా

## ప్రభుత్వానికి లొంగిపోవాలి


**మావోయిస్టులలో** చాల మంది బాగా చదువుకున్నవారు కూడా ఉన్నారు. వీరినందరిని మార్చి 26 కల్లా రూపుమాపుతామని, ఒక్కరిని కూడా విడచి పెట్టేది లేదని కేంద్ర ప్రభుత్వం ప్రకటనలు చేస్తోంది. పహల్గామ్ దాడులలో చనిపోయిన వారి మీద అత్యంత సానుభూతి ఏర్పడింది.అలామావోయిస్టుల మరణాల మీద సమాజానికి సానుభూతి కలుగుతుందా?

-ఎన్. రామ్మలక్ష్మి,సికింద్రాబాద్

# సాయుధ సంపదలో భారత్ ముందంజ

బి.మధుపాళి

అత్యంత ఆధునిక ఆయుధ సంపత్తి, స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన పదునైన ఆయుధాలు, మన త్రివిధ దళాల అత్యాధునిక శిక్షణ/అంకితభావం అన్నీ కలిసి నేడు భరతమాతను నాలుగవ అత్యంత శక్తివంతమైన దేశంగా మనల్ని సగర్వంగా నిలిపాయి. భూతలం, సముద్ర ఉపరితలం, గాలిలోనూ అత్యంత శక్తివంతమైన త్రివిధ సాయుధాల దళాలు మనసొంతం.భారత మిలటరీలో 1.45 మిలియన్ల ఆక్టివ్ సైనికులు, 1.15మిలియన్ల రిజర్వ్ రక్షణ బలగాలు, 2,229 ఏయిర్‌క్రాఫ్టులు, 4,201 యుద్ధ ట్యాంకులు, స్వదేశీ తేజాస్/అర్జున్ లాంటి 'మేక్ ఇన్ ఇండియా' ట్యాంకులతో కూడిన ఆయుధ సంపత్తి, నిరంతరం దేశ రక్షణలో సిద్ధంగా ఉన్నాయి. భారతాన్ని అభేద్యమైన దేశంగా నిలుపుతున్నాయి. గ్లోబల్ ఫైర్ పవర్ ఇండెక్స్ 2025" ప్రకారం, 145 దేశాల మిలటరీ పవర్ ఆధార జాబితాలో భారత్‌ది 4వ స్థానంగా నిర్ణయించబడింది. రక్షణశాఖలో సుశిక్షితులైన త్రివిధ బలగాల సంఖ్య, అణ్వాయుధ సామర్థ్యం, స్వదేశీ ఆయుధ పరిజ్ఞానం, అత్యంత ఆధునిక ఆయుధ సంపత్తి, దేశ ఆర్థిక పరిస్థితి, సహజ భౌగోళిక స్థానం, రక్షణశాఖ బడ్జెట్, లాజిస్టిక్స్ అండ్ ఇండస్ట్రియల్ సామర్థ్యం, అందుబాటులో ఉన్న విలువైన సహజ వనరులు లాంటి పలు అంశాలను పరిగణనలోకి తీసుకొని గ్లోబల్ ఫైర్ పవర్ ఇండెక్స్ 2025ను రూపొందించారు. నేడు అమెరికా, రష్యా,చైనా తర్వాత తనదైన 4వ అత్యంత బలమైన శక్తిగల భద్రతావ్యవస్థ మన భారత్ నిలువగా ఇతర స్థానాల్లో సౌత్ కొరియా, యూకె, ఫ్రాన్స్, జపాన్, టర్కీ, ఇటలీ దేశాలు తొలి 10 స్థానాలను ఆక్రమించాయి. మన రక్షణ శాఖలో ఆధునిక టెక్నలాజికల్ ఇన్నొవేషన్లు, సైబర్ వార్‌ఫేర్ సామర్థ్యం, గ్లోబల్ అలియాన్స్, ఆర్థిక ప్రతిష్టత లాంటివని నేడు ఆయాదేశాల రక్షణదళాల బలానికి కారణమవుతున్నాయి. అతి తక్కువ మిలటరీ సగటు వయస్సు కలిగిన దేశంగా భారత్ ప్రథమ స్థానాన్ని ఆక్రమించింది. అత్యంత బలమైన ఆర్మీ, దేశ అధిక జనాభా, సాయుధ వాహనాలు, రహదారులు, బొగ్గు ఉత్పత్తి, లేబర్ ఫోర్స్ లాంటివనరులు అత్యధికంగా కలిగిన 2వ దేశంగా భారత్



నిలబడింది. అత్యంత శక్తివంతమైన రక్షణ వ్యవస్థ కలిగిన 4వ దేశంగా భారత్ ధైర్యంగా నిలబడింది. మొబైల్ ఆర్టిలరీ ఫీల్డ్ గన్స్, నావల్ ఏయిర్ క్రాఫ్ట్ క్యారియర్స్ ఫ్లీట్ బలం, పర్చేజ్ పవర్ పారిటీల్లో 3వ స్థానంలో భారత్‌నిలుస్తున్నది. మొత్తం మిలటరీ ఏయిర్ క్రాఫ్టులు, ఫైటర్ ఏయిర్ క్రాఫ్టులు, ట్రాన్స్‌పోర్ట్ ఏయిర్ క్రాఫ్టులు, హెలీకాప్టర్లు, నావల్ వార్‌షిప్ డిస్ట్రాయర్లు, టోటల్ రైల్వే కవరేజ్, డిఫెన్స్ బడ్జెట్ రంగాల్లో ప్రపంచ దేశాల్లో 4వ స్థానంలో ఉన్నది మన భారతం. భారత ఆర్మీలో 21 లక్షల సైనికులు/సిబ్బంది, ఏయిర్ ఫోర్స్‌లో 2 లక్షలు, నావికా దళంలో 1.42 లక్షల వీర సైనికులు ఉన్నారు. ఈ త్రివిధ దళాలకు తోడుగా బలమైన పారామిలటరీ బలగాలు కూడా ఎల్లవేళల సిద్ధంగా ఉన్నాయి. భారత అమ్ముల పొదలో 5000 కిమీ రేంజ్ కలిగిన ఇంటర్‌కాంటినెంటల్ బాలిస్టిక్ మెసైల్స్,సబ్ మెరైన్ బాలిస్టిక్ మెసైల్స్, ఏయిర్‌లాంచ్ క్రూజ్ మెసైల్స్, అత్యంత బలమైన అగ్ని5 మెసైల్స్ లాంటివి మన దేశ రక్షణ బలాన్ని ఇనుమడింప జేస్తున్నాయి. మన మెసైల్స్ వ్యవస్థలో బ్రహ్మోస్ సూపర్ సోనిక్ మెసైల్స్, 5వ తరం అస్త్రా ఏయిర్‌టుఏయిర్ మెసైల్స్, మీడియం రేంజ్ సర్ఫేస్ టుఏయిర్ ఆకాష్ మెసైల్స్ లాంటివి భారత రక్షణ శక్తిని మరింత పెంచుతున్నాయి. మన వైమానిక దళంలో ఏయిర్ టుఏయిర్/ఏయిర్‌టుసర్ఫేస్ సుఖోయ్ ఫైటర్ ఏయిర్ క్రాఫ్టులు, 300 కిమీ రేంజ్ కలిగిన రఫేల్ ఫైటర్ జెట్లు మన వైమానిక భద్రతకు రక్షణ కల్పిస్తున్నాయి. భారత నావికాదళంలో ఐఎన్ఎస్ విక్రమాదిత్య ఏయిర్ క్రాఫ్ట్ క్యారియర్, ఐఎన్ఎస్ కోల్‌కతా డిస్ట్రాయర్, అత్యాధునిక హెవీవెయిట్ వరుణాస్త్ర టార్పెడో లాంటివి సముద్రదళం చేతుల్లో ఉన్నాయి.ఇండియన్ ఆర్మీ, ఇండియన్ ఏయిర్ ఫోర్స్, ఇండియన్ నావల్ సర్వీసులు అత్యంత శక్తివంతమైన ఆయుధాలను, డిఫెన్స్ వ్యవస్థలను కలిగి సైనిక సంఖ్యలో అత్యధిక శక్తివంతమైన దేశంగా నేడు భారత్ ప్రపంచ దేశాల ముందు సగర్వంగా, ఆయుధాలు చేతపట్టుకొని, తలెత్తుకొని, విజయ దరహాసంతో ధైర్యంగా నిలబడుతున్నది.నేడుకొనసాగుతున్న ఆపరేషన్ సింధూర్ 2.0 తర్వాత పూర్తి స్థాయి యుద్ధమే జరిగితే కొన్ని గంటలు లేదా ఒకటి రెండురోజుల్లో పాకిస్తాన్ నేలమట్టం కావడం,పిఒకెను తిరిగి మనంస్వాధీనం చేసుకోవడం ఖాయమని మన బలగాలు రుజువు చేస్తున్నాయి. ●

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

-గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్

**గుంటూరుతూర్పు,మే22,ప్రభాతవార్త :** నగరంలో ఎక్కడా చెత్త కనిపించకూడదని, పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గురువారం స్థానిక తొమ్మిది, పది వార్డులోని




సుద్దపల్లి డొంక, యాదవుల బజార్ అలీ నగర్ బాలాజీ నగర్ తదితర ప్రాంతాల్లో ప్రాంతాల్లో నగర మేయర్ కోవెలమూడి నానితో కలిసి శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు బాలాజీ నగర్ రోడ్ లో మాస్టర్ ప్లాన్ మేరకు 60 అడుగుల విస్తరణ చేయాలని కమిషనర్ పులి శ్రీనివాసులుకు సూచించారు. పాత గుంటూరు ప్రాంతంలో నూతన డ్రైనుల్లు, రోడ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నగర ప్రజలు కూడా పారిశుధ్య నిర్వహణలో అధికారులకు సహకరించాలని కోరారు. సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి పారిశుధ్యాన్ని సక్రమంగా నిర్వహించాలని, ఈ విషయంలో ఎలాంటి అలసత్వం వహించినా సహించమని స్పష్టం చేశారు. ఇప్పటికైనా కొందరు అధికారులు పనితీరు మార్చుకోవట్లేదని, అలాంటి వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించమని హెచ్చరించారు.

# గుంటూరు వార్త

# నగరంలో అంగరంగ వైభవంగా హనుమత్ జయంతి వేడుకలు

**గుంటూరు కల్చరల్,మే22,ప్రభాతవార్త :** స్థానిక సంపత్‌నగర్‌లోని రామనామక్షేత్రంలో ట్రస్టీస్ రాగం వెంకట లీలాసుందరి,మస్తాన్‌రావు దంపతుల





ఆధ్వర్యంలో ఆలయ పూజారులు ఉదయం నుంచే శ్రీ ఆంజనేయస్వామికి విశేషాభిషేకాలు,ప్రత్యేక పూజలు,హనుమాన్ చాలీసా పారాయణాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. స్థానిక ఏటుకూరురోడ్డు శ్రీ అభయాంజనేయస్వామి దేవస్థానంలో 24వ బ్రహ్మోత్సవాల్లో స్వామివారిని విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందిహోమం మహాపూర్ణాహుతి, తీర్థప్రసాద వితరణ మరియు అన్నప్రసాద వితరణ జరిగింది.అనంతరం 79కిలోల లడ్డూ వేలం జరిగింది. ఆలయ పాలక మండలి నిర్వహణలో భక్తుల సహకారంతో ఉత్సవాలను విశేషంగా నిర్వహించారు.స్థానిక మారుతీనగర్ మారుతీ దేవాలయంలో విశేష పూజలు,హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తంగిరాల శ్రీనివాస్ మాట్లాడుతూ,శుక్రవారం విశేష మల్లెలార్చన,శనివారం హోమం మహాపూర్ణాహుతి జరుగుతాయన్నారు.

# శోభాయమానంగా హనుమాన్ శోభాయాత్ర

**సత్తెనపల్లి, మే 22 ప్రభాతవార్త :** సత్తెనపల్లి పట్టణంలో నగర సంకీర్తన బృందం ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర గురువారం ఘనంగా జరిగింది. హిందువుల ఐక్యత, భక్తి భావన చాటుతూ సరస్వతీ శిశుమందిరంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కొల్లిపర కాశీవిశ్వనాధం, ఎల్లినేడి రామస్వామి, డాక్టర్ నరహరిరెడ్డి, సి.ఐ. నరహరి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సహకారం అందించిన వారికి భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.



# కనువిందు చేసిన హనుమజ్జయంతి వేడుకలు

- -దేవాలయానికి పోటెత్తిన భక్తులు
- -ఇరుముడులు సమర్పించిన తెలుగు రాష్ట్రాల ప్రజలు
- -భక్తులకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేసిన అధికారులు
- -లక్షతమలపాకులు-లక్ష మల్లెలార్చనలో పాల్గొన్న భక్తులు
- -భక్తిశ్రద్ధలతో శ్రీ సువర్చలా సమేత శ్రీ వీరాంజనేయుని కళ్యాణం
- -ఉత్సవాలను పర్యవేక్షించిన కార్యనిర్వహణాధికారి జివి అమర్నాథ్

**పొన్నూరు, మే22, ప్రభాతవార్త:** జై హనుమ.. .జైజై హనుమ....జై వీరాంజనేయ...జైజై వీరాంజనేయ.. .పవన సుతుడికి...జైజై అనే భక్తుల నినాదాలతో స్వర్ణపురి పట్టణం మార్మోగి పోయింది. పట్టణంలోని అతి ప్రసిద్దిగాంచిన శ్రీ సహస్రలింగేశ్వరస్వామి వారి దేవాలయం ప్రాంగణంలో వేంచేసియున్న అతి పెద్ద వీరాంజనేయస్వామివారికి గురువారం హనుమజ్జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ వేడుకలను తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. గత రెండు రోజుల నుంచి జరుగుతున్న హనుమజ్జయంతి ఉత్సవాలు భక్తులకు కనువిందు చేశారు. స్వామివారికి దర్శించుకునేందుకు భక్తులు దేవాలయానికి పోటెత్తారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి హనుమాన్ దీక్ష చేపట్టిన దీక్షా పరులు ఇరుముడులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు పూర్తిస్థాయిలో అధికారులు ఏర్పాట్లు చేశారు. వివిధ అసోసియేషన్‌లు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో భక్తులు చక్కెరపొంగలి, పులిహోర, దద్యోధనము, మజ్జిగ,



మంచినీరు తదితరాలను ఉచితంగా పంపిణీ చేశారు. తొలుత వేకువజామున నాలుగు గంటలకు శ్రీ వీరాంజనేయస్వామివారి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. ఈ అభిషేకాల్లో పాల్గొనేందుకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భకుతలు తరలి వచ్చారు. అభిషేక కార్యక్రమాన్ని వివిధ ఛానళ్ళు లైవ్‌లో ప్రదర్శించాయి. అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. తదనంతరం స్వామివారికి లక్ష తమలపాకుల పూజ, లక్ష మల్లెలార్చన నిర్వహించారు. సుమారు 25మంది ఋత్విక్కులు పాల్గొని హనుమాన్ సహస్రనామార్చన నిర్వహించారు. పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. సామాన్య భక్తులకు, విఐపి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాథ్ ప్రత్యేకమైన క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. ఎక్కడా భక్తులు అసౌకర్యానికి గురికాకుండా ప్రశాంతమైన వాతావరణంలో స్వామివారిని కనులారా తిలకించారు. ఈ ఏడాది స్వామివారి దర్శనం బాగా చేసుకొన్నాను అంటూ పలువురు దేవాలయ ప్రాంగణంలో సెల్ఫీలు దిగి స్నేహితులకు, బంధువులకు తెలియపరచుకున్నారు. రాత్రి శ్రీ సువర్చలా సమేత శ్రీ వీరాంజనేయస్వామివారికి కళ్యాణోత్సవం జరిగింది. దేవాలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ వేదికపైకి స్వామివారిని వేంచేపు చేసి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుకు రుసుము చెల్లించిన దంపతులు కళ్యాణోత్సవంలో పాల్గొని స్వామివారికి తలంబ్రాలు, పట్టు వస్త్రాలు అందజేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాథ్ పర్యవేక్షణలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

# ప్రజలకు యోగాపై అవగాహన కలిగించాలి : కమిషనర్

**గుంటూరుతూర్పు,మే22,ప్రభాతవార్త :** మాస్టర్ ట్రైనీలు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన యోగాంధ్ర 2025 కార్యక్రమాల్లో పాల్గొనే ప్రజలకు యోగాపై అవగాహన కల్గించేల ట్రైనర్లను సిద్దం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. గుంటూరు నగరంలో యోగాంధ్ర 2025 కార్యక్రమ అమలుపై ఆసక్తి కల్గిన యోగా మాస్టర్ ట్రైనీలతో కమిషనర్ చాంబర్ లో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21 నుండి జూన్ 21 వరకు



ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర 2025లో గుంటూరు నగర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనున్నారన్నారు. వారికి వార్డ్ ల వారీగా జిఎంసి ఏర్పాటు చేసే శిబిరాల్లో శిక్షణ ఇచ్చేందుకు ట్రైనర్లు అవసరమని, అందుకు తగిన విధంగా వారిని మాస్టర్ ట్రైనీలు తమ దగ్గర యోగా శిక్షణ ఇచ్చే వారి వివరాలను తమకు అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర 2025కు దేశ ప్రధాని కూడా వైజాగ్ రానున్నారని, ప్రతి ఒక్కరూ ఆయా కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.సమావేశంలో యోగా మాస్టర్ ట్రైనీలు వై.అంకమ్మరావు, పి.ప్రసాద్, వి.అంకినీడు ప్రసాద్, జి.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను అధికారులు సుందరంగా తీర్చిదిద్దాలి : బాపట్ల జిల్లా కలెక్టర్

**బాపట్ల,మే22,ప్రభాతవార్త::** ప్రజలు నివాసం ఉండే గ్రామాలను అధికారులు సుందరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పంచాయతీశాఖలో చెత్త సంపద కేంద్రాల నిర్వహణ, గ్రామాల పరిశుభ్రతపై స్థానిక సాయి రామ్ గ్రాండ్ కన్వెన్షన్ హాల్ లో గురువారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత పంచాయితీ అధికారులపై



ఉందన్నారు. చెత్త దిబ్బలు, దుర్గంధం వెదజల్లుతున్న గ్రామాలను స్వచ్ఛంగా చేయాలన్నారు. ఇప్పటివరకు గ్రీన్ అంబాసిడర్లు, గ్రామ కార్యదర్శులు, పంచాయతీ అధికారులు నిర్లిప్తంగా వ్యవహరించడంతోనే గ్రామాలు అపరిశుభ్రంగా మారాయని అసహనం వ్యక్తం చేశారు. గ్రామాలలో ప్రక్షాళన జరగాలి, ఇందుకోసం జూన్ 21వ తేదీ వరకు సమయం ఇస్తాను. ఆ తర్వాత గ్రామాలలో రహదారుల వెంట చెత్త కనిపిస్తే బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నేటి నుండి గ్రామసభలు నిర్వహించాలి, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. చెరువులలో చెత్త వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాల ద్వారా పర్యావరణం దెబ్బతింటుందన్నారు. గ్రామాల రహదారులు, స్మశానాలు, వీధులు చెత్తతో దుర్గంధం వెదజల్లుతున్నాయన్నారు. ప్రజల ఆయుష్ తగ్గిపోతున్నా పంచాయితీ శాఖకు పట్టడం లేదన్నారు. చెత్త సంపద కేంద్రాలను సమర్థంగా నిర్వహించడం ద్వారా ప్రజల ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. ప్రతి ఇంటి వద్దనే తడి చెత్త, పొడి చెత్త వేరుపరిచేలా గ్రామసభలలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కుళ్లిపోయే స్వభావం ఉన్న చెత్తను పచ్చ బుట్టలో, మిగిలినవి ఎర్ర చెత్త బుట్టలో వేయాలని ప్రజలకు వివరించాలన్నారు. చెత్త బుట్టలు ప్రజల ఇంటి వద్ద లేకపోతే పంచాయతీల నుంచి కొనుగోలు చేసి పంపిణీ చేయాలన్నారు. మున్సిపాలిటీలు వీటిని పాటించాలన్నారు. పర్యావరణ పరిరక్షణతోనే సమాజానికి మేలు చేయవచ్చన్నారు. ప్లాస్టిక్ వాడకంతో కలిగే అనర్థాలను వీధి వ్యాపారులు, ప్రజలకు వివరించాలన్నారు. ప్లాస్టిక్ నుంచి వచ్చే మైక్రో అణువులు ప్రజలకు ఎలా హాని చేస్తాయో వివరించాలన్నారు. మురుగునీటి వ్యవస్థ నిర్వహణ సరిగా లేక వచ్చే నష్టాలను అధికారులు గుర్తించాలన్నారు. మురుగు నీటి కాల్వలను ఎప్పటికప్పుడు పూడిక తీసి దిగువకు మురుగు నీరు వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లకు రిట్రో ఫిటింగ్ విధానం అమలు చేయాలన్నారు. తాగునీరు కలుషితం అయితే డయేరియా, అంటు వ్యాధులు సోకే అవకాశం ఉందన్నారు. మరుగునీటి వ్యవస్థ పక్కాగా ఉంచాలన్నారు. ఐ వి ఆర్ యస్ విధానంతో అన్ని జిల్లాలకు ర్యాంకులు ఇస్తున్న విషయాలపై అవగాహన కల్పించారు. ఈ విధానంతో ప్రజల స్పందన, ప్రజాభిప్రాయ సేకరణ ప్రభుత్వమే నిర్వహిస్తుందన్నారు. అధికారులు క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేయాన్నారు. అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది బాధ్యతతో మెలగాలని ఆయన పలు సూచనలు చేశారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదులను పూర్తిగా పరిష్కరించి, ప్రజల ఇబ్బందులను తొలగించాలన్నారు.ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయానికి సౌర విద్యుత్ వినియోగించుకోవడానికి యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు వినియోగించుకోవాలన్నారు.చెత్త సంపద కేంద్రాలు సమర్థంగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ తెలిపారు. జిల్లాలో 459 పంచాయతీలు ఉండగా 367 పంచాయతీలకు చెత్త సంపద కేంద్రాలు ఉన్నాయన్నారు.88 పంచాయతీలలో షెడ్లు లేవన్నారు. చెత్త సంపద కేంద్రాలకు 43 కి నీటి సౌకర్యం లేదని, 73 కి విద్యుత్ సౌకర్యం, 23కి రహదారులు లేవని వివరించారు. 17 పంచాయతీలలో చెత్త బట్టలు పంపిణీ చేయలేదని తెలిపారు. 1,673 క్లాప్ మిత్రాలు కావలసి ఉండగా ప్రస్తుతం 1,344 మంది పనిచేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# రాక పోకలకు అంతరాయం

**రాజుపాలెం, మే 22 ప్రభాతవార్త :** రాజుపాలెం మండల పరిధిలోని రెడ్డిగూడెం శివారులో రైల్వేశాఖ అధికారులు, కాంట్రాక్టర్లు ఎటువంటి ఆలోచనలు లేకుండా అండర్ గ్రౌండ్ బ్రిడ్జిలను నిర్మిస్తే అకాల వర్షానికి కురిసిన వర్షపు నీరు ఎటు పోయే పరిస్థితి లేక నిలబడిపోయాయి. రెడ్డిగూడెం, బ్రాహ్మణపల్లి గ్రామస్తుల వివరాల మేరకు నాగవరం, మొక్కపాడు, దొడ్లేరు, క్రోసూరు, ఎర్రబాలెం గ్రామాలకు పోయే



వాహనాలు ఎటుపోవాలో అర్థం కాని పరిస్థితులు నెలకొన్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఈ విషయంపై నాగవరం గ్రామస్తులను ప్రశ్నించగా అండర్ గ్రౌండ్ బ్రిడ్జిలు నిర్మించడం మంచిదే కానీ సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చిన ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు బ్రిడ్జి నిర్మించేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించలేదన్నారు. అందుకే నీరు నిలువ ఉందని, దీంతో ఈ మార్గం గుండా వెళ్ళే రైతులు, గ్రామస్తులు, ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులు బాధ ఎవరు పట్టించుకోవల్లేదన్నారు. ఈ అండర్ గ్రౌండ్ బ్రిడ్జిలలో వాటర్ నిలవకుండా రైల్వేశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని మండలాల ప్రజలు కోరారు.

# నేటి అస్తవ్యస్థ అనారోగ్య ప్రపంచానికి ఏకైక విరుగుడు "యోగా"

**గుంటూరు కల్చరల్,మే 22,ప్రభాతవార్త :** సకల ఆరోగ్యా ప్రధాయినిగా అవతరించి విశ్వజనావళి చేత ఆమోదింపబడిన ఆధ్యాత్మిక,ఆరోగ్య,వ్యాయామ ప్రక్రియ యోగాను అనుసరించడమే నేటి అస్తవ్యస్థ అనారోగ్య ప్రపంచానికి ఏకైక విరుగుడని అవగాహన సంస్థ ఆరోగ్యసభలో ప్రముఖ యోగాచార్యుడు ప్రొఫెసర్ గుంటపల్లి సాంబశివరావు మాట్లాడుతూ అన్నారు.గురువారం అవగాహన సంస్థ కార్యాలయంలో యోగాతో ఆరోగ్యం,ఆనందం అన్న అంశంపై సభ జరిగింది.సభలో ప్రొఫెసర్ గుంటుపల్లి సాంబశివరావు మాట్లాడుతూ శారీరక,మానసిక దృఢత్వానికి పటిష్టమైన ఆరోగ్య ప్రక్రియ యోగా అని భక్తి,కర్మ,రాజయోగాలతో పాటు అనేక యోగా ప్రక్రియలు రోగాలను నయం చేయడంతో పాటు మానసిక వికాసానికి,ప్రశాంత జీవన విధానానికి ఎంతగానో ఉపకరిస్తాయన్నారు.ప్రముఖ యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్ మాట్లాడుతూ జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని అందరూ ఘనంగా జరుపుకునేలా ఈనెల యోగాపై ప్రచారం నిర్వహించడానికి అందరూ సిద్దపడాలన్నారు.

# ప్రసన్నాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

**అమరావతి, మే 22 ప్రభాతవార్త :** పవిత్ర పుణ్యక్షేత్రమైన అమరావతి తీరాన వేంచేసియున్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో హనుమత్‌జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. తెల్లవారుజాము నుండే భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ధర్మకర్త దీక్షితులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# నేడు స్పెషల్ ప్రిఫరెన్షియల్ కేటగిరి ఉపాధ్యాయులకు జిజిహెచ్‌లో వైద్య శిబిరం

**గుంటూరు విద్య,మే 22,ప్రభాతవార్త :** పాఠశాల విద్యాశాఖ మరియు కలెక్టర్ ఆదేశాల మేర ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ప్రిఫెరెన్షియల్,స్పెషల్ కేటగిరి ఉపాధ్యాయులకు గుంటూరు జిజిహెచ్‌లో 23.05.2025ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి,సి.వి.రేణుక తెలియజేశారు.ఈ ప్రత్యేక శిబిరానికి గత నెలలో 24 నుంచి 26వ తేది వరకు ఏర్పాటు చేసిన శిబిరం,తర్వాత వివిధ రకాల వ్యాధులకు అనగా ఓపెన్ హార్ట్ సర్జరీ,కిడ్ని ట్రాన్స్‌ప్లాంటేషన్,ఎముకల క్షయవ్యాధి,న్యూరో సర్జరీ,క్యాన్సర్ తదితర వ్యాధులకు గురైనవారు మరియు ప్రస్తుతం హేతుబద్దీకరణకు గురైన వారు మాత్రమే అర్హులని తెలియజేశారు.గత నెలలో జరిగిన క్యాంపులో పాల్గొని సర్టిఫికేట్ పొందినవారు ఈ క్యాంపులో పాల్గొనడానికి అనర్హులు,అలా పాల్గొనిన యెడల వారిపై శాఖాపరమైన చర్యలుంటాయన్నారు.కాబట్టి ఉమ్మడి గుంటూరు జిల్లాలోని అర్హత గల ఉపాధ్యాయులు 23.05.2025 ఏర్పాటు చేయనున్న ప్రత్యేక వైద్య శిబిరానికి రెండు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు,ప్రభుత్వ ఉద్యోగ గుర్తింపు కార్డు తీసుకొని ఉదయం 9గంటలకు హాజరు కావలసిందిగా,ఈ విషయంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని అందరూ ఉప విద్యాశాఖాధికారులు,మండల విద్యాశాఖాధికారులు,ప్రధానోపాధ్యాయులు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సి.వి.రేణుక తెలిపారు.


కెనరా బ్యాంక్ Canara Bank

గుంటూరు మెయిన్ బ్రాంచ్
హిందూ హైస్కూల్ క్యాంపస్ మెయిన్‌రోడ్,
గుంటూరు-522003, ☎ 0863-2221751

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
ఋణగ్రహీత(లు): (1) మెస్సర్స్. దేవి టొబాకో ఎక్స్‌పోర్ట్స్, డోర్ నెం. 4-19-94/1, వికాస్ నగర్, 6వ లేను, గుంటూరు-522007, ఆంధ్రప్రదేశ్. (2) శ్రీ. నరేష్ అమిరినేని (మేనేజింగ్ పార్ట్నర్), తండ్రి: చెంచయ్య, డోర్ నెం. 16-9-481, ఫ్లాట్ నెం. 504, లక్ష్మి నివాసం, వికాస్ నగర్, 10వ లైను, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్. (3) శ్రీమతి. అమిరినేని లక్ష్మి ప్రియాంక (పార్ట్నర్), తండ్రి: మిట్టపల్లి రమేష్ బాబు, డోర్ నెం. 16-9-481, ఫ్లాట్ నెం. 504, లక్ష్మి నివాసం, వికాస్ నగర్, 10వ లైను, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్.
హామీదారు/తనఖాదారు/చట్టబద్ధమైన వారసులు: (1) శ్రీ. నరేష్ అమిరినేని (హామీదారు), తండ్రి: చెంచయ్య, డోర్ నెం. 16-9-481, ఫ్లాట్ నెం. 504, లక్ష్మి నివాసం, వికాస్ నగర్, 10వ లైను, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్. (2) శ్రీమతి. అమిరినేని లక్ష్మి ప్రియాంక (హామీదారు & తనఖాదారు), తండ్రి: మిట్టపల్లి రమేష్ బాబు, డోర్ నెం. 16-9-481, ఫ్లాట్ నెం. 504, లక్ష్మి నివాసం, వికాస్ నగర్, 10వ లైను, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్. (3) శ్రీ. మిట్టపల్లి రమేష్ బాబు (హామీదారు & తనఖాదారు), తండ్రి: పాండురంగా రావు, డోర్ నెం. 4-19-94/1, వికాస్ నగర్, 6వ లైను, గుంటూరు-522007, ఆంధ్రప్రదేశ్. (4) మిట్టపల్లి లక్ష్మి సుస్మిత (తనఖాదారు), తండ్రి: శ్రీ మిట్టపల్లి రమేష్ బాబు, డోర్ నెం. 4-19-94/1, వికాస్ నగర్, 6వ లైను, గుంటూరు-522007, ఆంధ్రప్రదేశ్.
డియర్ సర్/మేడమ్,
విషయం: సర్ఫేసి చట్టం, 2002 లోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కును అమలు చేయడం కోసం నోటీసు.
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన ప్రతిపాదనకు అనుగుణంగా అమ్మకపు నోటీసు ప్రచురణ తేదికి ముందుగా, సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవడానికి తనఖాదారునికి 30 రోజుల ప్రత్యేక నోటీసు జారీచేయబడుచున్నది.
లోను అకౌంట్ ఋణగ్రహీత మెస్సర్స్. దేవి టొబాకో ఎక్స్‌పోర్ట్స్, తనఖాదారులు మరియు హామీదారులు (పైన పేర్కొన్న పేర్లు) వారిని బకాయి రూ. 15,01,30,107 (అక్షరాల పదిహేను కోట్ల ఒక లక్షా ముప్పై వేల నూట ఏడు రూపాయలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్, గుంటూరు మెయిన్-1 బ్రాంచ్ అధీకృత అధికారి 13.12.2024 తేదిన డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.
పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 19.02.2025న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక / భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును సాక్షి (తెలుగు) & ది హిందూ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.20.02.2025న ప్రచురించడమైనది.
ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు డిమాండ్ నోటీసు తేది. 13.12.2024 నాటికి బకాయి రూ.15,01,30,107/- (అక్షరాల పదిహేను కోట్ల ఒక్క లక్షా ముప్పై వేల నూట ఏడు రూపాయలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.
(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటి.
దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.
చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.
తేది: 21.05.2025, ప్రదేశం: గుంటూరు | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


# ఏర్పాట్లను పరిశీలించిన పల్నాడుజిల్లా కలెక్టర్,ఎస్పీ

**నరసరావుపేట, మే 22 ప్రభాతవార్త :** జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్పీ కె.శ్రీనివాసరావులు గురువారం పరిశీలించారు. కలెక్టర్ బంగ్లా నుండి పల్నాడు బస్టాండ్ వరకు ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు జూన్ 21న ప్రత్యేక శిక్షణ ఉంటుందన్నారు. యోగా నిర్వహించే సమయంలో వాహనాల రాకపోకలకు సంబంధించి ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్పీ కె.శ్రీనివాసరావులు తెలియజేశారు. యోగాలో పాల్గొనే వారికి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలను తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో వారి వెంట జాయింట్



కలెక్టర్ సూరజ్‌గనోరే, ఆర్డీవో మధులత, కమిషనర్ జశ్వంత్‌రావు, తహాశీల్దార్ వేణుగోపాల్‌రావు పాల్గొన్నారు.

# ఏటుకూరులో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు


**గుంటూరు,మే22,ప్రభాతవార్త :** గుంటూరు రూరల్ పరిధి లోని ఏటుకూరులో శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు ఈ రోజు చాలా వైభోగంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి తులసి సంస్థల అధినేత తులసి రావచంద్ర ప్రభు కుటుంబ సమేతంగా హాజరై విశేష ద్రవ్యాలతో శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులందరూ "జై శ్రీరామ్ జై హనుమాన్" అంటూ భక్తి



పారవశ్యంలో మునిగిపోయారు . స్వామి వారికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉగ్గిరాల సీతారామయ్య ఆధ్వర్యంలో మేళ తాలాలతో , కోలాటం మాస్టర్ నాగం రేణుకాదేవి అండ్ టీం కోలాటం, నృత్యాలతో ఉత్సవాలు జరిపారు. కర్రసాము గురువులు జిడుగు సుబ్బారావు, వర్మ, వెంకట్ ల ఆధ్వర్యంలో 60 మంది కర్రసాము కళాకారులతో అదరహో అని అనిపించేలా కర్రసాము విన్యాసాలు చేసారు .ఈ ప్రదర్శనలు వీక్షకులకు కనుల విందు చేసాయి. స్వామి వారి సన్నిధిలో పదిహేను వేల(15000) మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని తులసి రామచంద్ర ప్రభు ప్రారంభించారు. కర్రసాము ప్రదర్శన అనంతరం బహుమతి ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమం గురించి



గత నెల రోజుల క్రితం నుంచి స్థానిక కార్పొరేటర్ దాసరి లక్ష్మీ దుర్గ , వాసు గార్ల ఆధ్వర్యంలో కర్రసాము, కోలాటాల బృందాలు కు కావలసిన ఏర్పాట్లు చేసారు.గత 18 సంవత్సరాలుగా ఈ హనుమాన్ జయంతి వేడుకలకు సహకరిస్తున్న తులసి రామచంద్ర ప్రభుని కమిటీ వారు శాలువాతో సత్కరించారు.

# గుంటూరు నగరాన్ని క్లీన్, గ్రీన్ నగరంగా తీర్చిదిద్దుకుందాం : నగర మేయర్

**గుంటూరు కార్పొరేషన్,మే22,ప్రభాతవార్త :** వార్డు వారీగా సమగ్ర పారిశుధ్య పనులను మెగా క్లీన్ ద్వారా చేపట్టి నగరాన్ని క్లీన్, గ్రీన్ నగరంగా తీర్చిదిద్దుకుందామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. గురువారం స్థానిక 9,10వ వార్డ్ ల్లోని సుద్దపల్లి డొంక, యాదవుల బజార్, అలీ నగర్, బాలాజీ నగర్ తదితర ప్రాంతాల్లో నగర కమిషనర్ పులి శ్రీనివాసులు,తూర్పు నియోజకవర్గ ఎంఎల్ఏ మొహమ్మద్ నసీర్ అహ్మద్ తో కలిసి పర్యటించి మెగా క్లీన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగరంలో ప్రతి వార్డ్ స్వచ్ఛ వార్డ్ గా తీర్చి దిద్దుకోవడానికే మెగా క్లీన్ కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రధానంగా శివారు ప్రాంతాల్లో పారిశుధ్యం, డ్రైనేజి, రోడ్లు వంటి మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. వారంలో 2 వార్డ్ లను ఎంపిక చేసుకొని మెగా క్లీన్ చేయడం జరుగుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే కోరిన విధంగా మణి హోటల్ సెంటర్ నుండి బాలాజీ నగర్ రోడ్ ని మాస్టర్ ప్లాన్ మేరకు 60 అడుగులకు విస్తరణ చేయడానికి చర్యలు తీసుకోవాలని



అధికారులకుతెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ, కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, మేయర్, ఎమ్మెల్యేల సూచనల మేరకు నగరంలో ఒక్కో వార్డ్ ని ప్రత్యేకంగా మోడల్ వార్డ్ గా చేపట్టడానికి ప్రత్యేక కార్యాచరణ సిద్దం చేశామన్నారు. వార్డ్ లో సాధారణంగా విధులు నిర్వహించే కార్మికులతో పాటు అదనంగా 225 మంది కార్మికులతో ప్రతి వీధిని, డ్రైన్ల ను శుభ్రం చేయడం, అనధికార హోర్డింగ్స్, బోర్డ్లు ఉంటే తొలగించడం జరుగు తుంద న్నారు. పాత గుంటూరు ప్రాంతంలో నూతన డ్రైన్లు, రోడ్ల ఏర్పాటుకు, డ్రైన్ల ఆక్రమణల తొలగింపు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగర ప్రజలు కూడా డ్రైన్లపై ర్యాంప్ లు, స్టెప్స్ నిర్మాణం చేసి మురుగుపారుదలకు అడ్డంకులు కల్గిస్తున్నారని, వాటిని వారే స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, లేకుంటే జిఎంసి సిబ్బందే తొలగిస్తారని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గంలో ప్రజలకు మెరుగైన పారిశుధ్యాన్ని అందించడానికి కృషి చేస్తున్నామన్నారు. వార్డ్ల వారీగా పేరుకు పోయిన చెత్త కుప్పలను తొలగించడం, మౌలిక వసతుల కల్పనను ఈ ప్రత్యేక డ్రైవ్ లో చేపడతామన్నారు. క్షేత్ర స్థాయిలో కొందరు కార్యదర్శులు, సిబ్బంది విధుల్లో నిర్లిప్తంగా ఉంటున్నారని, అటువంటి వారు పని తీరు మార్చుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఈ నాగ మల్లేశ్వర రావు, సిఎంఒహెచ్ డాక్టర్ అమృతం, సిటి ప్లానర్ రాంబాబు, ఈఈ సుందరరామిరెడ్డి, కార్పొరేటర్లు యల్లావుల అశోక్, ఈరంటి వరప్రసాద్, షేక్ మీరావలి, సంకూరి శ్రీనివాసరావు, సచివాలయ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## భార్యను చంపిన కేసులో భర్తకు జీవితఖైదు

**నరసరావుపేట (క్రైం), మే22, (ప్రభాతవార్త) :** అనుమానంతో భార్యను చంపిన కేసులో భర్తకు నేరం రుజువు కావడంతో జీవితఖైదును స్థానిక 13వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి సత్యశ్రీ విధించారు. ఏపీపీ దేశిరెడ్డి మల్లారెడ్డి వివరాలు తెలిపారు. 2023 ఏప్రిల్ 9వతేదీన బొగ్గవరపు మేరీ పిడుగురాళ్ళలోని పుట్టింట్లో ఉండగా ఆమె భర్త నాగాంజనేయులు ఎవరూ లేని సమయం చూసి వేడి నూనెను ఆమెపై పోశారు. తీవ్ర గాయాలతో గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ మేరీ మృతిచెందింది. ఈపూరు ఎస్.ఐ. వెంకట్రావు, రూరల్ సి.ఐ. సుధాకరరావులు చార్జిషీటు దాఖలు చేశారు. డీఎస్పీ కె.నాగేశ్వరరావు పర్యవేక్షణలో ప్రస్తుత వినుకొండ రూరల్ సి.ఐ. ప్రభాకర్, ఈపూరు ఎస్.ఐ. ఉమామహేశ్వరరావులు సాక్షులను గురువారం కోర్టులో ప్రవేశపెట్టారు. విచారించి న్యాయమూర్తి జీవితఖైదుతో పాటు రూ.10 వేలు జరిమానా విధించారు.

## ముందస్తు పన్ను వసూళ్లలో ప్రతిభ చూపిన వారికి అవార్డులు

**నరసరావుపేట, మే22 ప్రభాతవార్త :** పురపాలక సంఘ పరిధిలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను వసూళ్ళకు సంబంధించి అడ్వాన్స్ ట్యాక్స్



వసూళ్ళలో ప్రతిభ చూపిన సచివాలయ సిబ్బందికి కమిషనర్ జశ్వంత్‌రావు ప్రతిభా అవార్డులను అందజేశారు. సచివాలయ కార్యదర్శులు షేక్.కరిముల్లా, భూలక్ష్మి, వీరాంజనేయులు, శాంతి, రమేష్ తదితరులను అభినందించి అవార్డులను అందించారు. అదే విధంగా పట్టణ పరిధిలో డోర్ టూ డోర్ సర్వే నిర్వహించి రెసిడెన్షియల్, కమర్షియల్ విభాగాలకు సంబంధించి ఆస్తి పన్ను డిమాండ్ పెంపుదల 15వతేదీ లోపు పూర్తి చేయాలన్నారు. ప్రత్యేకంగా ఇందు కోసం టీములు ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ జశ్వంత్‌రావు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ కె.కనకారావు, టౌన్ ప్లానింగ్ అధికారి సాంబయ్య, ఆర్వో శ్రీనివాసరావు, ఆర్.ఐ. జహంగీర్ పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ హనుమజ్జయంతి వేడుకలు

### శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానంలో నిర్వహించిన సుదర్శన హోమం

**యడ్లపాడు, మే 22, ప్రభాతవార్త :** శ్రీ హనుమజ్జయంతి వేడుకలు మండలంలో ఘనంగా గురువారం నిర్వహించారు. మండల పరిధిలోని



బోయపాలెం గ్రామంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానంలో ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి వడమాల అలంకారం నిర్వహించారు. అనంతరం స్వామివారి ప్రాంగణంలో సుదర్శన హోమము ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలలో దంపతులు పాల్గొన్నారు. 8రకాల ప్రసాదాలను స్వామివారికి సమర్పించి భక్తులకు అందజేసారు. స్వామివారికి 1100మామిడి పండ్ల సహస్రనామ పూజ నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా యడ్లపాడు గ్రామంలోని శ్రీ రణవీరాంజనేయ స్వామివారి దేవస్థానంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, ఆకుపూజ నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకొని





తీర్థప్రసాదాలను స్వీకరించారు. అదేవిధంగా మండల పరిధిలోని అన్ని గ్రామాలలో శ్రీ హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నరసరావుపేట, మే 22 ప్రభాతవార్త :** హనుమత్ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు గురువారం పాల్గొన్నారు. నియోజకవర్గంలోని రామిరెడ్డిపేట, సాయిబాబా దేవాలయంలోనూ, పాలపాడు రోడ్డులోనూ, బరంపేటలోనూ, వినుకొండ రోడ్డులోనూ, స్టేషన్‌రోడ్డులోనూ, పలు గ్రామాలలోని ఆంజనేయస్వామి,



వీరాంజనేయస్వామి, అభయాంజనేయస్వామి దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులను అందుకున్నారు. ఆయా ఆలయాల్లో హనుమత్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుకు ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారి ఆశీస్సులతో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆకాంక్షించారు.

## భక్తాంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

**సత్తెనపల్లి, మే 22 ప్రభాతవార్త :** మహారాష్ట్ర వీధిలో కొలువైయున్న శ్రీ భక్తాంజనేయస్వామి దేవస్థానంలో గురువారం హనుమత్ జయంతిని ఘనంగా నిర్వహించారు. సామూహిక సింధూరార్చన జరిగింది. 516 మామిడి పండ్లతో విశేష అర్చన నిర్వహించారు. హనుమాన్ ఛాలీసా పారాయణం, భక్త సంగీత కార్యక్రమం జరిగింది.



కార్యక్రమంలో అర్చకులు విజయ నరసింహాచార్యులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ఘనంగా ప్రసన్నాంజనేయస్వామి జయంతి

**పిడుగురాళ్ల, మే 22, ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీగోవిందమాంబ సమేత మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో వేంచేసియున్న శ్రీరామపాద



సేవా దురంధరుడు, నవ వ్యాకరణ శాస్త్ర కోవిదుడు శ్రీప్రసన్నాంజనేయస్వామి జయంతి యజ్ఞ మహోత్సవం గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేదపండితులు కొమ్మూర్తి విశ్వపాచార్యుల ఆధ్వర్యాన వేధోక్తంగా ఉదయం 5 గంటల నుంచి స్వామి వారి సుప్రబాత సేవతో మొదలై స్వామి వారికి పంచామృత అభిషేకాలు, విశేష అలంకరణలు, మహిళా మండలి భక్త సమాజ వారిచే 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం, మహా ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిపారు. దేవస్థాన అధ్యక్షుడు గుండా నారాయణరావు, వడ్డవల్లి రమేష్, నెమలికొండ శ్రీనివాసాచారి, దార్ల ఆంజనేయ చారి ఆధ్వర్యాన జరుగుతున్న హనుమజ్జయంతి ఉత్సవాలలో యువ నేత యరపతినేని నిఖిల్ పాల్గొన్నారు. గొంట్ల శ్రీనివాసరావు, సుతారు మల్లేశ్వరరావు, మిరియాల వీరబ్రహ్మాచారి, మల్లెం నరసయ్యచారి ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## లేమల్లె గ్రామంలో ఎమ్మెల్యే ప్రవీణ్ ప్రత్యేక పూజలు

**అమరావతి, మే 22 ప్రభాతవార్త :** మండలంలోని లేమల్లె గ్రామంలో హనుమత్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. హనుమత్



ఛాలీసా పారాయణంను భక్తులు చదివారు. ప్రత్యేక పూజలకు హాజరైన భక్తులకు ఆలయ కమిటీ తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## మహంకాళి అమ్మవారి ఆలయ నిర్మాణ పనులు పరిశీలన

**నరసరావుపేట, మే 22 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ నిర్మాణ పనులను గురువారం తహశీల్దార్ వేణుగోపాల్ పరిశీలించారు. ఆలయ కార్య



నిర్వహణాధికారి నలబోతు మాధవిదేవి తహశీల్దార్‌కు నిర్మాణ పనుల వివరాలను తెలియజేశారు. ఎంతో మహిమ కలిగిన అమ్మవారి ఆలయ నిర్మాణ పనుల్లో వేగవంతం చేయాలని తహశీల్దార్ సూచించారు. అదే విధంగా నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సూచనలు చేశారు. ఆలయ నిర్మాణంలో వినియోగిస్తున్న రాతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# రైతన్నలకు అండగా ప్రకృతి సేద్యం

**యడ్లపాడు, మే 22, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొత్తపాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయం సాగు అవుతున్న పంటలను జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె అమల కుమారి గురువారం గ్రామానికి చెందిన తిరుపతిరావు, నాగేశ్వరరావు పొలాలను క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు.



ఈ సందర్భంగా అమె వివరిస్తూ రైతులు నవధాన్యాలు సాగు చేయటం వలన భూమి సారవంతం అవుతుందని, నవధాన్యాల సాగు నేలతల్లి బాగు అనే పేరుతో ప్రభుత్వం ప్రకృతి వ్యసాయాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. బహుళ పంటలు సాగుకు, భూసారాన్ని పెంచటం, ప్రజలకు అరోగ్యకరమైన ఉత్పత్తులను అందించడం ప్రకృతి వ్యవసాయ ఉద్దేశమన్నారు. ప్రధాన పంట వేసుకోవడానికి ముందుగా పొలంలో ప్రస్తుతం పడుతున్న వర్షాలను సద్వినియోగం చేసుకొని పిఎండిఎస్ అనగా ఫ్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ 30 రకాల విత్తనాలు పొల్లాల్లో వేసుకోవాలన్నారు. ఖరీఫ్ సాగుకు 40రోజుల ముందుగా పంట సాగు కోసం 20 నుంచి 30 రకాల పప్పుధాన్యాలు, నూనె జాతులు, చిరు తృణధాన్యాలు, అకుకూరలు, మొదలగు విభిన్న రకాల విత్తనాలతో కూడిన 20కిలోల బరువు గల కిట్లను రైతులు తమ పొలాల్లో వేసుకోవాలి అని తెలిపారు. పీఎండిఎస్ కిట్లు రైతు సేవాకేంద్రాలలో వీఐలు విహెచ్ఎల్ ద్వారా పొందవచ్చునన్నారు. ఈ విధంగా రుతుపవనాలకు ముందుగానే 30రకాల విత్తనాలు వేసుకోవడం వల్ల కలిగే లాభాలు వివరించారు. జీవ వైవిధ్యం పెరుగుతుందని, నేలలో సేంద్రియ రకాల పంటల వేర్లు భూమిలో వివిధ రకాల సూక్షజీవులకు అశ్రయం ఇచ్చుట తద్వారా ప్రధాన పంటకు కావలసిన అన్ని రకాల పోషకాలు అందుతాయని, ప్రధాన పంటకు అన్నిరకాల చీడ పీడలు తెగుళ్ళను తట్టుకునే సామర్థ్యం పెరుగుతుందని, నేల గట్లబారి వాన పాములు వృద్ది చెందుతాయని, నేలలో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని, పీఎండిఎస్ వేసుకోవడం ద్వారా పశుగ్రాసంగా కూడా ఉపయోగించుకోవచ్చునన్నారు. 365రోజులు భూమి పచ్చగా ఉంటుందన్నారు. మొదలగు అన్ని రకాల ఉపయోగ భూమికి అందించుట జరుగుతుందన్నారు.

# వర్షాకాలం విద్యుత్తు ప్రమాదానికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : ఏఈ

**యడ్లపాడు, మే 22, ప్రభాతవార్త :** వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రతి ఒక్కరూ తెల్సుకోవాలని యడ్లపాడు విద్యుత్ శాఖ ఏఈ బి జెర్సీ జయకర్ తెలిపారు. అయన వివరిస్తూ తడిసిన కరెంట్ స్థంబాలను ముట్టుకోరాదని, విద్యుత్ లైన్‌కు తగులుచున్న చెట్లను ముట్టుకోరాదని, విద్యుత్ లైన్ కు చెట్టు కొమ్మలు తగిలితే సంబంధిత అధికారికి తెలియజేయాలని, పార్కులలో గాని స్టేడియంలో గాని విద్యుత్ స్తంభాలు ముట్టుకోరాదని, ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డులను తడి చేతులతో తాకరాదని, బయట పెట్టిన లైట్లు నీటితో తడవకుండా చూసుకోవాలని, కరెంటుకు సంబంధించిన వస్తువులు తడి చేతులతో ముట్టుకోరాదని, చిన్న పిల్లలను కరెంటు వస్తువుల వద్దకు రాకుండా చూసుకోవాలని, ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేయకూడదని, గాలి, దుమారం, వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోరాదని, ఇంట్లో ఉన్న వాటర్ హీటర్ యొక్క స్విచ్ అఫ్ చేసి ప్లగ్ తీసిన తర్వాతనే నీళ్లు పెట్టిన వస్తువును ముట్టుకోవాలని, ఉరుములు, మెరుపులతో వర్షం పడేటప్పుడు డిష్ కనెక్షన్ తీసివేయవలెనని, వర్షం పడుచున్నప్పుడు టీవీ, ఫ్రిజ్, వాటర్ మోటార్స్ మరియు కంప్యూటర్స్ యొక్క స్విచ్‌లను అఫ్ చేయవలెనని, లేనిచో వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంటుందన్నారు. కరెంటు లైన్ క్రింద సెల్ ఫోన్ మాట్లాడకూడదని, ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైన డ్యామేజ్ అయినచో సంబంధిత అధికారి దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రతి కరెంటు వస్తువుకు ఎర్త్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. కావున ప్రతి ఒక్క వినియోగ దారులు ఈ విషయాలను గుర్తించుకోవాలన్నారు.

# వాడవాడలా ఘనంగా హనుమత్ జయంతి వేడుకలు

**పెదనందిపాడు, మే.22, ప్రభాతవార:** పెదనందిపాడు మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం హనుమత్ జయంతి సందర్భంగా



వివిధ పేర్లతో ఉన్న ఆంజనేయ స్వామి వార్లకు. విశేష పంచామృత స్నాపనా కార్య క్రమాలు. అలంకారం అష్టోత్తర సహస్రనామ పూజా కార్యక్రమాలు. హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాలు. దివ్య మంత్రపుష్పం ప్రసాద వినియోగం మొదలగు కార్యక్రమాలు అత్యంత వైభవముగా నిర్వహించారు. పెదనందిపాడు లోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలోని శ్రీ వీరాంజనేయ స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు వేదాంతం సత్యనారాయణ. వేదాంతం వెంకట్ హనుమంతచార్యులు. అష్టావధాని నారాయణం బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలోనూ. శ్రీ కోదండ రామాలయంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు వేదాంతం మారుతి శేష సాయి శర్మ ఆధ్వర్యంలోనూ. శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ సోమేశ్వర స్వామి వారి దేవస్థానం లోని శ్రీ అభయాంజనేయ స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు. వడ్లమూడి చంద్రశేఖర్ శర్మ ఆధ్వర్యంలోనూ. నాగులపాడు లోని శ్రీ శృంగేరి శారదా పీఠ పాలిత స్వయంభు శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి దేవాలయం లోని పంచముఖ ఆంజనేయ స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు జొన్నలగడ్డ ఉదయ్ కుమార్ శర్మ ఆధ్వర్యంలోనూ. ఆయా దేవాలయాల పాలకమండలి సభ్యులు. భజన భక్త సమాజాల సహకారంతో హనుమత్ జయంతి పూజ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమాల్లో పలువురు దంపతులు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నవీన్‌కు నివాళులర్పించిన నిఖిల్

**గురజాల, మే 22, ప్రభాతవార్త:** ఇటీవల సైప్రస్ దేశంలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన గురజాల వాసి నల్లా నవీన్ మృత దేహాన్ని బుధవారం రాత్రి స్వగ్రామానికి తీసుకొచ్చారు. విషయం తెలుసుకున్న గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తనయుడు, యువనేత నిఖిల్ గురువారం పట్టణంలోని నవీన్ గృహానికి చేరుకొని భౌతికకాయం వద్ద నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.



# ఘనంగా ముగిసిన నందమూరి కళాపరిషత్ నాటకోత్సవాలు

**వినుకొండ,మే22,ప్రభాతవార్త:** నందమూరి తారక రామారావు కళాపరిషత్ ఆధ్వర్యంలో పట్టణంలోని జూనియర్ కాలేజి మైదానంలో ఏర్పాటు చేసిన నాటకోత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. మూడు రోజులు పాటు సాగిన ఈ నాటకోత్సవాలు ప్రజలను విశేషంగా అలరించాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న చీఫ్‌విప్,



ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు సతీమణి లీలావతి కళాకారులకు నగదు ప్రోత్సహక బహుమతులు అందజేశారు. భార్య-భర్తల మధ్య ఉండాల్సిన అనుబంధాన్ని తెలియజేస్తూ ప్రదర్శించిన స్వేచ్ఛ నాటికతోపాటు దేవరాగం,దొందు దొందే వంటి నాటికలు ప్రేక్షకులను ఎంతగానో మెప్పించాయి. నాటిక ప్రదర్శనలకు సహాయ సహకారాలు అందించిన పలువురిని నిర్వాహక బృందం ముత్తినేని గిరిబాబు, న్యాయవాది రామకోటేశ్వరరావు, బొల్లా వెంకటకోటయ్యలు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి, సన్మానించారు. కాగా నాటిక ప్రదర్శనలు చూసేందుకు విచ్చేసిన మహిళలకు 32వ వార్డు కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి చీరలు పంపిణీ చేశారు. అలాగే కళాకారులకు పెనుగొండ శ్రీనివాసరావు, గంగినేని రాఘవరావు, వాసిరెడ్డి లింగమూర్తి చేతుల మీదుగా పురస్కారాలు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో లగడపాటి వెంకట్రావు, లాయర్ కోటేశ్వరరావు, మంద మరియబాబు, లాయర్ సైదారావు, కౌన్సిలర్ షకీలా, పి.వి సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా హనుమత్ జయంతి వేడుకలు

### -పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట, మే 22 ప్రభాతవార్త :** పట్టణ, పరిసర గ్రామాల్లో హనుమత్ జయంతి వేడుకలను గురువారం వైభవంగా నిర్వహించారు. వినుకొండ రోడ్డు, రామిరెడ్డి పేట, రెడ్డినగర్, పాలపాడు రోడ్డు, ఇతర ప్రాంతాలలోని ఆంజనేయస్వామి దేవాలయాలలో నిర్వహించిన ప్రత్యేక వేడుకలకు మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు



ఆయా కార్యక్రమాలలో పాల్గొని పూజలు నిర్వహించారు. స్వామివారికి అర్చకులు ఆకు పూజలను నిర్వహించారు. అలాగే ప్రత్యేక అలంకరణలో ఉన్న స్వామివారిని గోపిరెడ్డి దర్శించుకున్నారు. హనుమత్ జయంతి వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. అదే విధంగా నియోజకవర్గ ప్రజలు స్వామివారి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## ఇంటెల్ సంస్థలతో ఎన్ఇసి అవగాహన ఒప్పందం

**నరసరావుపేట, మే 22 ప్రభాతవార్త :** ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ ఇంటెల్‌తో నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. వివరాలను కళాశాల కార్యదర్శి మిట్టపల్లి రమేష్, కళాశాల వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తిలు తెలియజేశారు. రాష్ట్రంలోనే ప్రథమంగా ఇంటెల్ సంస్థతో



ఎన్ఈసి సంస్థ అవగాహన ఒప్పందాన్ని కుదుర్చు కోవడం జరిగిందన్నారు. ఈ ఒప్పందంతో విద్యార్థు లకు ప్రాజెక్ట్‌లు, ఇంటర్న్‌షిప్, శిక్షణా కార్యక్ర మాలు, ఫ్యాకల్టీ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్‌లు జరుగ ఎతాయన్నారు. విద్యార్థులకు కళాశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను సద్వి నియోగం చేసుకోవాలని వారు సూచించారు.

## జూన్ 2నుండి కుట్టు శిక్షణ తరగతులు

**పెదనందిపాడు మే 22 (ప్రభాతవార్త) :** ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) వారి సహకారం తో. తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ 4 వ బ్యాచ్ ని జూన్ 2 వ తేదీ ఉదయం 10 గం.లకు పెదనందిపాడు తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రం లో మాజీ శాసన మండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు ప్రారంభిస్తారని తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రం కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు తెలిపారు.



శిక్షణ కు హాజరు కావాలనుకునే వారు జూన్ 1 వ తేదీ లోపుగా వెయ్యి రూపాయలు ప్రవేశ రుసుము చెల్లించి పేరు నమోదు చేయించుకోవాలని రమేష్ బాబు తెలిపారు. మూడు నెలలు శిక్షణ ఇవ్వడం జరుగు తుందని, శిక్షణ అనంతరం సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ కాలంలో జిగ్ జాగ్ మిషన్ కూడా నేర్పడం జరుగుతుందన్నారు. లక్ష్మణరావు గారితో పాటు గుంటూరు జాషువా విజ్ఞాన కేంద్రం ట్రస్టు కన్వీనర్ పాశం రామారావు, స్తానిక ప్రముఖులు పాల్గొంటారని వారు తెలిపారు.

# అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల నమోదు

**నూజెండ్ల,మే22,ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్ల రైతు సేవా కేంద్రం నందు అన్నదాన సుఖీభవ-పీఎం కిసాన్ పథకంకు అర్హులైన రైతుల వివరాలు నమోదు చేయనున్నట్లు వ్యవసాయ విస్తరణ అధికారి ఎల్. ఎలీషా తెలిపారు ఇప్పటి వరకు 13175 మందిని అన్నదాత పోర్టల్‌లో నమోదు చేయడం జరిగిందన్నారు. ఇంకా నమోదు చేసుకొని రైతులు ఈ నెల 25వ తేదిలోపు వివరాలు నమోదు చేయించుకోవాలని తెలిపారు.



# ఘనంగా హనుమజ్జయంతి

**గురజాల, మే 22 ప్రభాతవార్త:** మండలంలోని దైద బిలంలో వేంచేసియున్న శ్రీఅమరలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో పులిపాడు గ్రామానికి చెందిన అభయాంజనేయస్వామి భక్తుడు వెంపటి రామకృష్ణ ప్రతిష్ట గావించిన అభయాంజనేయస్వామి వద్ద గురువారం హనుమజ్జయంతిని ఘనంగా



నిర్వహించారు. స్వామి వారిని వివిధ రకాల పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు జరిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకొని పూజల్లో పాల్గొన్నారు. భక్తులకు వెంపటి రామకృష్ణ ఆధ్వర్యాన మహా అన్నదానం నిర్వహించారు.

## సిపిఐ గ్రామశాఖ కార్యదర్శిగా వెంకటేశ్వర్లు

**పెదకూరపాడు, మే 22, ప్రభాతవార్త :** మండలంలోని 75 తాళ్ళూరు గ్రామశాఖ కార్యదర్శిగా ఎస్.వెంకటేశ్వర్లు ఎంపికయ్యారు. సీనియర్ సిపిఐ కార్యదర్శి చలపల్లి పానయ్య మాట్లాడుతూ 75 తాళ్ళూరు సిపిఐ మహాసభను నిర్వహించామన్నారు. ఈ



కార్యక్రమంలో సిపిఐ జెండాను ఆవిష్కరించి నియోజకవర్గ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు మాట్లాడారు. ఉద్యమాల పురిటిగడ్డలో సిపిఐ నిర్వహించే ప్రజా పోరాటాలలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ శాఖ కార్యదర్శి వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు రాజు, ఇస్రాయేలు, శ్రీనివాసరెడ్డి, వీరరాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవకాశం

**నరసరావుపేట టౌన్, మే 22 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రమైన నరసరావుపేట, సత్తెనపల్లి, పిడుగురాళ్ళలోని ఆర్టీసీ స్థలాలకు అద్దె ప్రాతిపదికన కేటాయించేందుకు టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు గురువారం తెలియజేశారు. 15 సంవత్సరాల పాటు చట్టపరమైన వ్యాపారం చేసుకొనుటకు నెల్లూరు జోనల్ కార్యాలయం ద్వారా టెండర్లు ఆహ్వానిస్తున్నామన్నారు. 23వతేదీన పల్నాడు జిల్లా ప్రజా రవాణా అధికారి ఛాంబర్‌లో పెట్టుబడిదారుల సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి మధు తెలిపారు. నరసరావుపేట, సత్తెనపల్లి, పిడుగురాళ్ళ స్థలాలకు సంబంధించి వివరాలను పారిశ్రామికవేత్తలకు వివరిస్తామన్నారు.

# మద్యం దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

**ఈపూరు,మే22,ప్రభాతవార్త:** మద్యం దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని లేనియెడల కఠిన చర్యలు తీసకోవడం జరుగుతుందని ఈపూరు ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ డి. వెంకటేశ్వర్లు హెచ్చరించారు. గురువారం రొంపిచర్ల మండలం, రొంపిచర్ల గ్రామంలోని నీలకంఠేశ్వర వైన్స్, త్రికోటేశ్వర వైన్స్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మద్యం ధరలు నిర్ధారించుకొనుటకు డెకాయ్ ఆపరేషన్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరమని పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావుతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## బావిలో దూకి వ్యక్తి ఆత్మహత్య



పెదకూరపాడు, మే 22 ప్రభాతవార్త : మండలంలోని రామాపురం గ్రామంలో పోస్ట్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న వావపాటి మస్తాన్‌సాదిక్ (28) రామాపురం వంట పొలంలోని బావిలో దూకి బలవన్మరణం చెందారు. గురువారం విధులకు వచ్చి బావి వద్ద బండి నిలిపి తన కాళ్ళకు ఉన్న చెప్పులు, సెల్‌ఫోన్ బావి గట్టు వద్ద పెట్టాడని, బావిలో దూకడం జరిగిందని స్థానికులు తెలిపారు. మేడికొండూరు గ్రామానికి చెందిన సాధిక్ లగడపాడు గ్రామానికి చెందిన యువతితో జూన్ 12న వివాహం నిశ్చయించారని మృతుని బంధువులు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదన్నారు. ఎస్.ఐ. అల్లురెడ్డి మృతదేహాన్ని వెలికితీసి పోస్ట్‌మార్టంకు తరలించారు.

## అంతర్జాతీయ యోగ మాసోత్సవాలు

**రాజుపాలెం, మే 22 ప్రభాతవార్త :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్నేషనల్ యోగ డే ను నెల 21 నుండి జూలై 21 వరకు యోగ డే నిర్వహించనున్నట్లు కేర్ ఇండియా నేషనల్ ప్లేయర్ కుమారి నాగాంజలి గురువారం తెలియజేశారు. కార్యక్రమానికి ప్రోగ్రాం ట్రైనర్ గా కుమారి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నెమలిపురి దుర్గేశ్వరరావు, ఎంపిడివో జి.వి.సత్యనారాయణ, పిపిఎఆర్డి వగదాల ముక్కంటి, సీనియర్ అసిస్టెంట్ జానీబాష, మండల పరిషత్ అధికారిని బసవకుమారి, ఏపిఎం శివకుమార్, ఏపీవో వెంకటేశ్వర్లు, పంచాయితీ కార్యదర్శి సురేష్, రవికుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్ పొత్తూరి శ్రీధర్‌రావు, ఎఎన్‌ఎంలు లక్ష్మితిరుపతమ్మ, కమల, హరిప్రసాద్, గోపాల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగా వలన కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. యోగా చేయడం వలన మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. అలాగే యోగా వలన మనస్సు ప్రశాంతతతో పాటు రోగాలు దరిచేరవన్నారు. ప్రతి ఒక్కరూ యోగాపై అవగాహన కలిగి ఉండాలని వక్తలు పిలుపునిచ్చారు.



# అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలి

**బాపట్ల,మే22,ప్రభాతవార్త:** అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. గురువారం, స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరం నుండి యోగాంధ్ర క్యాంపెయిన్ అంశం పై జిల్లా అధికారులతో మరియు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీడీవోలు,గ్రామస్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి 5 లక్షల మందితో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి భారత ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారని ఆయన తెలిపారు. మే 21 నుండి జూన్ 21 వరకు అనేక రకాలైన కార్యక్రమాలను నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక చుట్టిందని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి రాష్ట్రంలో రెండు కోట్ల మందిని రిజిస్ట్రేషన్ చేయించాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశించిందని అన్నారు. ఈ ప్రకారంగా బాపట్ల జిల్లాలో 8 లక్షల మందిని రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. ఒక్కో మండలంలో 30 వేల మందిని రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. ప్రతి సచివాలయం ఉద్యోగి 300 మందిని రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఈనెల 28వ తేదీలోపు పూర్తి చేయాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ప్రతి సచివాలయ ఉద్యోగి ఈ రిజిస్ట్రేషన్ ను ఇంటింటికి వెళ్లి వారికి నచ్చజెప్పి యోగా యొక్క ప్రయోజనాలను తెలిపి వారిచే రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. అదేవిధంగా యోగా టీచర్లను రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. రాష్ట్ర మొత్తం మీద 5 రోజుల కోర్సులో పాల్గొనే 10 లక్షల మందికి యోగా దినోత్సవ సర్టిఫికెట్లను అందజేస్తారని అన్నారు. ఈ 5 రోజుల కోర్సు కు ఒక్కో మండలం, ఒక్కో మున్సిపాలిటీ నుంచి 1326 మందిని ఎంపిక చేయాలన్నారు. జూన్ 21న రాష్ట్రస్థాయిలో విశాఖపట్నంలో జరిగే కార్యక్రమానికి దీటుగా బాపట్ల జిల్లాలో సూర్యలంక, రామాపురం బీచ్ లో 2500 నుంచి 5000 మందితో కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు జరుగుతుందని ఆయన అన్నారు. అదే రోజు ప్రతి మండలం, ప్రతి మున్సిపాలిటీ, ప్రతి గ్రామంలో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. గ్రామపంచాయతీలలో 300 నుంచి 500 మందితో, మండలాల్లో 5000 మందితో యోగా దినోత్సవం నిర్వహించాలన్నారు. జిల్లాలోని పీవీ పాలెం లో కేర్ యోగా మరియు స్వామిరాపత్రి కాలేజ్ ఉందని అందులో 200 మంది వరకు విద్యార్థులు ఉన్నారని వారిని యోగా నేర్చుందుకు, అక్కడ పనిచేసే టీచర్లను యోగా గురువులుగా రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 21వరకు ప్రతి రోజు ఒక జిల్లాలో ఒక థీమ్ తో స్టేట్ ఈవెంట్ యోగా సెషన్ ను నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. మే 31, జూన్ 6,13,19 తేదీలలో పర్యాటక ప్రాంతంలో యోగా కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్దేశించిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాలు నిర్వహించడానికి స్థలాన్ని నిర్దేశించాల్సిందిగా పర్యాయటక శాఖ అధికారిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జూన్ 8వ తేదీన 4 మున్సిపాలిటీలలో సీనియర్ సిటిజెన్ లతో, జూన్ 9వ తేదీన బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీలో ఇంజనీరింగ్ విద్యార్థులతో యోగా కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్దేశించిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను కలుపుకొని, ప్రతి కార్యక్రమంలో 500 మంది ప్రజలు పాల్గొనే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలని బాపట్ల, మున్సిపల్ కమిషనర్ ను ఆయన ఆదేశించారు.మే 26 నుండి మే 30 వ తేది వరకు ప్రతి గ్రామంలో వివిధ రకాల యోగా పోటీలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోటీల్లో ప్రజలు పాల్గొనేలా చూడాలన్నారు. జూన్ 2వ తేదీ నుండి 7 వ తేదీ వరకు మండల స్థాయిలో పోటీలు ఉంటాయన్నారు. జూన్ 9వ తేదీ నుండి 14 వ తేదీ వరకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహిస్తారన్నారు. ఇక్కడ ప్రతిభ కనబరిచిన వారికి జూన్ 16 నుండి 18 వ తేదీ వరకు రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున ప్రతి కేటగిరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పోటీల నిర్వహణ కొరకు గ్రామ, మండల,జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. యోగాంధ్ర కార్యక్రమాల నిర్వహించేందుకు నోడల్ అధికారిగా పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, కోఆర్డినేట్ అధికారులుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మరియు ఆయుష్ శాఖ అధికారిని నియమిస్తూ ఉత్తర్వులు తయారు చేయాలని కలెక్టరేట్ పరిపాలన విభాగ సూపరింటెండెంట్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం,పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, పిడి డ్వామా విజయలక్ష్మి, ఇతర జిల్లా అధికారులు వీక్షణ సమావేశం ద్వారా జిల్లా అధికారులు,ఎంపీడీవోలు,గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.




## పడకేసిన పారిశుద్ధ్యం

**సత్తెనపల్లి, మే 22 ప్రభాతవార్త :** పట్టణంలోని తాలూకా సెంటర్‌లో పారిశుద్ధ్యం సక్రమంగా లేదు. తాలూకా సెంటర్‌లో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మధ్యలో ఉన్న సిమెంట్ రోడ్డులో వర్షాలకు



మురుగుకాలువ పొంగి ప్రవహిస్తుంది. మురుగునీరు నిల్వ ఉండి రోడ్డువెంబడి దుర్వాసన వస్తుంది. అటుగా రాకపోకలు సాగించేవారు ముక్కు పోసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. దీనిపై మున్సిపల్ అధికారులు శ్రద్ధ వహించాలని ప్రలు కోరుతున్నారు.

## స్మశానవాటిక వాటిక పక్కన డంపింగ్‌యార్డుపై ఆగ్రహం

**సత్తెనపల్లి, మే 22 ప్రభాతవార్త :** పట్టణంలోని 12వ వార్డులో ఉన్న హిందూ స్మశానవాటిక పక్కన డంపింగ్‌యార్డు నిర్వహించడం పట్ల స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన గేటు వద్దనే వ్యర్థాలను పడవేసి డంపింగ్‌యార్డును తయారు చేస్తున్నారు. ఏ రోజు చెత్తను ఆ రోజు తొలగించడం లేదు. ప్రజలు కాలుష్యంతోఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే ఈ చెత్తాచెదారాన్ని తొలగించాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం



**అమరావతి, మే 22 ప్రభాతవార్త :** విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికిరణ్ గురువారం తెలియజేశారు. 23వతేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు విద్యుత్ సరఫరాలో కలుగుతున్న అంతరాయానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

## మేదర సంఘం ఆధ్వర్యంలో హనుమత్ జయంతి వేడుకలు

**సత్తెనపల్లి, మే 22 ప్రభాతవార్త :** మేదర సంఘం ఆధ్వర్యంలో హనుమత్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, ఆకు పూజలను అర్చకులు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ప్రత్యేక పూజలకు హాజరైన భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## నియోజకవర్గ వైకాపా మున్సిపల్ విభాగం అధ్యక్షునిగా మాగులూరి

నరసరావుపేట టౌన్, మే 22 ప్రభాతవార్త : నరసరావుపేట నియోజకవర్గం మున్సిపల్ విభాగం అధ్యక్షునిగా మాగులూరి రమణారెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని వారు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో అందరిని కలుపుకుపోవాలన్నారు. పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు శక్తివంచెన లేకుండా కృషి చేయాలన్నారు. మున్సిపల్ విభాగం అధ్యక్షునిగా నియమితులైన మాగులూరి రమణారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలను కేటాయించిన మాజీ సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

**వైకాపా కార్యకర్తకు మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి పరామర్శ...**

మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గురువారం పార్టీ కార్యకర్త కిషోర్‌ను పరామర్శించారు. స్థానిక 20వ వార్డు పరిధిలో నివాసం ఉంటున్న కిషోర్ అనారోగ్యంతో ఉన్నారనే సమాచారంతో ఆయనను పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు.

# ఈపూరు లంకలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**కొల్లూరు, మే 22 (ప్రభాతవార్త) :** మండల పరిధిలోని ఈపూరులంక గ్రామంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో హనుమాన్ చాలీసా 108సార్లు పారాయణం చేశారు. అలాగే భక్తులు భజనలు చేసి స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. అభయాంజనేయ స్వామి టెంపుల్ ప్రతిష్టించి ఐదు సంవత్సరాలు ప్రతి సంవత్సరం ఈపూరులంక గ్రామంలో అంగరంగ వైభోగంగా వేడుకలు నిర్వహిస్తున్నారు. భక్తుల కోరికలు నెరవేర్చే స్వామిగా ఇక్కడ కొలువై ఉన్నాడు. ఈపూరులంక గ్రామంతో చుట్టు ప్రక్క గ్రామాల వారు కూడా స్వామివారిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కొత్త పోస్ట్‌పెయిడ్ ప్లాన్లు ప్రారంభించిన టెలికం సంస్థ వి

**విజయవాడ, మే 22, ప్రభాతవార్త :** ఫ్యామిలి పోస్ట్‌పెయిడ్ ప్లాన్లలో కొత్త యాడ్ ఆన్ ఫీచర్‌ను తీసుకొచ్చినట్లు ప్రముఖ టెలికం ఆపరేటర్ వి సంస్త ప్రతినిధులు తెలిపారు. ఫ్యామిలీ ప్లాన్‌కు కుటుంబసభ్యులను జోడించడానికి అనుకూలంగా వుండే ఈ ప్లాన్‌లో ప్రతి సభ్యునికి 40జిబి హైస్పీడ్ నెలవారి డేటా అందిస్తామన్నారు

## వ్యాపార వాణిజ్య వర్గాలకు అండగా కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట,మే22,ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వంలో వాణిజ్య, వ్యాపార వర్గాల వారు ఎలాంటి ఆందోళన, భయం లేకుండా ప్రశాంతంగా తమ వ్యాపార కార్యకలాపాలు సాగించుకునే స్నేహపూర్వక సత్సంబంధాలు ఉన్నాయని, గతంలో మాదిరిగా వేదింపులు, దౌర్జన్యాలు, బెదిరింపులకు



స్థానం లేదని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు అన్నారు. గురువారం పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో జరిగిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గ సభ్యులు సభలో ముఖ్య అతిధిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారులు కష్టపడి పనిచేసుకోవడంతో పాటు,తమ సంపాదనలో కొంత భాగాన్ని ప్రజాసేవకు వెచ్చించాలని, వివిధ మార్గాలలో పదిమందికి సాయపడేలా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గతంలో నియోజకవర్గంలో వ్యాపారులను, ప్రజలను భయపెట్టిన వారు ఇప్పుడు కనిపించకుండా పోయారని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. పారిశ్రామిక అవసరాలకు తగిన మంచి రోడ్డు, రవాణా సౌకర్యం చిలకలూరిపేటకు ఉందని, భూమి,నీటి వసతులు మరో అనుకూలత ఉందని ప్రత్తిపాటి వ్యాపారులకు సూచించారు. ఇప్పటికే పేరు ప్రఖ్యాతులు అనుభవం గడించిన వ్యాపారులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు అండగా నిలిచి,వారిని ప్రోత్సహించాలని, తద్వారా ఉపాధి అవకాశాలతో పాటు రాష్ట్ర ఆదాయం పెరుగుతుందని ప్రత్తిపాటి తెలిపారు. వ్యాపార రంగాలలోకి అడుగుపెట్టాలనుకునే వారు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష,కార్యదర్శులుగా కొత్తమాసు శ్రీనివాసరావు, ఆరెకట్ల కోటేశ్వరరావు, కోశాధికారి కొప్పురావూరి రాధాకృష్ణ మరియు సభ్యులతో ప్రత్తిపాటి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వారిని ప్రత్తిపాటి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, కందుల రమణ, వక్కలగడ్డ భాస్కరరావు, యేల్చూరి వెంకటేశ్వర్లు, వెల్లంపల్లి రవిశంకర్, కనమర్లపూడి రమేష్, మురకొండ మల్లిబాబు, గట్టినేని రమేష్, తూబాటి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయుని ఆరాధనతో సకల శుభాలు కలుగుతాయి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,మే22,ప్రభాతవార్త:** ఆంజనేయుని ఆరాధనతో సకల శుభాలు కలుగుతాయని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. గురువారం పురుషోత్తమపట్నం 6వ వార్డులో వేంచేసియున్న ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో హనుమజ్జయంతిని పురస్కరించుకొని జరిగిన పూజా కార్యక్రమాలలో ప్రత్తిపాటి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైశాఖమాసంలో వచ్చే హనుమాన్ జయంతి ఎంతో విశిష్టమైనదని, అజేయశక్తికి, అపారభక్తికి ప్రతిరూపమైన ఆంజనేయుని అనుగ్రహం ఉంటే అన్ని సమస్యలు తీరిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు జనసేన పార్టీ ఇన్‌చార్జి తోట రాజారమేష్, టిడిపి నాయకులు జవ్వాజి మదన్‌మోహన్, బ్రహ్మానందం, బత్తినేని శ్రీనివాసరావు, తోట సత్యం, తోట బ్రహ్మస్వాములు, ఏలూరి తిరుపతయ్య, ఆరె మల్లిఖార్జునరావు,తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# నీటికుంటలు తవ్వించండి!


## డ్వామా పీడీని కోరిన తెదేపా నేతలు

కారంపూడి, మే 22 ప్రభాతవార్త: వేసవిలో పశువులకు తాగునీటి ఎద్దడి ఏర్పడిందని నీటికుంటలు, చెరువు పనులు ఉపాధిహామీ పథకం కింద తవ్వించాలని మండలంలోని చింతపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నేతలు గురువారం డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సిద్ధలింగమూర్తిని కోరారు. గ్రామంలో 10 కుంటలు, రెండు చెరువులు ఉన్నాయని వేసవి కాలం రావడంతో అడుగంటి పోయాయని తెలిపారు. నీరు లేక పశువులు ఇబ్బందులు పడుతున్నాయని తెలిఏపారు. స్పందించిన డ్వామా పీడీ చింతపల్లి గ్రామంలో కుంట పనులు చేపట్టాలని ఉపాధిహామీ పథకం సిబ్బందిని ఆదేశించారు. ఎన్ఎస్‌పీ అధికారులు సాగర్ నీటిని విడుదల చేస్తామని తెలిపారని కంట పనులు పూర్తయితే సాగర్ నీటిని నింపొచ్చని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ తెదేపా అధ్యక్షుడు గమిడి పూర్ణయ్య, బేతపూడి వెంకటేశ్వర్లు, హనుమంతరావు, కరావి శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.



## మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులకు అవగాహన సదస్సు

**మాచర్ల, మే 22 ప్రభాతవార్త:** మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రీ ఎక్లాంసియా డే సందర్భంగా గర్భిణులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంర్భంగా గైనకాలజిస్టు డాక్టర్ ఎం.మరియసాగర్ రాణి మాట్లాడుతూ ప్రీఎక్లాంసియా అనేది గర్భధారణ సమయంలో సాధారణంగా 20 వారాల తర్వాత లేదా డెలివరీ తర్వాత కొంతమందిని ప్రభావితం చేస్తుందన్నారు. దీనివల్ల అధిక రక్తపోటు,



మూత్రంలో ప్రొట ీన్ ఉండటం వల్ల దీన్ని గుర్తించ వచ్చు. ఈ సమస్య వల్ల పుట్టబోయే బిడ్డకు తీ ( వ ఎ ై న్ సమస్యలకు దారి తీస్తుం దన్నారు. తల్లికి మూర్ఛవ్యాధి బారిన పడటం, గర్భంలో ఉన్న శిశువు బరువు తగ్గడం, ఉమ్మనీరు తగ్గిపోతుందన్నారు. దీనిని త్వరగా గుర్తించి చికిత్స చేయడం ముఖ్యమన్నారు. గర్భం దాల్చినప్పుడు డాక్టర్‌ను సంప్రదించి క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా॥ కె.పి.చారి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## టాటా ఆల్ట్రోజ్ విడుదల

**విజయవాడ, మే 22, ప్రభాతవార్త :** ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ సెగె్మంట్లో అధునాతన సాంకేతికతతో కూడిన అధిక భద్రత, థ్రిల్లింగ్ పెర్ఫార్మెన్స్‌తో అల్ట్రోజ్‌ను విడుదల చేసినట్లు టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటి లిమిటెడ్ డైరెక్టర్ శైలేష్ చంద్ర తెలిపారు. పునరూపకల్పన చేసిన ఎకీ్నరియర్, టెక్ రిచ్‌క్యాబిన్, మెరుగైన కనెక్టివిటి ఫీచర్లు మరియు విస్తృత మల్టీ పవర్ట్రెయిన్ ఎంపికలతో తొలిసారి ఏఎంటి వేరియంట్‌ను అందిస్తున్నామన్నారు.

## స్వరనీరాజనం ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జూలకంటి

**మాచర్ల, మే 22 ప్రభాతవార్త:** గాన గంధర్వుడు డాక్టర్ ఎస్పీ సుబ్రహ్మణ్యం 79వ జయంతిని పురస్కరించుకుని జూన్ 1వ తేదీన ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కళా పరిషత్ ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలోని మానుకొండ కల్యాణ మండపంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి తెలుగు సినిమా పాటల పోటీలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా స్వరనీరాజనం ఆహ్వాన పత్రికను స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెదేపా క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీ బాలు పేరుతో కళాపరిషత్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కళాపరిషత్ పేరుతో భవిష్యత్తు మరిన్ని సేవా కార్యక్రమాలను చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాపరిషత్ అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామమూర్తి, ప్రధాన కార్యదర్శి మాగులూరి రాంబాబు, కోశాధికారి పఠాన్ జాన్‌ఖాన్, జాయింట్ సెక్రటరీ పులుసు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు బాహాటం శేషగిరిరాజు, గట్ల కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ముటుకుల కమలాసనరావు నిర్వహించనున్నారు.

## పిసిఓఎస్‌తో ఇబ్బంది పడేవారికి అనువైన అల్పాహారాలు

**విజయవాడ, మే 22, ప్రభాతవార్త :** పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ కేసులు గణనీయంగా పెరుగుతున్నాయని, పిసిఓఎస్‌తో బాధపడేవారు పోషకాలతో కూడిన ఆహారమైన బాదంను స్వీకరిస్తే పిసిఓఎస్‌తో వచ్చే హార్మోన్ల అసమతుల్యత, ఆరోగ్య, జీవప్రక్రియ, బరువు పెరగడం వంటివి నియంత్రణ సాధ్యపడుతుందని న్యూఢిల్లీలోని మ్యాక్స్ హెల్త్‌కేర్ రీజనల్ హెడ్ రితికా సమద్దర్ వెల్లడించారు. బాదంతో పాటు ఓట్‌మిల్క్ బ్రేక్‌ఫాస్ట్ స్మూతి, క్వినోవా ఉప్మా, బాదంపప్పు పిండి పాన్‌కేక్, మూంగ్‌దాల్ చిల్లా తదితర అల్పాహారాలు తీసుకోవడం ఆరోగ్యకరమన్నారు.

## రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోండి : తహశీల్దారు



**మాచర్ల, మే 22 ప్రభాతవార్త:** కొత్త రేషన్ కార్డుల కోసం మాచర్ల మండల పరిధిలోని ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని మాచర్ల తహశీల్దారు కిరణ్‌కుమార్ గురువారం అన్నారు. తహశీల్దారు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డుల కోసం జూన్ 7వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు. జూన్ నెలలో క్యూఆర్ కోడ్‌తో స్మార్ట్ కార్డులు జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు. నూతన రైస్‌కార్డు పొందాలన్నా, రైస్‌కార్డులో పేరు మార్చుకోవాలన్నా హౌస్ హోల్డ్ మ్యాపింగ్ తప్పనిసరి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసిందన్నారు. ఆధార్‌కార్డులో తప్పుగా ఆధార్ సీడింగ్ జరిగినట్లయితే సరవణ చేసుకోవచ్చన్నారు. కార్డు వద్దనుకుంటే తొలగించుకోవడం, కుటుంబ విభజనలో భాగంగా కొత్త కార్డు జారీ చేయడం, కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం, తొలగించడం వంటి మార్పులు చేర్పులు చేసుకోవచ్చన్నారు. జూన్ 1వ తేదీ నుంచి నిత్యావసర సరకులను రేషన్ దుకాణాల వద్ద అందిస్తారని పేర్కొన్నారు. వాహనాల ద్వారా సరకుల పంపిణీ నిలిపివేశారన్నారు. ప్రజలు ఆయా గ్రామ, వార్డు సచివాలయాల్లో సంబంధిత పత్రాలతో రేషన్‌కార్డు సేవలను వినియోగించుకోవచ్చన్నారు.

# శ్రీఆంజనేయం.. ప్రసన్నాంజనేయం!



రెంటచింతల, మే 22 ప్రభాతవార్త: శక్తి సామర్థ్యాలకు ప్రతిరూపంగా, ధైర్యానికి ప్రతీకగా, స్వామి భక్తికి, బలసంపన్నతకు సంకేతంగా నిలిచే రామదూత హనుమాన్ జయంతిని భక్తులు గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆంజనేయుడిని భక్తితో పూజిస్తే చేపట్టే ప్రతి కార్యంలో విజయం చేకూరి కీర్తి ప్రతిష్టలు చేకూరతాయన్నది భక్తుల నమ్మకం. రామభక్తులు సూర్యోదయమే లేచి శుచియై సింధూరం రంగు వస్త్రాలు ధరించి ఇంటి పూజా మందిరాల్లో ఆంజనేయుని చిత్రపటాలను సింధూరంతో అలంకరించి తమలపాకు దండలు వేసి నువ్వుల నూనెతో దీపారాధనలు చేశారు. పసుపు రంగు అక్షింతలతో హనుమంతునికి అష్టోత్తర శతనామ పూజలు జరిపారు. రెంటచింతలలోని పరమేశ్వర ఆర్యవైశ్య స్వర్గపురి పక్కన ఉన్న శ్రీవీరాంజనేయస్వామి మందిరం, పాలువాయి జంక్షన్, సత్రశాలలో ఆంజనేయ స్వామి విగ్రహాలకు విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు ఆయా ఆలయాల్లో స్వామివారిని దర్శించుకుని హనుమాన్ చాలీసా పారాయణం చేసి భక్త పరవశం చెందారు.

## తాగునీటి కోసం కుడి కాలువకు నీటి విడుదల



విజయపురిసౌత్, మే 22 ప్రభాతవార్త: నాగార్జునసాగర్ కుడి కాలువ పరిధిలోని జిల్లాలకు తాగునీటి అవసరాల కోసం గురువారం నీటిని విడుదల చేశారు. కృష్ణానది యాజమాన్య బోర్డు ఆదేశాలతో సాగర్ కుడి కాలువ ద్వారా వెయ్యి క్యూసెక్కుల చొప్పున రోజుకు 5,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయనున్నారు. మొత్తం 4 టీఎంసీల నీటిని అధికారులు విడుదల చేయనున్నారు. ఈ నీటిని చెరువులు, కుంటలు నింపుకుని తాగునీటి అవసరాల కోసం వాడుకోవాలని అధికారులు పేర్కొన్నారు.

# వైభవంగా హనుమజ్జయంతి వేడుకలు

**-స్వామి వారిని దర్శించుకునేందుకు ఆలయాల్లో క్రిక్కిరిసిన భక్తులు - స్వామి నామంతో హోరెత్తిన ఆలయాలు**

కొల్లిపర,మే 22 ప్రభాతవార్త: హనుమజ్జయంతి ఉత్సవాలు కొల్లిపర మండలంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.దీనిలో భాగంగా కొల్లిపర శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధనస్వామి ఆలయంలో శ్రీఆంజనేయస్వామికి ఉదయం విశ్వక్సేన పూజ,పుణ్యాహవచన వంటి కార్యక్రమాలు జరిగాయి.అర్చకులు పరాశరం జగన్నాచార్యులు ఆద్వర్యంలో జరుగుతున్న



ఉత్సవాలల్లో బాగంగా స్వామివారి ఎత్తున గంగ,శింధూరంతో ప్రత్యేకపూజలు కన్నుల పండుగగా కొనసాగాయి.అనంతరం 108 సార్లు హనుమాన్‌సాలిసా పారాయణ నిర్వహించారు.మంత్రపుష్పంతో స్వామి వారికి తమలపాకులతో ప్రత్యేక పూజలు జరిగాయి.భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు .భక్తిశ్రద్దలతో పూజలు చేసారు.అనంతరం భక్తులకు తీర్ధప్రసాదాలు అందజేసారు.సాయంత్రం హనుమత్ వైభవం గురించి ప్రవచనం చేసారు.అరటి పుష్పాలతో,స్వామి వారికి విశేష పూజలు,మంత్ర పుష్పం కార్యక్ర మాలు జరిగాయి.తీర్ధప్రసాద వినియోగం తరువాత భజన కార్యక్రమాలతో ఆలయం హోరెత్తించారు. హనుమజ్జయంతి పురస్కరించుకుని దేవాలయాలు విద్యుత్ కాంతులతో దగదగ మెరిసాయి.ఇదేవిధంగా కొల్లిపర కరకట్టపై ఉన్న శ్రీఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమజ్జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో అర్చకులు పరాశరం సీతారామాచార్యులు,పోగుల రామలింగేశ్వ శర్మ,భక్తులు పాల్గొన్నారు.



**కొల్లిపర శివాలయంలో...**శ్రీగంగా పార్వతీ సమేత శ్రీముక్తేశ్వరస్వామి ఆలయంలో హనుమజ్జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి శ్రీఆంజనేయ ుస్వామికి ప్రత్యేక పూజలు,సింధూరంతో అర్చనలు, తమలపాకులతో పూజలు నిర్వహించారు. అర్చకులు హనుమజ్జయంతి విశిష్టతను గురించి భక్తులకు వివరించారు.ఆయా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొన్నారు.

**అడరోడ్డు సెంటరులో..** .శ్రీఆంజనేయస్వామి ఆలయంలో హనుమజ్జయంతి ఉత్సవాలు వైభవంగా జరిగాయి.దేవాలయ ఛైర్మన్ అడపా నారాయణరెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఉత్సవాలలో శ్రీఆంజనేయస్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అత్తోట, తూములూరు,శివలూరు,హనుమాన్‌పాలెం గ్రామాల నుంచి భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యి స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులు తీర్ధప్రసాదాలు స్వీకరించారు. స్వామి వారిని దర్శించుకోవటానికి వచ్చిన భక్తులకు అన్నదానం చేసారు.

**కొల్లిపర లైబ్రరీ సెంటరులో...**శ్రీఆంజనేయస్వామికి భక్తులు హారతులు పట్టారు.పూజలు చేసారు.భజనలతో శ్రీఆంజనేయం..ప్రసన్నాంజనేయం నామంతో హోరెత్తించారు.చలువ పందిళ్ళలో భక్తులు అన్నదానం చేసారు.ఆయా కార్యక్రమాల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# జూన్ నుండి ఎఫ్.పి షాపుల ద్వారా పిడిఎస్ సరుకులు పంపిణీ

**బాపట్ల,మే22,ప్రభాతవార్త:** ఎఫ్.పి షాపుల ద్వారా పిడిఎస్ సరుకుల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి రేషన్ డీలర్ల కు తెలిపారు. గురువారం స్థానిక కార్యాలయం లోని పి జి ఆర్ ఎస్ హాల్లో రేషన్ డీలర్ల ప్రెసిడెంట్లు మరియు సెక్రటరీలతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిడిఎస్



సరుకుల పంపిణీ ని మొబైల్ డిస్పెన్సరీ యూనిట్ల ( ఎం.డి.యు ) నుండి ప్రభుత్వం తొలగించేందని తెలిపారు. 2022 లో ఎండియులను ప్రభుత్వం ఏర్పాటు చేయడమైనదని ఆయన అన్నారు. ఎండియు పద్ధతిలో సరుకుల పంపిణీలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని, వాటిని అధిగమించుటకు ప్రభుత్వం కొత్త పద్ధతిని తీసుకువచ్చిందని ఆయన తెలిపారు. జూన్ 1వ తేదీ నుండి కొత్త పద్ధతి అమల్లోకి వస్తుందని ఆయన తెలిపారు. ఒకటో తేదీన షాపులను ప్రజాప్రతినిధుల తో ఘనంగా నిర్వహించాలని ఆయన తెలిపారు. షాపుని, షాపు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. మన రేషన్ మన షాపు అనే నినాదంతో ప్రతికూడలిలో పెక్సీలు, బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఎఫ్ పి షాపులు తెరుచి ఉంచాలన్నారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మరల సాయంత్రం నాలుగు గంటల నుంచి ఎనిమిది గంటల వరకు సరుకులను పంపిణీ చేయాలన్నారు. ప్రతి కార్డుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. 1వ తేదీ నుండి 5వ తేదీ లోపు 65 సంవత్సరాలు పైబడిన వారికి మరియు వికలాంగులకు ఇంటి వద్దకు వెళ్లి సరుకులను అందజేయాలన్నారు. షాపుల్లో సరుకులు తాలూకు రేట్లు, బోర్డులు, తూకాలు కొలతల వివరాలు ఖచ్చితంగా ఉండాలన్నారు. షాపులకు లైసెన్స్ ఉందా లేదా అని తనిఖీ చేయాలని అధికారులకు ఆయన సూచించారు. ఒక వ్యక్తికి ఒక షాపు మాత్రమే ఉండాలని, ఇన్చార్జిగా వ్యవహరిస్తూ ఉన్న వారిని తొలగించి ఆ షాపులను వీఆర్వో, వీఆర్ఏ ఎస్ హెచ్ జి గ్రూపులకు అందజేయాలని ఆయన అధికారులు సూచించారు. షాపుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. షాపులకు తనిఖీ వచ్చిన సందర్భంలో సరుకు యొక్క నిల్వలను ఖచ్చితంగా పాటించాలని ఆయన అన్నారు. పిడిఎస్ రేషన్ విషయంలో ఎవరైనా అవకతవకలకు పాల్పడినట్లైతే వారిని ఉపేక్షించేది లేదన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించే వారికి ప్రోత్సాహం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఇన్చార్జి లవన్న, పౌర సరఫరాల మేనేజర్ శ్రీనివాసరావు, రేపల్లె,చీరాల రెవిన్యూ డివిజన్ అధికారులు రామలక్ష్మి,చంద్రశేఖర్, రేషన్ డీలర్ల ప్రెసిడెంట్లు,సెక్రటరీలు పాల్గొన్నారు.

# స్వామి వారికి భక్తిశ్రద్ధలతో నాగవల్లీ దళార్చన

**పొన్నూరు, మే 22,ప్రభాతవార్త:** మండల పరిధి నండూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ సువర్చలా సమేత ప్రపత్తాంజనేయస్వామి వారి 82వ జయంతి కళ్యాణ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం హనుమజ్జయంతి సందర్భంగా లక్ష నాగవల్లీ దళార్చన అత్యంత ఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హనుమత్‌పీఠం నిర్వాహకులు వల్లూరు శ్రీనివాసశర్మ పర్యవేక్షణలో అర్చకస్వాములు అందుకు సంబంధించిన పూజాధి కార్యక్రమాలను నిర్వహించారు. హనుమజ్జయంతిని పురస్కరించుకొని నిత్యానుష్ఠానములు



అనంతరం ప్రపత్తాంజనేయునికి విశేష ద్రవ్యాలతో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వల్లూరు శ్రీనివాసశర్మ హనుమజ్జన్మకథను భక్తులకు వివరించారు. శ్రీలలితా, విష్ణు సహస్రనామ పారాయణలు జరిగాయి. ఈ సందర్భంగా శ్రీనివాశర్మ మాట్లాడుతూ శ్రీరామభక్తులకు హనుమజ్జయంతి మహా పర్వదినమన్నారు. ఏడాదికి రెండుసార్లు జరుపుకునే హనుమజ్జయంతి పర్వదినాన్ని ఈ ఏడాది చైత్రమాసంలో హనుమద్ విజయోత్సవం పేరిట ఘనంగా జరుపుకోవడం జరిగిందన్నారు. వైశాఖమాసంలో జరుపుకునే హనుమజ్జయంతికి మరింత ప్రత్యేకమని పండితులు చెప్తున్నారు. హనుమజ్జయంతినాడు సూర్యోదయంతోనే నిద్రలేచి శుచియై పూజామందిరంలో హనుమంతుని చిత్రపటం ముందు రోజంతా ఉపవాసం ఉంటానని దీక్ష స్వీకరించాలన్నారు. హనుమాన్‌కు ఇష్టమైన సింధూరం రంగు వస్త్రాలు ధరించాలి. హనుమ అంటూనే చిత్రపటాన్ని సింధూరంతో అలంకరించాలి. నువ్వులనూనెతో దీపారాధన చేయాలి.హనుమకు తమలపాకుల దండను సమర్పించాలి.పసుపురంగు అక్షతలతో హనుమంతునికి అష్టోత్తర శతనామ పూజలు జరిపించాలి. ఈ విధంగా జరిపించడం ద్వారా కోరిన కోర్కెతలు తీరుతాయని పురాణాలు చెప్తున్నాయన్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు నండూరు గ్రామానికి వచ్చారు. ప్రపత్తాంజనేయుని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు తీర్ధప్రసాద వినియోగం జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా హనుమత్‌పీఠం నిర్వాహకులు వల్లూరు శ్రీనివాసశర్మనేతృత్వంలో సభ్యులు ఏర్పాట్లు చేశారు.

# అర్ధరాత్రి అరెస్టులు ఇంకెన్నాళ్ళు

**-కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అందె దిలీప్**

పొన్నూరు, మే 22,ప్రభాతవార్త: వైజాగ్ స్టీల్ ప్లాంట్‌పై రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధ వైఖరితో నష్టపోతున్న కార్మికుల పక్షాన నిలబడితే అక్రమంగా అరెస్టులు చేస్తారా..?మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా..? రాచరికంలో ఉన్నామా..? అని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అందె దిలీప్ ప్రశ్నించారు. ప్రజాస్వామ్య దేశంలో ఈ అర్ధరాత్రి అరెస్టులు ఇంకెన్నాళ్ళని ప్రశ్నించారు.వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా, ఉన్న పళంగా వేలాది మంది ఉద్యోగులను తొలగించడం అక్రమమన్నారు. ఉద్యోగుల పక్షాన ప్రజాస్వామ్యయుతంగా, ఆమరణ నిరసన తెలియజేస్తున్న పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి దీక్షను పోలీసులు భగ్నం చేయడం పట్ల దిలీప్ స్పందించారు. గత పదకొండేళ్ళబిజెపి పాలనలో ప్రభుత్వ, ప్రజాస్వామ్య సంస్థల నిర్వీర్యం కొనసాగుతుందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తే ఆ సంస్థలకు ఉన్న వేలాది కోట్ల ఆస్తులను అప్పనంగా అదానికి అందేలా చేసి, తద్వారా క్విడ్ ప్రో కోలో బిజెపి పార్టీకి, ఐటీసెల్స్‌కు, వాట్సాప్ యూనివర్సిటీలకు ఆర్ధిక వనరులు సమకూర్చుతుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులను ప్రయివేటు వ్యక్తులకు కట్టబెట్టడాన్ని విరమించుకోవాలన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నాయకులు కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. ప్రభుత్వం తన పంథాను మార్చుకోకపోతే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ తరపున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట,మే22,ప్రభాతవార్త: పట్టణంలోని సిఆర్ క్లబ్‌లో నడుపబడుతున్న న్యూషావోలిన్ కుంగ్‌ఫూ అకాడమీ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఉషు పోటీలలో విజేతలుగా నిలిచి జూన్ మాసంలో జైపూర్‌లో జరగనున్నజాతీయస్థాయి ఉషుపోటీలకు ఎంపికయ్యారు. గురువారం ఉషు క్రీడాకారులు మాజీమంత్రి, స్దానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావును



ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి వారిని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు మార్షల్ ఆర్ట్స్ గురించి తెలుసుకొని విద్యార్ధిని, విద్యార్ధులకు సెల్ఫ్ డిఫెన్స్ లో అలాగే ప్రభుత్వంచే గుర్తింపబడినఆటల పోటీలలో పాల్గొనే విధంగా తీర్చిదిద్దాలని కోరారు. ఏపి డిప్యూటి సియం పవన్‌కళ్యాణ్ కూడా అనేక సందర్భాలలో ఆడపిల్లలపై ఈ సమాజంలో జరుగుతున్న దాడుల నుండి రక్షణ కొరకు ఆడపిల్లలకు, మహిళలకుకుంగ్‌ఫూ, కరాటే, ఉషు విద్యలు నేర్పించాలని సూచించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రత్తిపాటి గుర్తుచేశారు. అనంతరం న్యూ షావాలిన్ కుంగ్‌ఫూ గౌరవ అధ్యక్షుడు మద్దుల వెంకటకోటయ్యను ప్రత్తిపాటి అభినందిం చారు. అదేవిధంగా జాతీయస్థాయి పోటీలకు వెళుతున్న బత్తుల విక్రమ్, పాలపాటి నాగరాజు, షేక్ రబ్బాని, యమ్ దుర్గాప్రసాద్, బత్తుల అభిషేక్, తన్విర్, జి గగన్‌లకు స్టేట్ మెడల్స్ అందచేశారు. ఈ కార్యక్రమంలోఅకాడమీ ఛాఫ్ యస్‌కె దరియావలి, మాష్టర్ యడ్ల సురేష్, కుర్చేటి బ్రహ్మయ్య, కాకి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరులో 29న పాస్టర్ ప్రవీణ్ పగడాల సంస్మరణ సభ

**గుంటూరు విద్య,మే 22,ప్రభాతవార్త :** ఎసీ ్స,ఎస్టీ,బిసి,క్రైస్తవ, ముస్లీం మైనార్టీల ఆధ్వర్యంలో క్రైస్తవ సేవా సంఘం జేఏసి ఈనెల 29వ తేది గురువారం సాయంత్రం 5గంటలకు లాడ్జిసెంటర్ సమీపంలోని ఎల్ఈఎం స్కూల్లో హతసాక్షి ప్రవీణ్ పగడాల సంస్మరణ సభ నిర్వహిస్తున ్నట్లు క్రైస్తవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లెల రాజు తెలిపారు.సా ్ధనిక అరండల్‌పేటలోని చర్చిలో జరిగిన విలేకరుల సమావేశంలో మల్లెల రాజు మాట్లాడారు.ఎలాంటి రాజకీయ వేదికతో కూడినది కాదని దైవజనులు సేవకులు దివంగతులు పగడాల ప్రవీణ్ మరణాన్ని స్మరించుకుంటూ చేసే సంస్మరణ సభ మాత్రమేనని అందరూ ఆహ్వానితులేనని రాజు పేర్కొన్నారు.అన్ని క్రైస్తవ సంఘాల సేవకులు సహవాస సంఘాలు దళిత ప్రజా సంఘాలు బిసి సంఘాలు ముస్లీం మైనార్టీ సంఘాల ఐక్యతతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.ప్రవీణ్ పగడాల మరణం అనుమాన స్పదమే అయినప్పటికీ,ఉన్నత న్యాయస్థానం ఇచ్చే తీర్పుకు కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.క్రైస్తవ లోకం ఒక మంచి దైవ సేవకుడిని కోల్పోయిందని, ఆయన మరణం క్రైస్తవ సమాజానికి తీరని లోటని,సంస్మరణ సభ ద్వారా ఆయనకు ఘన నివాళులర్పించడానికి కుల,మతాలకు తావులేకుండా అన్ని సామాజిక వర్గాల ప్రజలు పెద్దఎత్తున హాజరై ప్రవీణ్ పగడాలకు నివాళులర్పించాలని మల్లెల రాజు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. త్వరలో గుంటూరులో పాస్టర్ ప్రవీణ్ ఫౌండేషన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో భాగంగా పలువురు నాయకులు ప్రవీణ్ పగడాల మృతిపట్ల నినాదాలు చేశారు.ఈ సమావేశంలో నాయకులు స్టాలిన్ బాబు,ప్రేమరాజు,జయసుధ,శ్యాంప్రసాద్,విల్సన్,పాల్ మనోహర్ ,ఆనందపాల్, బుస్సా రత్నప్రసాద్,ప్రజాసంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# జనసేన సభ్యత్వం ప్రతి ఒక్కరికీ గర్వకారణం

**- కార్యకర్తల్ని కంటికి రెప్పలా కాపాడుకునే నాయకుడు పవన్‌కళ్యాణ్**

**- పౌర సరఫరాలశాఖామంత్రి నాదెండ్ల మనోహర్**

**గుంటూరు తూర్పు, మే 22, ప్రభాతవార్త :** దేశం పట్ల భక్తి, సమాజం పట్ల బాధ్యత, ప్రజలపై ప్రేమ కలిగి భవిష్యత్తు తరాల బంగారు భవిత కోసం తనను తాను అంకితం చేసుకున్న పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో పురుడుపోసుకున్న జనసేన పార్టీ సభ్యత్వం కలిగి ఉండటం ప్రతీ ఒక్కరికీ గర్వకారణమని జనసేన అగ్రనేత, రాష్ట్ర పౌరసరఫరాలశాఖామంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు నాలుగు వందలు చేసిన సందర్భంగా జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరిని ఆయన అభినందించారు. పవన్‌కళ్యాణ్ మేధోమధనం నుంచి ఏర్పడ్డ జనసేన సిద్ధాంతాలు ప్రజల్ని ఎంతగానో ఆలోచింప చేస్తున్నాయన్నారు. ఒక మూసలో కొట్టుకుపోతున్న రాజకీయాల్లో సమూల మార్పు తీసుకురావాలని మొదలైన జనసేన ప్రస్థానం నేడు దేశ రాజకీయాల్లోనూ తన ప్రభావాన్ని చూపిం చడం తెలుగుజాతికి గర్వకారణ మన్నారు. నీతి, నిజాయితీ, నిబద్ధతలకు నిలువెత్తు రూపమైన పవన్‌కళ్యాణ్ లాంటి నాయకులు అరుదుగా ఉంటారని కొనియాడారు. పార్టీ సిద్ధాంతాలూ, తన భావజాలం నచ్చి తన వెంట నడిచే కార్య



కర్తలను వారి కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకునే గొప్ప నేత పవన్‌కళ్యాణ్ అన్నారు. దేశంలో ఏ పార్టీలో లేని విధంగా పార్టీ సభ్యత్వ నమోదుతో రూ.5 లక్షల ప్రమాద భీమా పాలసీని తెచ్చిన పార్టీ ఒక్క జనసేనదేనంటూ పేర్కొన్నారు. గత వైకాపా దుర్మార్గాలను క్షేత్రస్థాయిలో ధీటుగా ఎదుర్కొంటూ పార్టీ శ్రేణులులు చేసిన పోరాటాలను ప్రజలెప్పటికీ మరచిపోరన్నారు. కూటమి విజయంలో క్రియాశీలక సభ్యుల కృషి వెలకట్టలేనిదంటూ జనసైనికుల్ని, వీర మహిళల్ని నాదెండ్ల మనోహర్ ప్రశంసించారు.

# వీరాంజనేయుని దర్శించుకున్న పలువురు ఎమ్మెల్యేలు

పొన్నూరు, మే 22,ప్రభాతవార్త: స్వర్ణపురి పట్టణంలో కొలువై ఉన్న శ్రీ సహస్రలింగేశ్వం స్వామి దేవాలయ ప్రాంగణంలో నెలవై ఉన్న శ్రీ వీరాంజనేయస్వామివారిని హనుమజ్జయంతి





సందర్భంగా పలువురు ఎమ్మెల్యే దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఎమ్మెల్యేలకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. హనుమజ్జయంతి నాడు స్వామివారిని దర్శించుకొంటే సర్వసుఖాలు కలుగుతాయనే నమ్మకంతో ఎమ్మెల్యేలు కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్-జ్యోతిర్మయి దంపతులు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రాహ్మనందరెడ్డి కుటుంబ సభ్యులు శ్రీ వీరాంజనేయస్వామివారిని దర్శించుకొన్నారు. అర్చకస్వాములు ఎమ్మెల్యేల కుటుంబ సభ్యులకు వేదాశీర్వచనం చేశారు. కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమరనాథ్ ఎమ్మెల్యేలకు స్వామివారి ప్రతిమను, స్వామివారి శేషవస్త్రాన్ని బహూకరించారు.

# కూటమి ప్రభుత్వంపై జగన్ తప్పుడు ఆరోపణలు : చీఫ్‌విప్ జీ.వీ

వినుకొండ,మే22,ప్రభాతవార్త: ఈ నెల 31న పట్టణంలోని జూనియర్ కాలేజి నందు మెగా జాబ్ మేళా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని చేసుకోవాలన్నారు. వివరాలకు సెల్: 9951214919,9100566581,7702921219 నంబర్లకు సంప్రదించాలని చెప్పారు.





నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు కోరారు. గురువారం ఈ మేరకు డిసిసిబి ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావుతో కలసి జీ.వీ జాబ్ మేళా గోడపత్రులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీ.వీ మాటా ్లడుతూ రాష్ట్ర నైపుణ్యాభివృద్ ్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళాను పది, ఇంటర్, డిగ్రీ, బీటెక్ తదితర విద్యార్హతలు గల నిరుద్యోగ యువత సద్వినియోగం యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మాజీ సీఎం జగన్ కూటమి ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. జగన్ ఆనాలోచిత నిర్ణయాల వల్లే రాష్ట్రం ఆర్ధికంగా కుదేలైందని, యువత తీవ్రంగా నష్టపోయారన్నారు. ఇకనైనా అసత్య ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నాగశ్రీనురాయల్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 30నాటికి రీ సర్వే నూరుశాతం పూర్తి చేయాల్సిందే

**-జాయింట్ కలెక్టర్ భార్గవతేజ**

**పొన్నూరు, మే 22,ప్రభాతవార్త:** జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద గుర్తించిన గ్రామాల్లో జూన్ 30నాటికి రీ సర్వే పూర్తి చేయాల్సిందేనని జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవతేజ ఆదేశించారు. జిల్లా కేంద్రం నుంచి అన్ని మండలాల రీ సర్వే సిబ్బందితో, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జూన్ మొదటి వారంలోపు ప్రతి ఒక్కరికి 9(2)నోటీసులు జారిచేయడం పూర్తి చేయాలన్నారు. ప్రతి గురువారం రీ సర్వేకి సంబంధించిన



విషయాలపై చర్చించడం జరుగుతుందన్నారు. విఆర్వోలు, విలేజి సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలన్నారు. తహశీల్దార్, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్, మండల సర్వేయర్ ఎప్పటికప్పుడు సిబ్బందిని చైతన్యపరచడంతోపాటు వారికి సంబంధించిన అపోహలను, సమస్యలను పరిష్కరించేవిధంగా ఆలోచన చేయాలన్నారు. రీ సర్వే నూరుశాతం పక్కాగా ఉండాలన్నారు. రీ సర్వే చేశాక మళ్ళీ తప్పులు వస్తే సహించబోమన్నారు. భూ రికార్డులు ఎలాంటి తప్పొప్పులకు ఆస్కారం లేకుండా చూసేందుకు ఈ రీ సర్వే చేస్తున్న విషయాన్ని గుర్తించాలన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో రీ సర్వే జరుగుతున్న తీరును ఆయా అధికారులను, సిబ్బందిని అడిగి తెలుసుకొన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్, మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ, ఇన్‌చార్జి సూపరింటెండెంట్ రామారావు, విఆర్వో రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.

# జీవ వైవిధ్యం ద్వారానే జనజీనవ భద్రత

**గుంటూరు విద్య,మే 22,ప్రభాతవార్త :** భూమిపై మానవ మనుగడ సక్రమంగా సాగాలంటే జీవవైవిధ్యం బాగుండాలని,జీవ వైవిధ్యం ద్వారానే జనజీవన భద్రత,సుస్థిర అభివృద్ధి సాధ్యమని,ప్రకృతి వనరుల పరిరక్షణ ద్వారా సుస్థిర అభివృద్ధిని సాధించాలన్న లక్ష్యంతో ప్రతిఏటా మే 22న అంతరా ్జతీయ జీవ వైవిధ్య దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎస్టీయు రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు పేర్కొన్నారు.శాఖాగ్రంధాలయంలో






అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవాన్ని గ్రంధాలయ నిర్వాహకురాలు పి.సుభాషిణి అధ్యక్షతన నిర్వహించారు.ప్రభుత్వాలు జీవవైవిధ్య పరిరక్షణకు నడుం బిగించే దిశగా ప్రజల్లో చైతన్యం రేకెత్తించే విధంగా తగిన కార్యాచరణ అమలు చేయాలని సూచించారు.కార్యక్రమంలో గ్రంధాలయ నిర్వాహకురాలు పగడాల సుభాషిణి,విశ్రాంత ఉపాధ్యాయులు గారపాటి రమేష్,వార్డు సభ్యులు వెలినేని శివయ్య,చుండూరు ప్రసాదరావు,గేరా రామస్వామి,మేడిద రవి,తదితరులు పాల్గొన్నారు.

# ఉపేంద్ర బాలాజీ వర్మ భౌతికకాయనికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, వేం 22, ప్రభాతవార్త:** పట్టణంలోని 25వ వార్డు కుటుంబ సాధికార సభ్యురాలు బోనం అరుణకుమారి కుమారుడు ఉపేంద్ర బాలాజీ వర్మ మృతిచెందారు. గురువారం మాజీమంత్రి, స్దానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చీరాల రోడ్‌లోని వారి నివాసానికి వెళ్లి బాలాజీ వర్మ భౌతికకాయానికి నివాళులు అర్పిచారు. అనంతరం వారి



కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్‌చార్జి తోట రాజారమేష్, టిడిపి నాయకులు జవ్వాజి మదన్‌మోహన్, ఈవూరి బ్రహ్మానందం, షేక్ మస్తాన్‌వలి, బోనం శ్రీనివాసరావు తదితర వార్డు నాయకులు పాల్గొన్నారు.

# కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

**-దుగ్గిరాల యూనిట్ అధ్యక్షుడు అందె బాలచంద్రమౌళి**

**కొల్లిపర,మే 22 ప్రభాతవార్త:** విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జూన్ నెల 5 వ తేదీన జరగనున్న ఏపీజీఈఏ కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని దుగ్గిరాల



యూనిట్ అధ్యక్షుడు అందె బాలచంద్రమౌళి అన్నారు.గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాయం వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మిక పెన్షనర్ల వంటి సమస్యల పరిష్కారంపై చర్చించటం జరుగుతుందన్నారు.ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మిక పెన్షనర్ల సమస్యల గురించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు చెప్పారు.సమావేశంలో తహశీల్దార్ గుమ్మడి సిద్దార్ధ,ఎంపీడీఓ విజయలక్ష్మి ,సబ్‌రిజిస్ట్రార్ ఆదినారాయణరెడ్డి,ఈవోపిఆర్‌డి భార్గవ్, ఉపాధ్యక్షులు గుంటూరు పూర్ణచంద్రప్రసాద్,షేక్ మీరావలి తదితరులు పాల్గొన్నారు.

# యోగాపై ప్రజలకు అవగాహన కలిగించాలి

**-ఎంపీడీఓ విజయలక్ష్మి**

**కొల్లిపర,మే 22 ప్రభాతవార్త:** గ్రామాల్లో యోగా గురించి ప్రజలకు అవగాహన కలిగించాలని ఎంపీడీఓ విజయలక్ష్మి అన్నారు.గురువారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్న



కారణంగా రోడ్లపై వర్షపు నీరు నిలవకుండా చూచుకోవాలన్నారు.యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెబుతూ మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలని నిర్వహించాలన్నారు.రేషన్‌కార్డులు చేర్పులు..మార్పులు గురించి ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.పారిశుద్యంపై తగిన శ్రద్ద తీసుకోవాలన్నారు.కాల్వల్లో మురుగునీరు తొలగింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు .సమావేశంలో పరిపాలనాధికారి ప్రతాపరెడ్డి, ఈవోపిఆర్‌డి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పఠనం

**పొన్నూరు, మే 22,ప్రభాతవార్త:** అమర్తలూరు మండలం, మోపర్రు గ్రామంలో వేంచేసియున్న శ్రీ రుక్మిణి సత్యభామా సమేత శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయ ప్రాంగణంలో



కొలువై ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయస్వామివారికి హనుమజ్జయంతి సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు జరిగాయి. అర్చకస్వామి బృందావనం వరదాచార్యులు, వెంకటరమణ దీక్షితు, వెంకట శేషసాయి పర్యవేక్షణలో స్వామివారికి కైంకర్యాలను నిర్వహించారు. 108మామిడి పండ్లతో స్వామివారికి అష్టోత్తర శతనామావళి నిర్వహించారు. తమలపాకులతో సహస్రనామార్చన చేశారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. భక్తులకు తీర్ధప్రసాద వినియోగం జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కార్యనిర్వహణాధికారి ఎన్‌వీఎన్ నాగమల్లేశ్వరి పర్యవేక్షణలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో విగ్రహ ప్రతిష్ఠా వార్షికోత్సవం

పొన్నూరు, మే 22,ప్రభాతవార్త: పట్టణంలోని సాయి నగర్‌లో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయిబాబా మంది రంలో విగ్రహ ప్రతిష్ఠా వార్షికోత్సవాన్ని గురు వారం అత్యంత భక ్తిశ్రద్ధలతో నిర్వ హించారు. వార్షి కోత్సవంతో పాటు, గురువారం కూడా రావడంతో భక్తులు పెద్ద ఎత్తున మందిరానికి వచ్చి మొక్కులు తీర్చు కున్నారు. ఈ సందర్భంగా ఓం సాయి... శ్రీసాయి...



జయజయ సాయి...అనే నామస్మరణతో సాయినగర్ మార్మోగిపోయింది. మహిలలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి లక్షమల్లెలార్చన నిర్వహిం చారు. తొలుత స్వామివారికి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. శ్రీ షిరిడి సాయి సేవా మండలి ఛైర్మన్ సర్రాజు మధుసూదనరావు నేతృత్వంలో సభ్యులు భక్తులకు ఏర్పాట్లు చేశారు.

# ఇడి అన్ని హద్దులు దాటేసింది!

## టాస్‌మాక్‌పై దాడి కేసులో 'సుప్రీం' చీవాట్లు



**న్యూఢిల్లీ, మే 22:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అన్ని హద్దులు దాటుతోందని సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. అంతేకాకుండా తమిళనాడు టాస్మాక్ లిక్కర్ కేసు దర్యాప్తునకు సంబంధించి మొత్తం దర్యాప్తుపై స్టే విధిస్తూ ఆదేశాలిచ్చింది. చీఫ్‌జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ అగస్టిన్ జార్జి మాసిహ్‌లోకూడిన బెంచ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థపై భారీ ఎత్తున దాడులకు దిగడంపై సుప్రీం ఆగ్రహం వ్యక్తంచేసింది. తమిళనాడు ప్రభుత్వం దాఖలుచేసిన పిటిషన్లపై ఇడికి సుప్రీం నోటీసులు జారీచేసింది. తమిళనాడు స్టేట్ మార్కెటింగ్ కార్పొరేషన్ ఇడి దాడులను సవాల్‌చేస్తూ పిటిషన్లు దాఖలు చేసింది. దీనితో సుప్రీం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ వేసవి సెలవుల అనంతరం ఈ పిటిషన్లు విచారిస్తామని, ఈలోపు ఇడి తన వివరణ ఇవ్వాలంటూ సీరియస్ అయింది.

లౌకిక నిర్మాణక్రమాన్ని ఇడి చర్యలు అధిగమించి ఉల్లంఘించాయని టాస్‌మాక్‌పై దర్యాప్తు ఇక్కడితో నిలిపివేయాలని ఆదేశించింది. మీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అన్ని హద్దులు దాటింది. ఒక కార్పొరేషన్‌పై ఈ దర్యాప్తు ఎలా చేస్తారు. దేశ లౌకిక క్రమాన్ని మీరు ఉద్దేశ్యపూర్వకంగా ఉల్లంఘిస్తున్నారని బెంచ్‌పై న్యాయమూర్తులు అదనపు సొలిసిటర్‌జనరల్ ఎస్‌విరాజునుద్దేశించి వ్యాఖ్యలుచేసారు. ఎఎస్‌జి బెంచ్ ఆదేశాలను వ్యతిరేకించారు. సుమారు 1000 కోట్లరూపాయలమేర అవినీతి జరిగిందని, ఇడి తన హద్దులను ఎక్కడా అతిక్రమించలేదని, ఈకేసులో కూడా అతిక్రమించలేదన్నారు. సీనియర్ న్యాయవాదులు కపిల్‌సిబాల్, అమిత్ ఆనంద్ తివారిల వాదనలను కూడా బెంచ్ పరిగణనలోనికి తీసుకుంది. ఇడి సుమారు 40ఎఫ్‌ఐఆర్‌లు ఈకేసుల్లో దాఖలుచేసిందని, 2014నుంచి జారీ అయిన లిక్కర్‌షాప్ లైసెన్సులకు సంబంధించి ఇడి రంగప్రవేశంచేసిందన్నారు. టాస్‌మాక్ కేంద్ర కార్యాలయంపై దాడిచేయడం ఎండిని కస్టడీలోకి తీసుకోవడం వంటివి రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమేనని సీనియర్ న్యాయవాదులు చెప్పారు. రాష్ట్ర అధీనంలోని టాస్‌మాక్‌పై మీరెలా దాడిచేస్తారని ప్రశ్నించారు.

మాజీ అటార్నిజనరల్ ముకుల్ రోహత్గి రాష్ట్రం తరపున వాదనలు వినిపించారు. టాస్‌మాక్ అధికారుల ఫోన్లకు సంబంధించి క్లోనింగ్‌చేసిన కాపీలను కూడా తీసుకున్నదని, వారి గోప్యతను ఉల్లంఘించి కోర్టు మార్గదర్శకాలు సైతం బేఖాతరుచేసిందని స్పష్టంచేసారు. అయితే మద్రాసు హైకోర్టు గత ఏప్రిల్‌నెలలో ఇచ్చిన ఉత్తర్వులప్రకారం ఇడి దాడులుచేసిందని వాదించారు.

హైకోర్టు బెంచ్ టాస్‌మాక్‌పై వచ్చిన ఆరోపణలు తీవ్రస్థాయిలో ఉన్నాయని, మనీలాండరింగ్ నిరోధక చట్టంపరిధిలో ఈ కేసు దర్యాప్తు చేయాల్సి ఉందని వాదించారు. అంతకుముందు ఇడి భారీ ఎత్తున అవకతవకలు జరిగాయని, రూ.1000 కోట్లు అక్రమ లావాదేవీలు జరిగాయని, బ్రూవరీలు, బాట్లింగ్ యూనిట్లు సాయంతో లెక్కలు తేలని నగదును దారి మళ్లించారని, అలాగే కాంట్రాక్టులు దక్కించుకోడంకోసం కిక్‌బ్యాక్స్ పెద్దమొత్తంలో అందాయని టాస్‌మాక్‌నుంచి మరింతగా ఆర్డర్లు పొందేందుకు వీలుగా ముడుపులు ముట్టచెప్పారన్నారు.

# ఉత్తరాదిలో వడగండ్ల వాన



## ఢిల్లీలో భారీ వర్షాలకు ఇద్దరు మృతి, 11 మందికి గాయాలు

### విమానంలో కుదుపులతో ఇండిగో అత్యవసర ల్యాండింగ్

**న్యూఢిల్లీ, మే 22:** ఉత్తరాదిరాష్ట్రాల్లో వాతావరణం ఒక్కసారిగా మారడంవల్ల ఢిల్లీ సహా పలు రాష్ట్రాల్లో బలమైన గాలులతోకూడిన వర్షం బీభత్సం సృష్టించింది. ఈ క్రమంలోనే ఢిల్లీ నుంచి శ్రీనగర్‌కు వెళ్తున్న ఓ ఇండిగో విమానం గాల్లో ఉండగా తీవ్ర కుదుపులకు లోనైంది. ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురై కేకలు వేశారు. వెంటనే పైలట్ ఎమర్జెన్సీ ప్రకటించి, సురక్షితంగా ల్యాండ్ చేశారు. కానీ, వడగండ్ల ధాటికి విమానం ముందు భాగం దెబ్బతింది. ఢిల్లీ నుంచి శ్రీనగర్‌కు బయలుదేరిన ఇండిగో విమానంలో 220మందికిపైగా ప్రయాణికులు ఉన్నారు. మధ్యలో ప్రతికూల వాతావరణం కావడం వల్ల ఒక్కసారిగా విమానం తీవ్ర కుదుపులకు లోనయ్యింది. దీంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళలతో అరుపులు, కేకలు వేస్తూ గట్టిగా సీట్లను పట్టుకున్నారు. వెంటనే ఎమర్జెన్సీ ప్రకటించిన పైలట్, శ్రీనగర్ ఎటిసికి సమాచారం ఇచ్చారు. దీంతో విమానం సురక్షితంగా ల్యాండ్ అయ్యేందుకు చర్యలు చేపట్టారు. చివరకు విమానం సజావుగా దిగడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కానీ, విమానం ముందు భాగం తీవ్రంగా దెబ్బతింది. బుధవారం సాయంత్రం 6:30 గంటలకు శ్రీనగర్‌లో విమానం సురక్షితంగా ల్యాండ్ అయినట్లు ఎయిర్‌పోర్ట్ అథారిటీ అధికారి తెలిపారు. దీనిపై ఇండిగో ఓ ప్రకటనను కూడా విడుదల చేసింది. పైలట్, క్యాబిన్ సిబ్బంది ప్రోటోకాల్‌ను అనుసరించి విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేసినట్లు పేర్కొంది. మరోవైపు వర్ష బీభత్సానికి ఢిల్లీలో అనేక ప్రాంతాల్లో చెట్లు, హోర్డింగ్‌లు నేలకొరిగాయి. విద్యుత్ సరఫరాకు ఆటంకం కలిగింది.

చెట్లు, విద్యుత్ స్తంభం మీద పడటంతో వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు మృతిచెందగా 11 మందికి గాయపడ్డారు. లోధిరోడ్ ఫైవంతెన సమీపంలో ట్రైసైకిల్‌పై వెళుతున్న దివ్యాంగుడిపై విద్యుత్ స్తంభం పడటంవల్ల అక్కడికక్కడే మృతిచెందాడు. గోకుల్‌పురి ప్రాంతంలో చెట్టు పడటం వల్ల ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. ముఖర్జీనగర్ సమీపంలో పాదాచారుల వంతెనకు సంబంధించిన ఓ భాగం ఊడిపడటంతో ఆరుగురు గాయపడ్డారు.

మంగోళ్‌పురి ప్రాంతంలో ఓభవంతిలోని బాల్కనీ పడటంతో నలుగురు గాయపడ్డారు. ఢిల్లీ–నోయిడా, ఢిల్లీ–గజియా బాద్, ఢిల్లీ–గురుగ్రామ్ రహదారులపై చెట్లు పడటంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. బలమైన గాలులధాటికి ట్రాక్‌లపై పలు వస్తువులు పడటంతో మెట్రో రైళ్ల సేవలకు ఆటంకం కలిగింది. ఢిల్లీతో పాటు శివారు ప్రాంతాల్లో 60 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయని వాతావరణ శాఖ తెలిపింది.




## సల్మాన్‌నివాసంలోకి చొరబడేందుకు యత్నించిన ఇద్దరి అరెస్టు

**ముంబయి, మే 22:** బాలివుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌నివాసంలోప్రవేశించేందుకు ప్రయత్నించిన ఒకమహిళ మరో వ్యక్తిని ముంబయి పోలీసులు అరెస్టుచేసారు. బాంద్రా వెస్ట్‌లోని గెలాక్సీ అపార్టుమెంట్లలో ఉన్న సల్మాన్‌ఖాన్ నివాసంలోని వీరిద్దరు విడివిడిగా ప్రయత్నాలు చేసినట్లు తేలింది. నిందితులు 23 ఏళ్ల జితేంద్ర కుమార్, 32 ఏళ్ల ఇషాఛాబ్రాగా గుర్తించారు. సింగ్ ఛత్తీస్‌ఘర్‌కు చెందినవాడని ఖాన్ ఇంటిముందు ఉదయం 9.45 గంటలకు తచ్చా డుతూ కనిపించాడని పోలీసులు తెలిపారు. సల్మాన్ సెక్యూరిటీగా ఏర్పాటుచేసిన పోలీస్ వెంటనే అక్కడినుంచి వెళ్లిపోవాలని హెచ్చరిం చాడు. అసహనంతో ఈ నిందితుడు తన మొబైల్‌ఫోన్‌ను నేలకేసి కొట్టినట్లు తెలుస్తోంది. తిరిగిసాయంత్రం గెలాక్సీ అపార్టుమెంట్‌లోకి అదే అపార్టుమెంట్‌లో నివసిస్తున్న ఒక వ్యక్తి కారులో వచ్చాడు. అయితే పోలీసులు మళ్లీ ఆతడిని నిలువరించారు. ఈసారి బాంద్రా పోలీ సులకు ఆతడిని అప్పగించారు. ఇంటరాగే షన్‌లో సింగ్ తాను సల్మాన్‌ను కలవాలని భావించానని, పోలీసులు అడ్డుకున్నారని, ఎలాగైనా కలిసేనెపంతోనే తాను భనంలోకి ప్రవేశించానని అన్నారు. ఆ తర్వాతరోజు ఇషా చాబ్రా అనే మహిళా ఇదేవిధంగా తెల్లవారుఝామున 3.30 గంటలకు ప్రయత్నించింది. అపార్టుమెంట్ లిఫ్ట్‌వరకూ రాగలిగిందని అక్కడ నిలిపివేసామన్నారు. అక్రమంగా ఇతరుల ఇళ్ల లోకి ప్రవేశించే ప్రయత్నం కింద వారిద్దరిని అరెస్టుచేసి కేసునమోదుచేసినట్లు తెలిపారు. గత ఏడాది ఏప్రిల్ 14వ తేదీనుంచి కూడాసల్మాన్ ఖాన్ హైసెక్యూరిటీలో కొనసాగుతున్నారు. బైక్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు సల్మాన్‌ఖాన్ గెలాక్సీ అపార్టుమెంట్లవద్ద కాల్పులుజరపడంతో సెక్యూరిటీ పెంచారు. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందినవారే ఈ పనిచేసారని అప్పట్లో పోలీసులు భావించారు. 2023లో ఎన్‌ఐఎ బిష్ణోయ్‌గ్యాంగ్ టార్గెట్‌చేసిన టాప్ పదిమందిలో ఖాన్ ఉన్నాడని వెల్లడించింది.

# జెవిష్ మ్యూజియంలో ఇద్దరు ఇజ్రాయెల్ ఎంబసీ సిబ్బందిపై కాల్పులు

**వాషింగ్టన్,మే 22:** వాషింగ్టన్‌లోని ఇజ్రాయెల్ రాయభార కార్యాలయంలో ఇద్దరు సిబ్బందిపై ఆగంతకులు కాల్పులు జరపడంతో వారు చనిపోయారు. జెవిష్ మ్యూజియంలో జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొన్న సందర్భంగా ఈ కాల్పులు జరపడంతోపాటు ఆగంతకుడు పాలస్తీనాకు స్వేచ్ఛ నివ్వాలంటూ గట్టిగా అరిచినట్లు తేలింది. వెంటనే అప్రమత్తం అయిన సిబ్బంది ఆగంతకుడిని అరెస్టుచేసింది. ఇజ్రాయెల్ విదేశాంగమంత్రి గిడియాన్ సార్ మృతులు యారోన్ లిసిన్‌స్కీ, సారా మిల్‌గ్రిమ్‌లుగా గుర్తించి టనట్లు తెలిపారు. లిషిన్‌స్కీ ఒక రీసెర్చి అసిస్టెంట్ అని మిల్‌గ్రిమ్ బృందాలను ఇజ్రాయల్‌కు పంపించడం, పర్యటనలకు ప్రణాళికలు వేస్తారని తెలిపారు. వాషింగ్టన్‌లోని జెవిష్ మ్యూజియంలో జరిగిన కార్యక్రమంనుంచి వెళ్లిపోతుండగా నలుగురు ఉన్న గ్రూప్‌వైపునకు దూసుకువచ్చి కాల్పులుజరిపాడని మెట్రోపాలిటన్ చీఫ్ పమేలా స్మిత్ చెప్పారు. చికాగోకు చెందిన ఎలియాస్



రోడ్రిగ్‌గా ఆగంతకుడిని గుర్తించారు. కాల్పులకు ముందు మ్యూజియం బయట తచ్చాడినట్లు పరిశీలనలో తేలింది. కాల్పులుజరిపిన వెంటనే ఈ కార్యక్రమంలో పాల్గొన్న సెక్యూరిటీ ఆతడిని వెంటనే పట్టుకున్నదని పమేలాస్మిత్ చెప్పారు. పాలస్తీనాకు స్వేచ్ఛ ఇవ్వండి, స్వేచ్ఛను ఇవ్వండి అంటూ గట్టిగా అరిచాడన్నారు.

ప్రస్తుతం ఎలాంటి ముప్పు లేదని శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం లేదన్నారు. ఈ దాడితో ఇజ్రాయెల్ దౌత్యకేంద్రానికి భద్రతను పెంచారు. విద్వేషం, విప్లవభావాలకు అమెరికాలో తావులేని ఈ దాడి సమాచారం తెలిసిన అధ్యక్షుడు ట్రంప్ తన ట్రూత్ సోషల్‌మీడియాలోపేర్కొన్నారు. హోంల్యాండ్ సెక్యూరిటీకార్యదర్శి క్రిస్టి నియోమ్ వీరి మరణాలను ధృవీకరించారు. ఎఫ్‌బిఐ క్షేత్ర కార్యాలయానికి సమీపంలోనేజెవిష్ మ్యూజియం ఉందని, అక్కడ జరిగిన కార్యక్రమంలోనే ఈ కాల్పులు జరిపినట్లు తెలిపారు. అటార్నిజనరల్ పామ్ బోండి మాట్లాడుతూ తాను మాజీ జడ్జి జీయనైన్ పిర్రోతో కలిసి ఆకార్యక్రమంలోనే ఉన్నానని తెలిపారు. అమెరికాలో ఇజ్రాయెల్ రాయబారి డ్యానీ డానన్ మాట్లాడుతూ ఈ చర్యలు దుర్మార్గానికి పరాకాష్ట అని తెలిపారు. ఈ కాల్పులకు ప్రత్యేక కారణం అంటూ ఏదీ కనిపించలేదని పోలీసులు తెలిపారు. అయితే చనిపోయిన ఇద్దరిలో మహిళా ఇజ్రాయెల్ ఎంబసీలో పనిచేస్తున్న అమెరికా దేశస్తురాలని, పురుషుడు మాత్రం ఇజ్రాయెల్ దేశస్తుడని మాజీ రాయబారి మైక్ హెర్జోగ్ తెలిపారు.

## బ్రిక్స్‌బ్యాంకులో ఆఫ్రికాదేశం అల్జీరియాకు సభ్యత్వం!

**న్యూఢిల్లీ, మే 22:** ఆఫ్రికా ఖండంలో పెద్దదేశంగా ఉన్నఅల్జీరియా బ్రిక్స్‌బ్యాంకు న్యూడెవలెప్‌మెంట్ బ్యాంకులో సభ్యదేశంగాచేరింది. బ్రెజిల్, రష్యా, ఇండియా,చైనా, దక్షిణాఫ్రికాల కూటమితో ఏర్పాట యిన బ్రిక్స్‌బ్యాంకు చైనాలోని బీజింగ్ ప్రధాన కార్యాలయంగాపనిచేస్తోంది. 2015లో ఏర్పాటయిన ఈ బ్యాంకులో మరికొన్ని దేశాలకు సభ్యత్వం కల్పించాలని బ్రిక్స్ భావించింది. అంతర్జాతీయ ఆర్థిక వేదికగా మారుతున్న బ్రిక్స్ బ్యాంకు అంటే ఎన్డీబీకి అధ్యక్షురాలిగా దిల్మా రౌసెఫ్ కొనసాగుతున్నారు. అల్జీరియా సభ్యదేశంగా చేరేందుకు అవసరమైన డిపాజిట్లుచేసిందని ఆమెవివరించారు. ఉత్తర ఆఫ్రికా ఖండంలో ప్రధాన ఆర్థిక వ్యవస్థ కలిగిన అల్జీరియా ఇపుడు ఎన్డీబీలో భాగస్వామ్యదేశంగా మారిందన్నారు. అల్జీరియా ఆర్థిక మంత్రి అబ్దెల్‌కరీమ్ బౌజ్‌రెడ్ మాట్లాడుతూ ఎన్డీబీలో సభ్యత్వం పొందడం మంచి పరిణామం అన్నారు. అంతర్జాతీయ అభివృద్ధిలో ఇపుడుతాముసైతం కీలకంగా మారుతున్నట్లు ఆయన అన్నారు. వర్ధమాన మార్కెట్ ఆర్థికవ్యవస్థలు, అభివృద్ధిచెందుతున్న దేశాల్లో మౌలికవనరులు, ఆర్థికపరిష్కారాలను అందించేందుకు ఏర్పాటుచేసిన బ్యాంకులో తాము భాగస్వాములు కావడం ఆనందంగా ఉందన్నారు.

# మోడీ 3.0 యేడాదిపూర్తి సందర్భంగా పాదయాత్రలు, మెగార్యాలీలు



**న్యూఢిల్లీ, మే 22:** ప్రధాని నరేంద్రమోడీ ముచ్చటగా మూడోసారి ప్రధాని బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా బిజెపి పెద్దఎత్తున ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాలను రూపొందించింది. జూన్9వ తేదీతో ప్రధానిమోడీ బాధ్యతలుస్వీకరించి సంవత్సరం అవుతున్న సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో మెగా ర్యాలీలు, పాదయాత్రలు చేపట్టాలనినిర్ణయించింది. ఇందుకోసం అధికారపార్టీ కార్యకర్తలు, నాయకులు, మంత్రులతో కమిటీలను ఏర్పాటు చేసి నిర్దిష్టమైన ప్రణాళికలు వేసింది. కేంద్ర మంత్రులు సుమారు 20నుంచి 25 కిలోమీటర్ల మేర ప్రతినిత్యం పాదయాత్రలుచేస్తారు. ప్రతి వారంలో రెండు రోజులు ఈ పాదయాత్రలుంటాయి. మంత్రులు తమతమపార్లమెంటరీ నియోజకవర్గాల్లో ఈ పాదయాత్రలు నిర్వహిస్తారు. కొందరు సీనియర్ బిజెపి నాయకులు కూడా ఈ పాదయాత్రల్లో పాల్గొంటారు. అలాగేనరేంద్రమోడీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి జూన్9వ తేదీనాటికి 11 ఏళ్లు పూర్తి చేసుకుంటారు.

దేశవ్యాప్తంగా ఈసందర్భాన్ని పురస్కరించుకుని ర్యాలీలు నిర్వహించాలని పార్టీ ఆదేశించింది. ప్రభుత్వ సంక్షేమపథకాలు, ఆపరేషన్ సింధూర్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రశిబిరాలను ధ్వంసంచేయడం ప్రధానిమోడీ తాజాగా ప్రకటించిన దేశవ్యాప్త కులగణన వంటివిప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించారు. అలాగే జూన్9వ తేదీ ప్రధానిమోడీ జ్ఞాన భారతమ్ మిషన్‌ను ప్రారంభించనున్నారు. కోటికిపైగా ఉన్న పురాతన తాళపత్ర గ్రంధాలను డిజిటైజ్ చేయాలని నిర్ణయించారు.

# యూట్యూబర్ జ్యోతికి మరో 4రోజులు రిమాండ్



## భారత్‌లోని బ్లాకౌట్ వివరాలు పాక్‌కు చేరవేత

### ఒడిశాలోని పూరి, కోణార్క్ ఆలయాలు చిత్రించిన జ్యోతి

**న్యూఢిల్లీ,మే 22:** పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ అధికారులతో సంబంధాలున్నట్లు ఎన్‌ఐఎ విచారణలో ఒప్పుకున్న యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాకు హిసార్ జిల్లా కోర్టు మరో నాలుగు రోజుల రిమాండ్‌పొడిగించింది. ఆపరేషన్ సింధూర్ సమయంలోకూడా ఆమె ఐఎస్‌ఐతో టచ్‌లో ఉంటూ బ్లాకౌట్ వివరాలు అందించింది. ఐదు రోజులపాటు జ్యోతిని విచారించిన ఎన్‌ఐఎ అధికారులు ఆమెను నుంచి కీలక సమాచారం రాబట్టారు. అలాగే ఆమె సింగపూర్, బ్యాంకాక్ ట్రిప్‌లకు సౌదీకిచెందిన వెగో అనే ట్రావెల్ సంస్థ స్పాన్సర్‌చేసిందని దర్యాప్తులో తేలింది. మరోవైపు ఆమె పోలీసు కస్టడి ముగియగా జ్యోతిని హిసార్ కోర్టులో పోలీసులు హాజరుపరిచారు. జ్యోతిని మరికొన్నిరోజులు పోలీస్ కస్టడీకి ఇవ్వాలన్న పోలీసుల వాదనలను పరిగణనలోకి తీసుకున్న హిస్సార్ జిల్లా కోర్టు మరో 4 రోజుల పాటు ఆమెకు పోలీస్ రిమాండ్ విధించింది. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ అధికారులతో టచ్‌లో ఉన్న జ్యోతి భారత్‌లో బ్లాకౌట్ సమాచారాన్ని సైతం పాక్‌కు చేరవేసింది. భారత్‌పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న నాలుగు రోజుల పాటు దిల్లీలోని పాక్ హైకమిషన్ సిబ్బంది ఎషాన్ ఉర్ రహీమ్ అలియాస్ డానిష్‌తో టచ్‌లో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్ మల్హోత్రాను ఒక మంచి అసెట్‌గా వాడుకున్నట్లు తేలింది. మరోవైపు, జ్యోతి మల్హోత్రా కేసులో లాగినకొద్దీ డొంకకదులుతోంది. జ్యోతి ఒడిశాలోని పూరి ఆలయంతో పాటు ప్రపంచ ప్రఖ్యాత కోణార్క్ ఆలయాన్నికూడా సందర్శించినట్లు పూరి క్రైమ్ బ్రాంచ్ ఐజీ సార్థక్ సడంగీ తెలిపారు. ఈమేరకు ఒడిశాకుచెందిన యూట్యూబర్ ప్రియాంకను విచారించగా వెలుగులోకి వచ్చిందన్నారు. ప్రియాంక జ్యోతిని పూరి, చిలికా, కోణార్క్‌కు తీసుకెళ్లానని ఒప్పుకుందని ఐజీ వెల్లడించారు. కాగా, వారి ఇద్దరు తీసిన వీడియో ఫుటేజీపై దర్యాప్తు కొనసాగుతోంది. దీంతో జ్యోతి ప్రియాంక మధ్య ఉన్న సంబంధం, జ్యోతి నుంచి ప్రియాంకకు ఏమైనా ఆర్థిక ప్రయోజనాలు లభించాయా, వారు ట్రావెల్ టికెట్లు ఎలా కొనుగోలు చేశారు, వారికి మరెవరితోనైనా సంబంధాలు ఉన్నాయా అనే కోణం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# వక్ఫ్‌సవరణ చట్టంపై సుప్రీం తీర్పు రిజర్వు

**న్యూఢిల్లీ, మే 22:** వక్ఫ్ సవరణ చట్టం2025ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడంపై తీర్పును రిజర్వ్ చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్ ధర్మాసనం కేంద్ర తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, పిటిషనర్ల తరపున న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ సింఘ్వి వాదనలను మూడురోజుల పాటు విన్నది. అనంతరం తీర్పును సీజేఐ జస్టిస్ గవాయ్ ధర్మాసనం రిజర్వ్ చేస్తున్నట్లు గురువారం వెల్లడించింది. వాదనల సమయంలో కేంద్రప్రభుత్వం వక్ఫ్ చట్టాన్ని గట్టిగా సమర్థించింది ఆ చట్టాన్ని నిలిపివేయలేమని కోర్టుకు తెలిపింది. వక్ఫ్‌అనేది లౌకికభావన అని, ఇస్లాంలో భాగం కాదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టుకు తెలిపారు. ప్రభుత్వ భూమిపై ఎవరికీ హక్కు ఉండదని అన్నారు. ప్రభుత్వానికి చెందిన ఆస్తిని వక్ఫ్‌గా ప్రకటిస్తే ప్రభుత్వం ఆ ఆస్తిని కాపాడుకోగలదని గతంలో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు చెబుతోందని గుర్తుచేశారు. చట్టపరమైన, రాజ్యాంగ సూత్రాల నుంచి పూర్తిగా నిష్క్రమించిన చట్టంగా వక్ఫ్ చట్టాన్ని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వర్ణించారు. న్యాయరహిత ప్రక్రియ ద్వారా వక్ఫ్‌ను స్వాధీనం చేసుకునేందుకు ఒక మార్గమని అన్నారు. వక్ఫ్ ఆస్తులను స్వాధీనం చేసుకోవాలన్న ఆలోచనతోనే సవరణ చట్టంలో పలు నిబంధనలను రూపొందించారని ఆరోపించారు. ప్రస్తుతదశలో మూడుకీలక అంశాలపై మధ్యంతర ఉత్తర్వులు కోరారు. న్యాయస్థానాలు వక్ఫ్ ఆస్తులుగా ప్రకటించిన వాటిని డీనోటిఫై చేసే అధికారం ,కేంద్ర వక్ఫ్ కౌన్సిల్, రాష్ట్ర వక్ఫ్ మండళ్ల కూర్పు, ప్రభుత్వ భూమిని వక్ఫ్ ఆస్తిగా పేర్కొనడంపై తలెత్తిన వివాదంలో కలెక్టర్ విచారణ జరిపితే దానిని వక్ఫ్ ఆస్తిగా పరిగణించకపోవడం. పార్లమెంటు ఉభయ సభల ఆమోదం, ఆ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సమ్మతితో వక్ఫ్ సవరణ చట్టం2025 ఇటీవల అమల్లోకి వచ్చింది. వక్ఫ్ బిల్లుపై లోక్‌సభలో 14 గంటలకుపైగా చర్చ జరిగింది. అనంతరం సవరణలవారీగా ఓటింగ్ ప్రక్రియ నిర్వహించగా బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232మంది సభ్యులు ఓటేశారు. రాజ్యసభలో అనుకూలంగా 128 మంది, వ్యతిరేకంగా 95 మంది సభ్యులు ఓటేశారు.

## కేరళలో విజృంభిస్తున్న కరోనా!

### ఒక్కనెలలోనే 182 కేసులునమోదు

**తిరువనంతపురం, మే 22:** కరోనా మళ్లీ విజృంభిస్తోంది. కరోనా మహమ్మారి కేరళకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. రోజురోజుకు కొవిడ్ కేసులు పెరుగుతుండడంతో ఆ రాష్ట్ర అధికార యంత్రాంగం ఆందోళనకు గురవుతుంది. ఒక్క మే నెలలోనే కేరళలో 182 కొవిడ్ కేసులు నమోదయ్యాయని ఆ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ వెల్లడించారు. అత్యధికంగా కొట్టాయం జిల్లాలో 57 కేసులు నమోదైనట్లు తెలిపారు. ఎర్నాకుళంలో 34, తిరువనంతపురంలో 30 కేసులు ఉన్నట్లు చెప్పారు. కేరళలో కొవిడ్ కేసుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జలుబు, దగ్గు, శ్వాస సంబంధిత లక్షణాలతో బాధపడేవారు తప్పసరిగా మాస్క్ ధరించాలని వీణా జార్జ్ అన్నారు. మరోవైపు మహారాష్ట్రలో జనవరి నుంచి ఇప్పటివరకు నమోదైన కొవిడ్ కేసుల్లో ఇద్దరు మరణించినట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖ ప్రకటించిన సంగతి తెలిసిందే. మరణించిన వారిలో ఒకరికి క్యాన్సర్ ఉన్నట్లు పేర్కొంది. జనవరి నుంచి మొత్తం 6,066 స్వాబ్ టెస్టులు చేయగా, 106 కేసులు పాజిటివ్ నిర్ధారణ అయ్యాయన్నారు.

వీరిలో 101 మంది ముంబయికి చెందిన వారు కాగా, మిగిలిన వారు పుణె, థానే, కొల్హాపూర్ చెందినవారుగా పేర్కొంది. ప్రస్తుతం రాష్ట్రంలో 52 కేసులు పాజిటివ్ కేసులు ఉన్నట్లు, వారిలో 16మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లుగా ఆరోగ్యశాఖ చెప్పింది. మే 19నాటికి దేశవ్యాప్తంగా 257 కొవిడ్ కేసులు ఉన్నట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది.

# జమ్ముకాశ్మీర్‌కు తక్షణమే రాష్ట్రహోదా కల్పించాలి



## ముఖ్యమంత్రిని కలిసిన టిఎంసి ప్రతినిధిబృందం

**శ్రీనగర్, మే 22:** జమ్ముకాశ్మీర్‌కు తక్షణమే రాష్ట్రహోదా కల్పించాలని తద్వారా స్థానిక ప్రభుత్వాలకు సాధికారత ఏర్పరిచినట్లవుతుందని తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన ప్రతినిధి బృందం స్పష్టంచేసింది. టిఎంసికి చెందిన ఐదుగురు సభ్యులబృందం ముఖ్యమంత్రి ఓమర్ అబ్దుల్లాను కలిసి చర్చలు జరిపింది. జమ్ముకాశ్మీర్‌ప్రజల చిరకాల కాంక్ష రాష్ట్రహోదా సాధించుకోవడమేనని, తక్షణమే జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్రహోదా కల్పించాలనివారంతా అన్నారు. టిఎంసి రాజ్యసభ ఎంపి సాగరికాఘోష్ ముఖ్యమంత్రిని కలిసిన వివరాలను వెల్లడించారు. ఎన్నికైన ప్రజాప్రభుత్వానికి రాజ్యాంగ అధికారణల ప్రకారం స్వయంపాలిత అదికారాలు కల్పించాలని, అందుకు రాష్ట్రహోదా ఒక్కటే మార్గమని అన్నారు. జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్రహోదా కల్పించాలన్న డిమాండ్‌కు టిఎంసి సంపూర్ణ మద్దతునిస్తుందని, కాశ్మీర్‌ప్రజల సంక్షేమం అభ్యున్నతి, అభివృద్ధిని కోరుకునే ప్రజలకు తక్షణమే రాష్ట్రహోదా ఉండాలని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఓమర్ అబ్దుల్లాతో 90 నిమిషాలపాటు చర్చలు జరిపినట్లు ఎంపి సాగరికా ఘోష్ తెలిపారు. ముఖ్యమంత్రితో అత్యంత సామరస్య వాతావరణంలో చర్చలుజరిగాయని, సరిహద్దుగ్రామాల్లోని ప్రజల సమస్యలపైనా చర్చించినట్లు తెలిపారు. పూంఛ్, రాజౌరి, యూరి జిల్లాలోని సరిహద్దుగ్రామాల ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని వారన్నారు. పాకిస్థాన్‌చేస్తున్న కాల్పులు, ప్రయోగిస్తున్న మోర్టార్లతో ఎన్నో ఇళ్లు ధ్వంసం అయ్యాయని పహల్గాం ఉగ్రదాడికంటే వీరి సమస్యలు మరింత ఎక్కువ ఉన్నట్లుగా కనిపిస్తోందని సాగరికా ఘోష్ తెలిపారు. సరిహద్దు గ్రామాలప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించేందుకు కృషిచేయాలని వారుసూచించారు. వైద్యసాయం, పాఠశాలలు, కళాశాలలు పునర్నిర్మాణం, మృతులకుటుంబాలకు పరిహారంవంటివి అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పరిధిలో శాయశక్తులా సాయంచేస్తున్నట్లు తెలిపారు. ఓమర్ అబ్దుల్లా ప్రభుత్వం ఇందుకోసం తక్షణమే స్వయంసాధికారత సమకూర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. టిఎంసి ప్రతినిధిబృందం ముఖ్యమంత్రితో చర్చల అనంతరం సరిహద్దుల్లోని పూంఛ్ జిల్లాకు వెళ్లింది.

## అత్యంత శక్తిమంతమైన ఖండాంతర అణు క్షిపణిని పరీక్షించిన యుఎస్

**వాషింగ్టన్, మే 22:** అమెరికా అత్యంత శక్తిమంతమైన ఖండాంతర అణు క్షిపణి మినిట్‌మ్యాన్–3ను పరీక్షించింది. ఓ పక్క అధ్యక్షుడు ట్రంప్ మిసైల్ డిఫెన్స్ వ్యవస్థ గోల్డెన్‌డోమ్ నిర్మిస్తున్నట్లు ప్రకటించిన వేళ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం విశేషం. కాలిఫోర్నియాలోని వాన్డెన్‌బెర్గ్ స్పేస్ బేస్‌లో ఈ పరీక్ష జరిగింది. ఈ క్షిపణి గంటలకు 15,000 వేగంతో.. 4,200 కిలోమీటర్లు ప్రయాణించింది. చివరికి మార్షల్ ఐల్యాండ్స్‌లోని అమెరికా స్పేస్ అండ్ మిసైల్ డిఫెన్స్ కమాండ్‌కు చెందిన బాలిస్టిక్ డిఫెన్స్ టెస్ట్ ప్రదేశానిరి చేరింది. ఈ పరీక్షపై అమెరికా గ్లోబల్ స్ట్రయిక్‌కమాండ్ జనరల్ థామస్ బుస్సెరీ ఓ ప్రకటన విడుదల చేశారు. 'ఈ ఐసిబిఎం పరీక్ష అమెరికా సన్నద్ధతకు, శక్తికి చిహ్నం' అని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలకు.. ఈపరీక్షి ఎటువంటి సంబంధం లేదని పేర్కొన్నారు. రొటీన్‌లో భాగంగానే ఇది జరిందనిచెప్పారు. మినిట్‌మ్యాన్–3లో అత్యంత శక్తిమంతమైన మార్క్–21 రీఎంట్రీ వెహికల్ ఉంటుంది. దీనిలో న్యూక్లియర్ పేలోడ్‌ను అమర్చవచ్చు. గతంలో పలుమార్లు దీని శక్తి సామర్థ్యాలను అమెరికా పరీక్షించింది. గతేడాది నవంబరులో ట్రంప్ విజయానికి ముందు కూడా ఒకసారి పరీక్షించారు. వాస్తవానికి మినిట్‌మ్యాన్ క్షిపణి 1970ల నాటిది. దీనిని సెంటెనిల్ సిస్టమ్‌తో భర్తీ చేయాలని అమెరికా భావిస్తోంది. కానీ, మినిట్‌మ్యాన్–3మాత్రం అమెరికా వాయుసేన అత్యంత నమ్మకమైన క్షిపణిగా భావిస్తోంది. భవిష్యత్తులో అమెరికా గగనతలంలోకి ఏ క్షపణీ ప్రవేశించకుండా, ఏ అణ్వాయుధమూ సమీపించకుండా 'గోల్డెన్ డోమ్' అనే అత్యంత ఆధునిక రక్షణ వ్యవస్థ నిర్మించేందుకు అగ్రరాజ్యం శ్రీకారం చుట్టింది.

23-5Pg6exHMNWJQE.qxd:23-5Pg6exHMNWJQE.qxd 01/01/01 9:15 AM Page 1



## మాజీ మంత్రి పెద్దిరెడ్డికి హైకోర్టులో లభించని ఊరట

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి హైకోర్టులో బుగ్గమఠం భూముల విషయంలో ఊరట లభించలేదు. దేవాదాయశాఖ ఇచ్చిన నోటీసులపై ఏమైన అభ్యంతరాలు ఉంటే ఆ శాఖకు చెందిన అపిలేట్ ట్రిబ్యునల్‌కు వెళ్లాలని హైకోర్టు సూచించింది.

కాగా, తిరుపతికి సమీపంలోని ఎంఆర్ పల్లిలో ఉన్న బుగ్గమఠంకు చెందిన 3.88 ఎకరాల ప్రభుత్వ భూమిని వైసీపీ కీలక నేత పెద్ది రెడ్డి కబ్జా చేసినట్లు అధికారులు గుర్తించారు. అయితే, ఆ భూములను ఖాళీ చేయాలని పెద్ది రెడ్డికి దేవాదాయశాఖ నోటీసులు ఇచ్చింది. అయితే, బుగ్గమఠం భూముల విషయంలో దేవా దాయ శాఖ జోక్యం చేసుకోకుండా స్టే ఇవ్వాలని కోరుతూ హైకోర్టులో పెద్ది రెడ్డి పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ పై విచారణ నిర్వహించిన హైకోర్టు.. దేవాదాయ శాఖ ఇచ్చిన నోటీసులపై అభ్యంతరాలు ఉంటే ఆ శాఖకు సంబంధించిన ట్రిబ్యునల్‌కు వెళ్లాలని సూచించింది.

## జగన్‌కు ఎక్కడో భయం పట్టుకుంది: మంత్రి పయ్యావుల కేశవ్

**అనంతపురం, మే 22, ప్రభాతవార్త బ్యూరో :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఎక్కడో భయం పట్టుకుందని, వైఎస్ జగన్ మాట్లాడితే రాష్ట్ర ప్రభుత్వానికి నాలుగు సలహాలు ఇస్తారు అనుకుంటే ప్రభుత్వంపై ఆరోపణలు చేసేందుకే సరిపోతుంది. రాష్ట్రంలో వైసిపి పాలనలో ఆర్థిక విధ్వంశానికి పాల్పడ్డారని వారి పాలన చేసిన అప్పులకు వడ్డీలు కట్టేందుకే ఇప్పుడు అప్పులు చేస్తున్నామని, ఏడాది పాలనలో చంద్రబాబు ఎంతో అప్పులు చేశారని ఎలా చెబుతారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రశ్నించారు. అప్పులు కటలేక వైసీపీ పాలనలో కేంద్ర పథకాలను నిలుపుదల చేస్తే ఆ అప్పులన్నీ ఇప్పుడు చెల్లించి ఎన్నో కేంద్ర పథకాలను కొనసాగిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. గురువారం అనంతపు రంలో జరిగిన మీడియా సమావేశంలో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై చేసిన పలు ఆరోపణలపై స్పందించారు.

ఐదేళ్ల పాలనలో 10 లక్షల కోట్లకు పైగా అప్పు చేశారు అని, రూ. 3.5 లక్షల కోట్లు బిల్లులు పెండింగ్‌లో పెట్టారు అని, 94 కేంద్ర ప్రభుత్వ పథకాలు వైసిపి పాలనలో నిలుపుదల చేశారని ఆయన ఆరోపిం చారు. విలేకరుల సమావేశంలో అనం తపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి రైతు ఉద్యమ గేయ రచయిత బొప్పన విజయకుమార్‌ది అరుదైన వ్యక్తిత్వం

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి సాంస్కృతిక చైతన్య వేదిక అధ్యక్షుడు, అమరావతి రైతు ఉద్యమ గేయ రచయిత, రేపటి కోసం సామాజిక సేవాసంస్థం వ్యవస్థాపకులు, విశ్రాంత పోలీసు అధికారి బొప్పన విజయ కుమార్ సంస్మరణ సభ మంగళగిరి ఇప్పటంరోడ్లో గల వరుణ్ రెసిడెన్సీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై జరిగింది. ఈ సభకు అమరావతి సాంస్కృతిక చైతన్య వేదిక కార్యదర్శి పి.వి. రమణ అధ్యక్షత వహించారు. సభలో పలు సాహిత్య, సాంస్కృతిక, రైతు, కళా రంగాల నాయకులు, విశ్రాంత పోలీసు అధికారులు పాల్గొని విజయకుమార్‌కి నివాళులు అర్పించారు. సిపియం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యమాలను అణచివేసే పోలీసు వృత్తిలో వున్నప్పటికీ ప్రజా ఉద్యమాలను ప్రోత్సహించే మానవీయ కోణం విజయకుమార్ లో చూశానన్నారు. రాజధాని ఐక్య కార్యాచరణ సమితి బాధ్యులు పువ్వాడ సుధాకర్ మాట్లాడుతూ అమరావతి రైతు ఉద్యమంలో విజయ కుమార్ పాత్ర ఎంతో కీలకమైందన్నారు. ప్రజానాట్యమండలి పూర్వ కార్యదర్శి కాళిదాసు మాట్లాడుతూ కళాకారులకు విజయకుమార్ అందించిన సహకారాన్ని చాలా ఆర్ద్రంగా చెప్పారు. నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్య



దర్శి కలిమిశ్రీ మాట్లాడుతూ పత్రిక నిర్వహణలో తనకు ఎంతో స్వేచ్ఛనిచ్చేవారన్నారు. విజయకుమార్ రాసిన సంపాదకీయాలు ఎంతో స్ఫూర్తి వంతంగా వుండి, మేధావుల్ని సైతం కదిలించాయన్నారు. పజానాట్యమండలి కార్యదర్శి అన్ కుమార్, అమరావతి పరిరక్షణ సమితి అధ్యక్షుడు పి.వి.మల్లికార్జునరావు, మంగళగిరి బుద్ధవిహార వ్యవస్థాపకుడు రేకా కృష్ణార్జునరావు తదితరులు పాల్గొని విజయకుమార్‌తో వున్న అను బంధాన్ని గుర్తు చేసుకున్నారు.

విజయకుమార్ కుమార్తెలు సునీలా శ్రీనివాసిని, నీలిమా దుర్గ మాట్లాడుతూ ఇంతమంది మేధావుల అభిమా నాన్ని సంపాదిం చుకున్న నాన్నకు కూతుర్లుగా పుట్టడం ఎంతో గర్వకారణం గా వుందన్నారు. ఈ సభలో ప్రజాగాయకులు పి.వి.రమణ, లెనీనా, రంగం రాజేష్, కంచర్ల కాశయ్య పాడిన పాటలు అందరి మనసుల్ని కదిలించాయి.

## ఘనంగా హనుమ జయంతి వేడుకలు



**శ్రీకాళహస్తి,మే 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలోని స్వామి గర్భగుడికి వెళ్లు వాకిళ్ళ మెట్ల వద్ద వెలసిన ఆంజనేయ స్వామి విగ్రహానికి వడమాల, తమలపాకుల మాలలతో ముస్తాబు చేసారు. కాగా ఆలయంలోని16కాళ్ళ మండపంలో వెలసిన హనుమాన్ విగ్రహం వద్ద అర్చకులు తులసీ సారథ్యంలో భారీ ఎత్తున పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు.

**అక్కుర్తి ఆలయంలో రథోత్సవం:** శ్రీకాళహస్తికి సమీపంలోని అక్కుర్తి గ్రామంలో వెలసిన అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు, రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మెన్ జూలుగంటి మురళీగుప్తా దంపతుల సారథ్యంలో సువర్చల సమేత ఆంజనేయస్వామి కళ్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. రాత్రి కళ్యాణోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ మురళీ గుప్తా పేదలకు సహాపంక్తి భోజనాలు ఏర్పాటు చేసారు. రథోత్సవంలో రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా ఆనందకుమార్ బిజెపికి చెందిన మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఊరేగింపు:** హనుమజ్జయంతి సందర్భంగా ఆదివారం రాత్రి హనుమాన్ చిత్రపటాన్ని ఊరేగించారు. ఊరేగింపు పట్టణ ప్రధాన వీధుల్లో సాగింది. భక్తులు విశేష హారతులందించారు.

## అమరావతికి మొదటి విరాళం

**శ్రీకాళహస్తి,మే 22 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమరావతి రాజధాని నిర్మాణానికి శ్రీకాళహస్తి నుంచి విరాళాలను సేకరించాలని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. గురువారం ఎంఎల్‌ఏ పిలుపు మేరకు తెలుగుదేశం నాయకుడు పోలూరు శ్రీనివాసులురెడ్డి విరాళాన్ని అందించారు. అమరావతి నిర్మాణంలో ప్రతి కార్యకర్తల భాగస్వాములు కావాలని మినీమహానాడు సందర్భంగా సుధీర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. దాంతో శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామంలో శ్రీనివాసులు రెడ్డి రూ.10వేలు విరాళాన్ని సుధీర్‌రెడ్డికి అప్పగించారు. వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రతి కార్యకర్త తనకు తోచిన విధంగా విరాళాన్ని అందించి సహాకరించాలని కోరారు. శ్రీకాళహస్తి నుంచి ప్రారంభమైన విరాళాల సేకరణలో రాష్ట్ర ప్రజలందరూ భాగస్వాములు కావాలని సుధీర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. ప్రతి సహాకరిస్తే రాజధాని



సుధీర్‌రెడ్డికి విరాళం అందిస్తున్న పోలూరు శ్రీనివాసులురెడ్డి

నిర్మాణం కష్టసాధ్యం కాదని రాజధాని నిర్మాణంలో తన నియోజకవర్గం కీలకం కావాలని తన జన్మదిన సంబరాల సందర్భంగా కార్యకర్తలు, ద్వితీయశ్రేణి నాయకులకు పిలుపు నిచ్చారు.

## మహానాడు ఏర్పాట్లపై నేతల భేటీ

**నెల్లూరు రూరల్, మే 22, ప్రభాతవార్త:** ఈనెల 27, 28, 29 తేదీల్లో కడపలో నిర్వహించనున్న మహానాడు ఏర్పాట్లపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, సమన్వయ కమిటీ కోకన్వీనర్ పల్లా శ్రీనివాస్, కమిటీ సభ్యులు, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి , ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఎంఎల్‌ఏ అమర్నాథ్ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. కడపలోని శ్రీనివాస్ రెడ్డి నివాసంలో భేటీ అయిన నేతలు ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు వసతులు కల్పనపై మాట్లాడారు. మరో నాలుగు రోజులే ఉన్నందున ఏర్పాట్లు వేగంగా చేసేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. కనివిని ఎరుగని రీతిలో మహానాడు జరగాలని, ఈ మహానాడు చరిత్రలో నిలిచిపోవాలన్నారు. భేటీలో కేతంరెడ్డి వినోద్ రెడ్డి, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# 2047నాటికి 2 ట్రిలియన్‌లకు రాష్ట్ర ఎకానమీ

### స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్



**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సర్క్యులర్ ఎకానమి2047 నాటికి 2 ట్రిలియన్‌లకు చేరుకోవడం ఖాయమని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు 2030 నాటికే రూ. 4వేల కోట్లకు పైగా ఆదాయం పొందేలా ప్రణాళికలు సిద్ధం చేసి ఇప్పటికే ఆచరణలో పెట్టామన్నారు. ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో జీరో వేస్ట్ పై సర్క్యులర్ ఎకానమి థీమ్ తో విజయవాడ పట్టణంలోని ఓ ప్రైవేట్ హోటల్ లో రెండు రోజుల వర్క్ షాప్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ దేశంలోనే సర్క్యులర్ ఎకానమిలో మన రాష్ట్రం మొదటి స్థానంలో నిలిపటానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో దూసుకుపోతుందని అన్నారు. దేశంలోనే వేస్ట్ మేనేజ్ మెంట్ లో భాగంగా సర్క్యులర్ ఎకానమి పై ఒక విధానం రూపొందించిన మన రాష్ట్రం అన్ని రాష్ట్రాలకు ఆదర్శాంగా నిలిచిందన్నారు. రాబోయే ఆరు నెలల్లో రోడ్ మ్యాప్ సిద్ధం చేసి సర్క్యులర్ ఎకానమిని అందరికీ అందుబాటులోకి తీసుకువస్తామని హామి ఇచ్చారు. రీసైక్లింగ్ ఇండస్ట్రీస్ ఏర్పాటుతో యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. అందుకనే మన ముఖ్యమంత్రి జీరో వేస్ట్ పై దృష్టి సారించి అద్భుత ఫలితాల సాధనకు కృషి చేస్తున్నారని వివరించారు. స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికే చెత్త నుండి సంపద సృష్టిస్తున్నామని తెలిపారు. ఎన్విరాన్‌మెంట్, ఫారెస్ట్ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి. అనంత రాము మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటీ తో అభివృద్ధి సాధిస్తాం అని విజన్ తో గుర్తించి ఉమ్మడి ఏపీలో బీజం నాటిన విధంగానే జీరో వేస్ట్ పై సర్క్యులర్ ఎకానమి పై ముందుగానే విజన్ తో అడుగులు వేశారని, అది ఇప్పుడు మొక్కై ఎదుగుతుందని, త్వరలోనే ఫలితాలు అందుకుంటామన్నారు. ఏపీపీసీబీ ఛైర్మన్ డాక్టర్ పి. కృష్ణయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో వ్యర్థాలను పునర్ వినియోగంలోనికి తీసుకవచ్చి ఆర్థికరంగాన్ని పరిపుష్టం చేసేందుకు అందరి సూచనలు, సలహాలను, కార్యాచరణ రూపొందించి నివేదికను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ శరవణన్, గౌతమ్ మెహ్రా, బీఎస్ఎస్ ప్రసాద్, ఏపీఈఎంసీ ఛైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, వరలక్ష్మీ, సంజయ్ మెహతా, మెటీరియల్ రీసైక్లింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు, స్టాక్ హోల్డర్స్, పరిశోధన సంస్థల ప్రతినిధులు, వేస్ట్ రీసైక్లర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఏపీపీసీబీ ప్రధాన కార్యాలయ అధికారులు , జోనల్ మరియు రీజనల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నెలరోజుల పాటు యోగాంధ్ర: కలెక్టర్ జి.లక్ష్మీశ

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో కనీసం రెండుకోట్ల మందికి యోగాలో ప్రవేశం లక్ష్యంతో మే 21 నుంచి జూన్ 21వరకు యోగాంధ్ర ప్రచార కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోనూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, విజయవాడలోని బీఆర్‌టీఎస్ రోడ్డులో రోజూ ఉదయం 5.30 గంటల నుంచి 7.30 గంటల వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా గురువారం విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో బీఆర్‌టీఎస్ రోడ్డు( సత్యనారాయణ పురం పాత రైల్వేట్రాక్) వద్ద ప్రత్యేక యోగాభ్యసన కార్యక్రమం జరిగింది. ఇందులో కలెక్టర్ లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం తదితరులు పాల్గొని యోగాసనాలను సాధన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ మనిషి జీవన నాణ్యతను పెంచేందుకు, శ్రేయస్సుకు యోగా గొప్ప మార్గమన్నారు.



విజయవాడ బీఆర్‌టీఎస్ రోడ్డుపై యోగముద్రలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ తదితరులు

ట్రైనర్లు, పౌరుల రిజిస్ట్రేషన్‌కు ఏర్పాటు చేస్తున్నామని, ఈ నెల రోజుల పాటు యోగాసనాల అభ్యసనతో పాటు ఆసనాల ప్రదర్శన, సూర్య నమస్కార్, ప్రాణాయామ ప్రదర్శన, గ్రూప్ యోగా, ఆర్టిస్టిక్ యోగా ఇలా వివిధ విభాగాల్లో పోటీలు కూడా నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. గ్రామ, మండల, జిల్లాస్థాయిలో జరిగే కార్యక్రమాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, జీవితాంతం యోగాను ఆచరిస్తూ, ఆచరింపజేస్తూ జీవన ప్రమాణాలను మెరుగుపరచుకోవాలని, ప్రతిఒక్కరూ మరో ముగ్గురిని యోగాచరణ దిశగా ప్రోత్సహించాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు.

# దోపిడీ దొంగల ముఠా అరెస్ట్

### కోటి రూపాయలు విలువైన బంగారు, వెండి, నగదు స్వాధీనం



దోపిడి దొంగలు నుంచి స్వాధీనం చేసుకున్న బంగారునగలను చూపుతున్న ఎస్పీ విద్యాసాగర్ నాయుడు


**రాజంపేట అర్బన్, మే22 ప్రభాతవార్త:** తాళం వేసిన ఇల్లే టార్గెట్గా చేసుకొని దోపిడీలకు పాల్పడే దొంగలు ముఠాను అన్నమయ్య జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాలలో 153 పైగా దొంగతనాలు చేసిన ఈ ముఠాను జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు గురువారం అదుపులోకి తీసుకొని హాజరు పరిచినట్లు తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా ఎర్రగడ్డ కాలనీ నివాసముంటున్న తోట శివ కుమార్, అలియాస్ శివ భవాని, చిత్తూరు జిల్లా మోరవారిపల్లెకు చెంది నజెట్టి సుబ్రహ్మణ్యం అలియాస్ సుబ్బు, రైల్వే కోడూరు మండలం మాధవరం పోడుకు చెందినసూరేపల్లి వెంకటేష్ అలియాస్ వెంకిలను రాజంపేట మండలం ఊట్కూరు సమీపంలోని సంజీవరాయ స్వామి ఆలయం వద్ద అరెస్ట్ చేసినట్టు తెలిపారు. స్నేహితుల నుంచి రికవరీ చేసిన చోరి సొత్తు మొత్తం విలువ సుమారు రూ.1 కోటి రూపాయలు. ఇంకా మిగతా బంగారాన్ని ఫైనాన్స్ కంపెనీ వద్ద, ఇతర వ్యక్తుల వద్ద రికవరీ చేయాల్సి ఉందని తెలిపారు. సుమారు కోటి రూపాయలు విలువ చేసే 961 గ్రాములు బంగారు ఆభరణాలు, 3 కేజీలు వెండి వస్తువులు, 1 లక్షా 40 వేల రూపాయల నగదు, 2 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. సమావేశంలో రాజంపేట ఎస్పి రామ్నాథ్ హెగ్డే, రాయచోటి సిఐ చంద్రశేఖర్, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోండి

### పోలీసులకు ఫిర్యాదు చేసిన మాజీ ఎంపి గోరంట్ల మాధవ్, సాకే చంద్ర

**అనంతపురం, మే 22 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లా పరిషత్ చైర్మన్ భోయ గిరిజమ్మ హక్కులను కాలరాసేలా వ్యవహరించిన ముగ్గురు ఎమ్మెల్యేలపై చర్యలు తసీఉకోవాలని మాజీ ఎంపి గోరంట్ల మాధవ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్‌తోకలిసి టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ కార్యాలయంలోని జడ్పి చైర్మన్ ఛాంబర్‌లోకి ఎమ్మెల్యేలు సురేంద్ర బాబు, ఎంఎస్.రాజు, దగ్గుపాటి ప్రసాద్‌లు వెళ్లి జడ్పి చైర్మన్ వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా వ్యవహరించారని విమర్శించారు.

అదే విధంగా జడ్పి సిఇఓను భయభ్రాంతులకు గురి చేసేలా వ్యవహరిస్తూ జిల్లా సర్వ సభ్య సమావేశాన్ని ఆటంక పరిచేలా గందరగోళం సృష్టించారని విమ ర్శించారు. జడ్పి చైర్మన్ తన ఛాంబర్‌లో తమ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఫోటో పెట్టుకోవడం హక్కు అని, ఆ హక్కును కాలరాసేలా ఎమ్మెల్యేలు వ్యవ హరించారని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలు వురు యువజన విభాగం నేతలు పాల్గొన్నారు.



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న గోరంట్ల మాధవ్, సాకే చంద్ర

# రూ25.లకే రైలులో దేశం మొత్తం చుట్టేయొచ్చు.. యువతకు మాత్రమే!

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** రూ25.లకే రైలులో దేశం మొత్తం చుట్టెయొచ్చు ఇది ఆశ్చర్యంగా అన్పించినా అసాధ్మమైతే కాదు, భారతదేశం భిన్న సంస్కృతులకు ప్రకృతి అందాలకు చారిత్రక ప్రదేశాలకు.. ఆధ్యాత్మిక ప్రాంతాలకు నెలవు. అలాంటి దేశాన్ని చుట్టేయాలనే కోరిక ప్రతి ఒక్కరిలో ఉంటుంది. ఇది అర్ధవంతమై ఆశ అయినా అర్ధం(డబ్బు)తో ముడిపడటంతో కొందరు నిరాశపడతారు. అలాంటి వారి కోసం జాగృతి యాత్ర పేరుతో ప్రత్యేక రైలును కేంద్రం తీసుకువచ్చింది. 2008 నుంచి ఈ రైలు నడుస్తోంది. ఈ రైలు గురించి చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. ఈ రైలు ప్రధాన ఉద్దేశ్యం వ్యాపారం ద్వారా భారతదేశ నిర్మాణం. ఈ రైలులో ప్రయాణించడం ద్వారా యువత పారిశ్రామికవేత్తలుగా మారడానికి అవసరమైన నైపుణ్యాలు అలాగే స్ఫూర్తిని పొందవచ్చు. ఈ రైలు ప్రయాణంతో పాటు జ్ఞానాన్ని సైతం పెంచుకోవచ్చు. ఈ రైలు ఏడాదికి ఒక్కసారి మాత్రమే నడుస్తుంది. ఈ రైలు ప్రయాణానికి 500 మంది ప్రయాణికులను మాత్రమే అనుమతిస్తారు. ఇక ఈ రైలు ప్రయాణంలో యువతకు పారిశ్రామికవేత్తలకు సంబంధించిన మెళకువలు నేర్పిస్తారు. కేవలం 15 రోజుల్లో ఈ రైలు సుమారు 8000 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. ఈ రైలు ఢిల్లీ నుండి ప్రారంభమవుతుంది. మొదటి స్టాప్ అహ్మదాబాద్.. ఆ తర్వాత ముంబై, బెంగళూరు మీదుగా మధురై చేరుకుంటుంది. అక్కడి నుండి ఒడిశాలోకి ప్రవేశించి.. మధ్య భారతదేశం ద్వారా తిరిగి ఢిల్లీకి చేరుకుంటుంది. అయితే అందుకోసం ముందుగానే పేరు నమోదు (రిజిస్ట్రేషన్) చేసుకోవాలి. ఈ రైలులో ప్రయాణిం చడానికి వయస్సు 21 నుండి 27సంవత్సరాల మధ్య మాత్రమే ఉండాలి. ఈ ఏడాది ఈ యాత్ర నవంబర్ 7వ తేదీన ప్రారంభమై నవంబర్ 22వతేదీతో ముగుస్తుంది. సీటును బుక్ చేసుకోవడానికి జాగృతి యాత్ర అనే వెబ్‌సైట్‌ను సందర్శించి పేరు నమోదు చేసుకోవాల్సి ఉంది. ఈ యాత్ర కోసం అక్టోబర్ 15వ తేదీ వరకు పేర్లు నమోదు చేసుకోవచ్చు. అర్హులు అయితే.. కేవలం రూ.25 మాత్రమే టికెట్ ధర చెల్లించాల్సి ఉంటుంది.

## ఎండియు ఆపరేటర్లకు కూటమి వెన్నుపోటు

### తిరుపతిలో వినూత్న రీతిలో ఆందోళనలు

### మే 20వ తేది చీకటి రోజు

### రాష్ట్ర అధ్యక్షుడు కుడిచేటి కిషోర్ కుమార్

**తిరుపతి కలెక్టరేట్, మే 22 ప్రభాతవార్త:** ఏపీ సివిల్ శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ చేసిన ప్రకటన రాష్ట్ర వ్యాప్తంగా దుమారం లేపింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 9260 మంది ఎండీయూ ఆపరేటర్లకు 9260 మంది హెల్పర్లకు పేదలకు చరిత్రలో మే 20వ తేది చీకటి రోజు అని ఎండీయూ ఆపరేటర్ల రాష్ట్ర అధ్యక్షుడు కుడిచేటి కిషోర్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిలో భాగంగా తిరుపతిలో వినూత్న రీతిలో అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ మాట్లాడుతూ గతంలో రేషన్ షాపు డీలర్ల దందా చేస్తున్న నేపథ్యంలో నిత్యావసర సరుకులను ప్రజల ఇంటివద్దకే తీసుకునే వెళ్ళే ప్రయత్నం చేయడంతో పాటు ప్రజల వద్దకే పాలన అందించిన ఘనంగా ఆ ప్రభుత్వానికే చెందుతుందన్నారు. అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు, డెప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, సివిల్ సప్లై మంత్రి మనోహర్ ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తూ ప్రజలను నట్టేట ముంచుతున్నారని బాధపడ్డారు. 18 వేల మంది కుటుంబాలు రోడ్డుపాలు చేశారన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఎండీయూ డీలర్లను రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. అంతే కాకుండా ఈ వ్యవస్థను యధావిధిగా కొనసాగించాలని కూటమి ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎండీయూ జిల్లా, రాష్ట్ర నాయకులు, ఆపరేటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హనుమజ్జయంతి వేళ తిరుమలలో నమాజ్ దుమారం!

### సంఘటనాస్థలిని పరిశీలించిన ఎస్పీ హార్షవర్ధన్‌రాజు

**తిరుమల,మే 22ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలలో వరుస వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా గురువారం మద్యాహ్నం ఓ



ట్యాక్సీ డ్రైవర్ ముస్లిం కావడంతో ప్రార్ధనను ( నమాజ్‌ను )కల్యాణవేదిక సమీపంలోని పార్కింగ్‌స్థలంలో చేయడంతో పెద్ద దుమారం రేపుతోంది. ఆ డ్రైవర్ నమాజ్‌ను కొందరు భక్తులు సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో పోస్టుచేయడంతో సంచలనం కలిగించింది. గురువారం ఉదయం తమిళనాడుకు చెందిన కొందరు భక్తులు హనుమజ్జయంతిన శ్రీవారి దర్శనం కోసం ఓ కారును అద్దెకు తీసుకున్నారు. ఆ కారుడ్రైవర్ ముస్లిం కావడంతో మధ్యాహ్నం కల్యాణవేదిక పార్కింగ్ లోనే నమాజ్ చేశారు. ఇదీ టిటిడి నిబంధనలకు విరుద్ధం. దీన్ని కొందరు భక్తులు చిత్రీకరించడంతో వివాదాస్పదంగా మారింది. పవిత్రమైన తిరుమలలో హనుమజ్జయంతిన నమాజ్ చేయడం, చివరకు ఆ వ్యక్తి తిరుమలను వదలి తిరుపతికి దిగేశాడు. దర్శనం ముగించుకుని వచ్చిన భక్తులకు కారు డ్రైవర్ అందుబాటులోకి లేకపోవడంతో జరిగిన ఘటన తెలిసింది. దీనిపై సాయంత్రం తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, తిరుమల అడిషనల్ ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్, సిఐ విజయకుమార్ ,విఎస్ఓ సురేంద్రతో కలసి విచారణ చేశారు. అయితే డ్రైవర్ పరారవడంతో సిసికెమెరాల పుటేజీ పరిశీలించి అతనిని అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు.

## వైభవంగా హనుమజ్జయంతి ప్రత్యేక పూజలు

**ఇంద్రకీలాద్రి, మే 22, ప్రభాతవార్త:** అమ్మలగన్నమ్మ బెజవాడ కనకదుర్గమ్మవారి ఆలయంలో గురువారం హనుమజ్జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయ క్షేత్రపాలకుడైన పవన సుతునికి తమలపాకు పూజ, వడమాల పూజ జరిపి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. దుర్గమ్మ వారి ఆలయ ప్రాంగణంలో వున్న హనుమంతునితో పాటు ఆలయ ఘాట్‌రోడ్డులో వేంచేసియున్న శ్రీరామబంటుకు ఈ పూజాదికాలు నిర్వహించారు.

**వేదోక్తంగా పూర్ణాహుతి:** దుర్గమ్మ ఆలయంలో గురువారం రుద్ర సహిత మన్యు సూక్త హోమం జరుగగా, ఇఓ వికె శీనానాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్ణాహుతులు సమర్పించారు.

**అపురూపం హనుమజ్జయంతి:** గురువారం నాడు హనుమజ్జయంతి వేడుకలను పూర్ణానందం పేట శ్రీ కోదండ రామస్వామి మరియు దాసాంజనేయ స్వామివార్ల దేవస్థానంలో వేడుకగా నిర్వహించారు. ఆలయ అర్చకులు గోపీ, రమణ, నారాయణలు వేదమంత్రాలను పఠిస్తూ తమలపాకు అర్చన, వడమాల సమర్పణ, వెన్నతో అలంకారం చేసి ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

23-5P□g7exHMNWJQE.qxd:23-5P□g7exHMNWJQE.qxd 01/01/01 10:01 AM Page 1





మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న భూపతిరాజు రవీంద్ర రాజు

# జిఓ నం.4 తో తీవ్ర అన్యాయం

**విజయవాడ, మే 22, ప్రభాతవార్త :** ప్రభుత్వ జారీ చేసిన జివోనెం.4తో విఆర్ఓలు, విఎస్‌లు, విఆర్ఏలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్ర రాజు అన్నారు. గురువారం విజయవాడలో జరిగిన అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేషనలైజేషన్ ద్వారా విఆర్‌లోలు, విఎస్‌లు, విఆర్ఏలకు డిపార్ట్‌మెంట్ల హెడ్‌ల ప్రమేయం లేకుండా సిబ్బందిని తగ్గిస్తూ జిఎస్‌డబ్ల్యుఎస్ వారు జిఓ నెం.4 జీవోను జారీ చేయడం దారుణమన్నారు. నెం.4 జిఓ ప్రకారం క్లస్టర్ విధానం తెచ్చి, రెండు మూడు సచివాలయాలను కలిపి ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేస్తూ, ఒక క్లస్టర్‌కు విఆర్ఏను, లేదా సచివాలయానికి ఒక విలేజ్ సర్వేయర్‌ను కేటాయిస్తూ ఆదేశాలిచ్చారని, దీనివల్ల రాష్ట్రంలో సుమారు 7500 మంది గ్రామ రెవెన్యూ అధికారులను, మరియు 4722 విలేజ్ సర్వేయర్లను తగ్గిస్తూ ఏ సచివాలయంలోనూ చూపలేదన్నారు. దీంతో పదోన్నతులకు అర్హులైన విఆర్ఏలకు అన్యాయం జరుగుతుందన్నారు. గ్రామ రెవెన్యూ అధికారులకు రెవెన్యూ శాఖలో ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. ఇప్పటికే రెవెన్యూ శాఖలో వున్న అనేక సమస్యలున్నాయని, విఆర్‌వోలను, విఎస్‌లను తగ్గించడంతో తమ భవిష్యత్తుపై వారు ఆందోళనలో వున్నారన్నారు. రెవెన్యూ సమస్యలను సర్వేయర్లపై రుద్దడం దారుణమన్నారు. జనాభా ప్రాతిపదికన రైతులకు, ప్రజలకు సేవలందించే విషయంలో ఇబ్బందులెదురవుతాయని పలు మార్లు సంబంధిత అధికారులు, మంత్రులందరి దృష్టికి తాము తీసుకెళా ్లమన్నారు. ఈ జీవో నెం.4 ప్రకారం అమలు అయ్యే క్లస్టర్ విధానం ద్వారా తమకు తీవ్రమైన పనిఒత్తిడికి గురై అనారోగ్య సమస్యలొస్తాయని వెంటనే జిఓ నెం4 అమలుపై ప్రభుత్వ పునరాలోచించాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఖాళీగా వున్న సీనియర్ అసిస్టెంట్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పోస్టులను అన్ని టెస్టులు పాసైన గ్రేడ్ 1, గ్రామ రెవెన్యూ అధికారులతో సుమారు 3వేల పోస్టులు భర్తీ చేయాని, గతంలో ప్రతి తహసీల్దార్‌కు రెండు రెవెన్యూ ఇన్స్పెక్టర్ వుంటే ఇప్పుడు ఒక ఇన్స్పెక్టర్ వున్నారని, దాంతో పలు ఆర్జీలు, ఎంక్వైరీలు ఆలస్యమవుతాయని, కాబట్టి రెవెన్యూ ఇన్స్పెక్టర్ -2 పోస్టులు పునరుద్ధరించాలని, అప్పుడు గ్రేడ్ 1 విఆర్‌వోలందరికి న్యాయం జరుగుతుందన్నారు. ఇపుడు పనిచేస్తున్న సుమారు 14వేల మంది గ్రామరెవెన్యూ అధికారుల్లో సుమారు 3వేల మందికి సీనియర్ అసిస్టెంట్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లుగా ప్రమోషన్లిస్తే ప్రభుత్వానికి ఎటువంటి ఆర్థిక భారం వుండదని, ఎందుకంటే ఇప్పటికే గ్రేడ్ 1న, గ్రామ రెవెన్యూ అధికారులంతా సీనియర్ అసిస్టెంట్ స్కేల్లో వున్నందున ఈ ఆర్థిక భారం వుండదన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న గ్రేడ్2 విఆర్ఓలందరికి గ్రేడ్1, విఆర్వఓలుగా వన్‌టైం సెటిల్మెంట్‌గా ప్రమోషన్లు కల్పించి 2019 ముందు వున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ విధానం ద్వారా ప్రతి రెవిన్యూ విలేజ్‌కు ఒక విఆర్‌వోను కొనసాగిస్తే అటు రైతులకు, ప్రజలకు అందుబాటులో వుండి రెవిన్యూ సేవలు పూర్తిస్థాయిలో అందించే అవకాశం వుంటుందని తద్వారా ప్రభుత్వానికి మంచి పేరు తేవడానికి అవకాశముంటుందన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పలనాయుడు, కోశాధికారి ఎ మౌళి భాష, అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు లక్ష్మీ నారాయణ, డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ విఆర్ఓస్ రాష్ట్ర అధ్యక్షుడు పి ప్రసన్న కుమార్, విలేజ్ సర్వేయర్ రాష్ట్ర నేత బి మధు, జిఎస్‌డబ్ల్యుఎస్ నేత అజయ్‌కుమార్, గ్రేడ్2 విఆర్ఓ నేత రాజేష్, జోషి, విఆర్ఏ నాయకులు, రాష్ట్ర నాయకులు నర్సరాజు, అన్ని జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులు, అర్జునరావు, నాగేశ్వరరావు, అప్పలనాయుడు, రాంబాబు రంగయ్య, అశోక్‌రెడ్డి, రాజాశేఖర్, ఏలేశ్వరరావు, రాష్ట్రంలోని గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడి అరెస్ట్

## అవమానభారం భరించలేకే హత్య చేసినట్లు ఒప్పుకున్న వైనం

**విజయవాడ క్రైం,మే 22,ప్రభాతవార్త:** విజయవాడ, మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 15న జరిగిన హత్య కేసులో నిందితుడైన బుడ్డా మల్లేష్‌ను మాచవరం పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. విచారణలో శ్రీకాకుళం జిల్లా నందిగామ మండలం ముండ్రాయవలస గ్రామానికి చెందిన నిందితుడు బుడ్డా మల్లేశుకు సుమారు 10 సంవత్సరాల క్రితం హైదరాబాద్‌లో సెంట్రింగ్ పనులు చేస్తున్న శ్రీకాకుళం జిల్లా, పలాస గ్రామానికి చెందిన లక్ష్మణ పరిచయమయ్యాడు. వీరిద్దరూ బాగా స్నేహంగా ఉండేవారు. ఇద్దరు విజయవాడ లోని విజయ్‌నగర్ కాలనీలో నివాసం ఉంటూ ఇద్దరు కలిసి పనులలోకి వెళ్తుండేవారు. లక్ష్మణ ఇంటిలోనే నివసించే మల్లేష్ డబ్బులు ఇవ్వడం లేదని పక్కన పనిచేసే వారి వద్ద అవమానకరంగా లక్ష్మణ మాట్లాడటంతో వారిద్దరు రాత్రి సమయంలో ఇంటిలో ఘర్షణకు దిగగా,క్రింద నివసించే వారు వారిని మందలించి,ఏదైనా ఉంటే ఉదయం చూసుకోమని చెప్పారు. దీంతో మల్లేష్ ఏ విధంగా నైనా తనను హేళన చేస్తున్న లక్ష్మణను చంపేయాలనే ఉద్దేశ్యంతో బయట ఉన్న గడ్డకట్టిన సిమెంట్ దిమ్మను లక్ష్మణ తలపై వేసి చంపి అక్కడి నుండి నర్సాపురం పరారయ్యాడు.


నరసాపురంలో ఉంటే పోలీసులు పట్టుకుంటారని హైదరాబాద్ వెళ్ళిపోదామని నరసాపురంలో లారీ ఎక్కి విజయవాడ వారధి వద్ద దిగి హైదరాబాద్‌కు వెళ్ళటానికి బస్టాండు వైపుకు వెళ్ళే సమయంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతనిని నేడు కోర్టుకు హాజరు పర్చునున్నట్లు పోలీసుల తెలిపారు.

# సరస్వతి పుష్కరాల్లో 8వ రోజు కొనసాగుతున్న భక్తుల రద్దీ

**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త:** భక్తుల రద్దీ కొనసాగుతోంది. సరస్వతి నదీ పుష్కర మహోత్సవాల్లో భాగంగా గురువారం 8వ రోజు ఘనంగా కొనసాగుతోంది.తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున మన రాష్ట్రం నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి పెద్దఎత్తున తరలివచ్చి పుష్కరస్నానాలు ఆచరిస్తున్నారు. పుణ్యస్నానాలు, ప్రత్యేక పూజలు, హారతులతో ఘాట్‌ల పరిసరాలు భక్తిశ్రద్ధలతో మార్మోగుతున్నాయి. భక్తులు అమ్మవారి దర్శనార్థం బారీ క్యూలైన్లలో నిలబడి భక్తినిచాటుకుంటున్నారు. పుష్కర స్నానానికి భద్ర తాదళాలు, పోలీసు సిబ్బంది, వైద్యసిబ్బంది సహా వాలంటీర్లు సమర్థంగా సేవలందిస్తున్నారు. భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశమున్న నేపథ్యంలో, అధికారులు అదనపు ఏర్పాట్లు చేపట్టారు. ట్రాఫిక్ నియంత్రణ, నీటి సరఫరా, వైద్యసహాయ కేంద్రాలు, విస్తృతంగా అందుబాటులో తెచ్చారు. పుష్కరాల ముగింపునకు ఇంకా 4రోజులు సమయం ఉన్నందున భక్తులు అధిక సంఖ్యలో వచ్చేఅవకాశం ఉన్న నేపథ్యంలో యంత్రాంగం అన్నిఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. భక్తులు పుష్కరాల్లో పాల్గొనాలని, సూచించిన మార్గదర్శకా లను పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ విజ్ఞప్తి చేశారు.

# దివ్యాంగుల సంక్షేమం కోసం మరిన్ని పథకాలు అమలు చేస్తాం

## తెలంగాణ పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క



**హైదరాబాద్,మే 22 ,ప్రభాతవార్త :** దివ్యాంగుల సంక్షేమము, ఉన్నతి కోసం మరిన్ని పథకాలు అమలు చేసేందుకు కృషి చేస్తామని పంచాయితీరాజ్‌శాఖ మంత్రి సీతక్క అన్నారు. గురువారం దివ్యాంగుల సంఘం నాయకులు సచివాయంలో కలిశారు. ఇద్దరు దివ్యాంగులు వివాహం చేసుకుంటే రూ లక్ష పథకం అమలు చేసినందుకు ఆమెకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ఆర్టీసీ బస్సులు దివ్యాంగులకు ఉచిత రవాణా అంశము ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. అర్హుల జాబితాలో దివ్యాంగులుంటే, వారి పేరు మీద ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసేలా నిబంధనలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించాలని మహిళా సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్ కు ఆదేశాలు జారీ చేశారు. దివ్యాంగుల పేరు పైన ఇద్దరమ్మ ఇండ్ల మంజూరు, ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే అంశాలను సంబంధిత శాఖ మంత్రులతో,ప్రభుత్వంతో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. దివ్యాంగుల సమస్యలను పరిష్కరిస్తున్న మంత్రి సీతక్కకు దివ్యాంగ సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక, తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు ధైనంపల్లి మల్లికార్జున్, వికలాంగుల హక్కుల కార్యకర్త రాజేందర్‌తో పాటు దివ్యాంగ

అచ్యుతాపురంలో అంతర్జాతీయ సైబర్ నేరగాళ్లు..

# కాల్ సెంటర్ ముసుగులో కార్యకలాపాలు: 33మంది అరెస్టు

## నెలకు 15 నుంచి 20 కోట్లు ఆన్‌లైన్ ఫ్రాడ్స్: జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

**అనకాపల్లి, మే 22, ప్రభాతవార్త:** అచ్యుతాపురంలో అంతర్జాతీయ సైబర్ నేరగాళ్ల ఉలిక్కిపడ్డ పోలీస్ శాఖ.. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రెండేళ్ల నుంచి కార్యకలాపాలు.. నెలకు 15 నుంచి 20 కోట్ల వరకూ ఆన్ లైన్‌లో మోసాలు చేస్తూ నేరగాళ్ల దర్జాగా చేస్తున్న సంపాదన...రెండేళ్లుగా సాగుతున్నా పసిగట్టని వైనం...పోలీస్ నిఘా వ్యవస్థ ఏ తీరుగ ఉందో చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ. జిల్లాలోని అచ్యుతాపురం కేంద్రంగా రెండేళ్లుగా నిర్వహిస్తున్న ఫేక్ కాల్ సెంటర్, అంతర్జాతీయ ఇల్లీగల్ సైబర్ సిండికేట్ పై జిల్లా పోలీసులు మంగళవారం దాడులు నిర్వహించి 33 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించి గురువారం సాయంత్రం అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. అచ్యుతాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని భోగాపురం వద్ద చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని అందిన సమాచారం మేరకు జిల్లా పోలీసు బృందాలు రామన్నపాలెం, ఎదురువాడ, కుమారపురం తదితర మూడు ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించి 30 పురుషులు, 3 మహిళలు వెరసి 33 మందిని అరెస్టు చేశారని తెలిపారు. అచ్యుతాపురం కేంద్రంగా గత రెండేళ్లుగా ఫేక్ కాల్ సెంటర్ నిర్వహిస్తూ యూఎస్ సిటిజన్స్ ను టార్గెట్ చేస్తూ నెలకు రూ.15 నుంచి 20 కోట్ల రూపాయల వరకు ఆన్లైన్ లో మోసాలను చేస్తున్నారని అన్నారు. నార్త్ ఇండియన్స్ ను ఉద్యోగస్తులుగా నియమించుకుని ప్రతి ఉద్యోగికి అమెరికన్లతో ఏ విధంగా మాట్లాడాలో, ఎలా మోసాగించాలో కూడా ట్రైనింగ్ ఇచ్చి ఆన్లైన్ మోసాలు చేస్తున్నారని అన్నారు. వీరికి ట్రైనింగ్ కోసం మిగిలిన రెండు భవనాలను వినియోగిస్తూ మరోక దానిలో రెసిడెన్స్ నిర్వహిస్తున్నారని అన్నారు. మొదట ఫోన్ డైలర్స్ కొంతమంది మాయ మాటలతో మోసం చేయడం తర్వాత బ్యాంకర్లు స్థాయిలో మరి కొంతమంది ఫోరెన్ ట్రేడ్ సెంటర్ నిర్వాహకులు వలే మాట్లాడి భయభ్రాంతులకు గురుచేసి తదుపరి ఆన్లైన్ ద్వారా మని లాండరింగ్ చేస్తున్నారని అన్నారు. సదరు కంపెనీలో సుమారుగా 250 వరకు ఉద్యోగస్థులుగా ఉన్నట్లు అంచనా వేస్తున్నామని, ప్రాథమికంగా ఇద్దరు ఫ్లోర్ మేనేజర్లు సహా 33 మందిని అదుపులోకి తీసుకొని విచారణ కొనసాగిస్తున్నామని త్వరలోనే పూర్తి సమాచారాన్ని తెలియజేస్తామని అన్నారు.



మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

ఈ కేసు విషయంలో రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్, సీఐడీ, కేంద్ర ప్రభుత్వ బలగాలు పూర్తి సహకారాలు అందిస్తున్నాయని అన్నారు. త్వరలో ఇటువంటి కాల్ సెంటర్ లపై ఉమ్మడి దాడులు నిర్వహించనున్నామని అన్నారు. ఈ సందర్భంగా పరవాడ సబ్ డీఎస్పీ టీమ్ ను అభినందించారు.

ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, ఈ కేసు దర్యాప్తులో భాగం పంచుకున్న పరవాడడిఎస్పీ వి.విష్ణు స్వరూప్, అచ్యుతాపురం ఎస్.హెచ్.ఓ ఎన్. గణేష్, ఐ.టి కోర్ ఎస్సై సురేష్ బాబు,ఇతరజిల్లా పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించారు.

# పరిపాలనాదక్షుడు చంద్రబాబు నాయుడు: మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**ఆత్మకూరు (నెల్లూరు), మే 22, ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీకి పేదరికం నిర్మూలన లక్ష్యంకాగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమం రెండుకళ్ళుగా పాలన సాగిస్తున్న పరిపాలనా దక్షుడు చంద్రబాబు నాయుడు అని స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన ఆధ్వర్యంలో ఆత్మకూరులో నియోజకవర్గ స్థాయి నిర్వహించిన మినీమహానాడు కార్యక్రమం భారీ ఎత్తున నర్విహించారు. ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంవిధ్వంసం పాలన సాగించి అప్పులు, ఆర్థిక సంక్షోభం నెలకొనగా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి తన అనుభవంతో అన్నింటిని సరిచేస్తూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అభివృద్ధి సాధిస్తున్నారన్నారు. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్ట్ పనులను ప్రారంభించారని, అన్ని ప్రాంతాల్లో మౌళిక వసతులుకల్పిస్తున్నా రన్నారు. పార్టీ పరంగా ఆత్మకూరులో గతంలో నాయకత్వం సరిగా లేక నాయకులు, కార్యకర్తలు అయోమయపరిస్థితిలో ఉండగాచంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తాను ఇక్కడ పోటీ చేయగా పార్టీని గతంలో తాను చేసిన అభివృద్ధిని గుర్తించి ప్రజలు విజయం చేకూర్చారని , ఈ ఏడాదిలో తాను పార్టీపరంగా , అభివృద్ధి, సంక్షేమం పరంగా అందరి సమిష్టి సహకారంతో ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తున్నానని , సభ్యత్వంలో లక్షా 49వేలతో రాష్ట్రంలో తృతీయ స్థానంలో ఉన్నామని, శాశ్వత సభ్యత్వంలో రాష్ట్రంలో 2వ స్థానంలో ఉన్నామన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వంతో అప్పులు , ఆర్థికసంక్షోభం, విధ్వంస పాలన నెలకొందని , పాలనాదక్షుడు చంద్రబాబు నాయుడు పరిస్థితిని గాడిన పెడుతూ అభివృద్ధి , సంక్షేమం సాధిస్తున్నారని తన వంతు ఆత్మకూరు అభివృద్ధికి బాధ్యతాయుతంగా ఇప్పటికే రోడ్లు, డ్రైన్లు , వసతిగృహాలు ,అతిథిగృహాలు, బైపాస్ రోడ్, సోమశిల ప్రాజెక్ట్ , పలు దేవాలయాలు తదితరాలకు దాదాపు 450కోట్ల రూపాయలు మంజూరు చేయించామని ఆత్మకూరు మున్సిపాల్టీకి ఇప్పటికే 43కోట్లు మంజూరు చేయించగా మరో 100కోట్లతో బైపాస్‌రోడ్, అంతర్గత రోడ్లు తదితరాలకు ప్రతిపాధించానని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు 37కోట్లుతో పనులు పూర్తిచేయించిన నారంపేట వద్ద ఎంఎస్‌ఎంఇ పార్క్‌ను ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారన్నారు. ఆత్మకూరులో విక్రమసింహపురి యూనివర్శిటీ ఏర్పాటు కు , బిసి గురుకుల జూనియర్ కాలేజీ ఏర్పాటుకు , సోమశిల హైలెవల్ కెనాల్ పూర్తిచేసేందుకు ఇతరత్రా అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారన్నారు. తొలుత పార్టీ పతాకాన్ని ఎగురవేసిన మంత్రి ఆనం , ఎంపి వేమిరెడ్డి , అబ్దుల్ అజీజ్‌లు పలువురికి సిఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. టిడిపి సభ్యత్వాన్ని స్వీకరించి ఇటీవల మృతిచెందిన ఓ కార్యకర్తకు నారా లోకేష్ ఇచ్చిన హామీ ప్రకారం సమకూర్చిన 5లక్షల రూపాయల చెక్కును మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈసమావేశంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ చైర్మెన్ అబ్దుల్ అజీజ్, డిసిసిబి చైర్మెన్ మెటుకూరు ధనుంజయరెడ్డి, రాష్ట్ర తెలుగుమహిళా కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి దావా పెంచలరావ్, టిడిపి నాయకులు వేలూరు కేశవచౌదరి, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు కేతా విజయభాస్కర్‌రెడ్డి, మునగపాటి సునీత, మెటుకూరు కృష్ణారెడ్డి, కాటంరెడ్డి నర్సింహారెడ్డి, ఆరికట్ల జనార్ధన్‌నాయుడు, చీర్ల వెంకటేశ్వర్లు , కటారి రమణయ్య, గుండ్లపల్లి శ్రీనివాసులుయాదవ్ తదితరులు ప్రసంగించగా మున్సిపల్ చైర్‌పర్సన్ గోపవరం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మెన్ సర్దార్, కౌన్సిలర్లు గౌస్‌బాషా, మాదాల శ్రీనివాసులు నాయుడు, కొప్పోలు రమాదేవి, సూరాభాస్కర్‌రెడ్డి, పొడమేకల పెంచలయ్య ,షేక్ మహబూబ్‌బాషా, టిడిపి నాయకులు నలిశెట్టి శీనయ్య, ఏలూరు మాల్యాద్రినాయుడు, కొమ్మి సిద్దులునాయుడు, కొమ్మి రమేష్‌నాయుడు, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, ఆత్మకూరు మున్సి పాల్టీ, ఆత్మకూరు , ఏఎస్‌పేట, అనంతసాగరం మండల కార్యకర్తలు పాల్గొన్నారు.



గురువారం ఆత్మకూర నియోజకవర్గ మినీ మహానాడులో మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

# విక్టోరియా హోమ్‌ను సందర్శించిన మిస్ వరల్డ్ పోటీదారులు

**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త :** సరూర్‌నగర్‌లోని హెరిటేజ్ భవనం విక్టోరియా హోమ్‌లో 107 దేశాల మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు గురువారం సందడి చేశారు. వారికి అధికారులు, రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. 122 సంవత్సరాల పురాతన విక్టోరియా హోమ్ భవన నిర్మాణాన్ని చూసి అందాల భామలు అబ్బురపడ్డారు. చిన్నారులతో కలిసి సుందరీ మణులు సందడి చేశారు. ఫార్చునర్ హాస్పిటల్ టీ అండ్ ఇన్ఫ్రా లాప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛారిటీ ఈవెంట్‌లో పాల్గొన్న ముద్దుగుమ్మలు, వీఎం హోమ్‌లో వరల్డ్ లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, ఏవీ రూమ్‌ను ప్రారంభించారు. వీఎం హోమ్‌లో చదువుకునే అనాథ పిల్లలతో ముచ్చటించిన ముద్దుగుమ్మలు, హోమ్‌లో చదువుకునే 300 మంది అనాథ పిల్లలకు డ్రెస్‌లు, సూట్‌కేస్‌లు, బుక్స్, స్టేషనరీ ఐటమ్స్, కాళ్లకు పట్టగొలుసులు అందించారు. విక్టోరియా హోమ్‌కు వచ్చిన అందగత్తెలను చీర, గోల్డ్ కాయిన్‌తో సత్కరించారు. అంతకుముందు శిల్పారామంలో మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు సందడి చేశారు.



**ఇందిరా మహిళా శక్తిబజార్‌ను సందర్శించిన మిస్ వరల్డ్ పోటీదారులు**

ఎర్న్,ఎంపవర్, ఎవాల్వ్ సాధనే మా లక్ష్యమని మంత్రి సీతక్క అన్నారు. గురువారం మాదాపూర్ లోని శిల్పారామంలో ఇందిరా మహిళా శక్తి బజారును మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మిస్ వరల్డ్ పోటీదారులను ఉద్దేశించి మంత్రి సీతక్క మాట్లాడుతూ.. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే సంకల్పంతో సిఎంరేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మహిళలకు ఆర్థికస్వేచ్ఛ కల్పించేందుకు మహిళా సంఘాల ద్వారా ఎన్నో రకాల వ్యాపారాలను ఏర్పాటు చేస్తున్నా మన్నారు. మహిళా ప్రగతి సమాజ ప్రగతిఅన్న అంబేడ్కర్ ఆశయాన్ని ఆచరణలో చేసి చూపిస్తున్నామన్నారు. మిస్ వరల్డ్ పోటీదారులు తెలంగాణ చారిత్రక సాంస్కృతిక వారసత్వ ప్రదేశాలను సందర్శించడం అభినందనీయమన్నారు. అవి కేవలం చారిత్రక ప్రదేశాలే కావు. కష్టానికి, తెగింపునకు, పోరాటానికి కేంద్రాలన్నారు. నాగరిక చరిత్రలో మొదట మాతృస్వామ్య వ్యవస్థ ఉండేదని,కానీ ప్రపంచం మొత్తం పితృస్వామ్య వ్యవస్థలోకి వెళ్లింద న్నారు. దీంతో మహిళలు తమ ఆర్థిక స్వతంత్రతను కోల్పోయారన్నారు. కానీ కాలం మారిందని, అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. మిస్ వరల్డ్ పోటీలను 72 ఏళ్ళ తర్వాతఏళ్ల తర్వాత తెలంగాణ వేదికవ్వడం మార్పుకు సంకేతమన్నారు. అందం అంటే బాహ్య సౌందర్యం కాదని, అందమంటే అంతర్గత శక్తి సామర్థ్యాలు, మేదస్సు, స్వేచ్ఛ భావన, స్థితప్రజ్ఞత అని వివరించారు. మహిళలు కోల్పోయిన ఆర్థిక స్వతంత్రతను,సాధికారతను తిరిగి సాధించేందుకు ఇందిరా మహిళాశక్తి విధానాన్ని అమలుచేస్తున్నామన్నారు. సాధికారత అంటే విద్యకు, ఉపాధికి,ఆర్థిక శక్తికి, సమాన హక్కులకు అవకాశాలు కల్పించడమని,గ్రామీణ పేదరిక మహిళలకు ఆర్థికంగా చేయూత నిచ్చేందుకు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.ఇందిరా మహిళా శక్తి బజార్ మహిళల కలలు,నైపుణ్యం,కష్టపడే తత్వానికి కలబోతగా నిలుస్తోందన్నారు. సుందరీమణులు, గ్రామీణ శ్రామిక మహిళలు సమానమే అని చాటి చెప్పేందుకు మిస్ వరల్డ్ పోటీదారులను ఆహ్వానించామన్నారు.

# కెఆర్ఎంబి ఆదేశాలకు అనుగుణంగా ఎన్ఎస్‌పి నుంచి నీటి విడుదల

**హైదరాబాద్, మే 22,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలకు నాగార్జునసాగర్ ప్రాజెక్టుల నుంచి గురువారం తాగునీటి నీరు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో 16.972టిఎంసిలు వినియోగానికి అందుబాటులో ఉన్నాయి. ఇందులో 10.26టిఎంసిలు తెలంగాణకు ,4టిఎంసిలు ఆంధ్రప్రదేశ్‌కు విడుదల చేస్తారు. ఈమేరకు కెఆర్ఎంబి చైర్మన్ ఉత్తర్వులు జారీచేశారు. జూలై 31వరకు శ్రీశైలం రిజర్వాయర్ 800అడుగులు నీటి నిల్వఉండలా చూసుకోవాలని కెఆర్ఎంబి తెలిపింది.

# నాకు ఎలాంటి షోకాజు నోటీసులు రాలేదు

## తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుసునీతారావు

**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త:** ఆలిండియా మహిళా కాంగ్రెస్ నుంచి ఇప్పటి వరకు తనకు ఎలాంటి షోకాజు నోటిసులు అందలేదని తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతరావు అన్నారు. గురువారం గాంధీ భవన్‌కు వచ్చిన సునీతరావు మాట్లాడుతూ తనపై కొందరు తప్పడు ప్రచారం చేస్తు న్నారని, అసలు తాను చేసిన తప్పేందో పార్టీ పెద్దలే చెప్పాలని సునీత రావు కోరారు.

# భూవిస్తీర్ణం, లావాదేవీల మేరకు సర్వేయర్ల నియామకం



## ప్రతి మండలానికి 6 నుంచి 8 మంది సర్వేయర్లు

## నక్షా లేని గ్రామాల్లో గ్రామసభలు పూర్తి: తెలంగాణ మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకం చేపడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తొలివిడతలో ఐదువేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను తీసుకోనున్నట్లు తెలిపారు. నక్షా లేని గ్రామాలు, లైసెన్స్‌డ్ సర్వే యర్ల శిక్షణపై గురువారం మంత్రి అధికారులతో సమీక్షించారు. వీరికి ఈనెల 26వ తేదీ నుంచి ఆయా జిల్లా కేంద్రాల్లోనే శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. రెండు నెలల పాటు వీరికి శిక్షణ ఇస్తామని, దరఖాస్తుదారులు సోమవారం ఆయా జిల్లాసర్వే అధికారులను సంప్రదించాలన్నారు. శిక్షణ పూర్తయినవెంటనే ఆయా మండలాల్లో భూవిస్తీర్ణం,భూ లావాదేవీలనుబట్టి 6 నుంచి 8మంది సర్వేయర్లను నియమిస్తామన్నారు. రాబోయే రోజుల్లో ప్రతిగ్రామంలో, మండలంలో, రెవెన్యూ డివిజన్‌లో పట్టణ ప్రాంతాల్లో భూములకు సంబంధించిన అనేక పంచాయితీలను ఈ సర్వేయర్ల ద్వారా శాశ్వత భూ పరిష్కారం చూపుతామన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో ఎమ్మార్వో, సబ్‌రిజిస్ట్రార్ దగ్గర భూములకు సంబంధించిన డాక్యుమెంట్లతో పాటు సర్వే పత్రాన్ని కూడా జతపరచాలని భూభారతి చట్టంలో పేర్కొన్న మంత్రి ఇందుకు అనుగుణంగానే సర్వే విభాగాన్ని పూర్తిస్థాయిలో బలోపేతం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో నిజాం కాలం నుంచి సర్వే జరగని ఇప్పటివరకు సర్వే రికార్డులు లేని 413 నక్షా గ్రామాలలో రీసర్వే చేపడుతున్నామని ఇందులో భాగంగా ప్రయోగాత్మకంగా మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్, జగిత్యాల జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి (కొత్తది) గ్రామం, ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ ,ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురు, సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలం షాహిద్ నగర్ గ్రామాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఐదు గ్రామాల్లో ముందుగా గ్రామసభలు నిర్వహించి సర్వేకు సంబంధించిన అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించామన్నారు. నెలరోజుల్లో ఈ సర్వే ప్రక్రియ పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి నిర్ణయాలు తీసుకున్నా ఏ సంస్కరణలు చేపట్టినా ప్రజాకోణంలో ఆలోచించి తీసుకుంటుందని ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో అధికారులు పనిచేయాలని మంత్రి పొంగులేటి సూచించారు.



# చరిత్ర సృష్టించిన యుఎఇ

## బంగ్లాపై టి20 సిరీస్ విజయం

**న్యూఢిల్లీ:** చారిత్రక ఘట్టానికి షార్జా క్రికెట్ స్టేడియం వేదికైంది. పటిష్టమైన బంగ్లాదేశ్ జట్టును మట్టికరిపించి, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) క్రికెట్ జట్టు తమ మొట్టమొదటి టీ20 అంతర్జాతీయ సిరీస్‌ను కైవసం చేసుకుంది. 3 మ్యాచ్‌ల సిరీస్‌ను 2-1 తేడాతో గెలుచుకుని, యూఏఈ క్రికెట్ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఈ చారిత్రక విజయం యావత్ క్రికెట్ ప్రపంచాన్ని ఆబ్బురపరిచింది. షార్జాలో జరిగిన సిరీస్ నిర్ణయాత్మక మూడో టీ20 మ్యాచ్‌లో యూఏఈ అద్భుతమైన ప్రదర్శనతో బంగ్లాదేశ్‌ను 7 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. ఈ విజయంతో టెస్టు హోదా కలిగిన జట్టుపై ద్వైపాక్షి క టీ20 సిరీస్ గెలిచిన తొలి అసోసియేట్ జట్టుగా యూఏఈ రికార్డు సృష్టించింది. షార్జాలో జరిగిన ఆఖరి మ్యాచ్‌లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న యూఏఈ, బంగ్లాదేశ్‌ను కట్టడి చేసింది. యువ ఎడమచేతి వాటం స్పిన్నర్ హైదర్ అలీ (3/7) అద్భుత బౌలింగ్‌తో బంగ్లా టాప్ ఆర్డర్‌ను కుప్పకూల్చాడు. తంజిద్ హసన్ (40), జాకర్ అలీ (41) రాణించినప్పటికీ, బంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 162 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఇక లక్ష్య ఛేదనలో యూఏఈ ఆత్మవిశ్వాసంతో ఆడింది. కెప్టెన్ ముహమ్మద్ వసీమ్ (ప్లేయర్ ఆఫ్ ది సిరీస్-145 పరుగులు) త్వరగానే ఔటైనా, యువ ఆటగాడు అలీషన్ షరాఫు (68 పరుగులు, 47 బంతుల్లో; 5 ఫోర్లు, 3 సిక్సర్లు) అద్భుతమైన ఇన్నింగ్స్‌తో జట్టును విజయతీరాలకు చేర్చాడు. అతనికి ఆసిఫ్ ఖాన్ (41 పరుగులు) చక్కటి సహకారం అందించాడు. వీరిద్దరూ కలిసి అజేయంగా 87 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడంతో యూఏఈ 19.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. అలీషన్ షరాఫుకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. కాగా ఈ సిరీస్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. తొలి టీ20లో బంగ్లాదేశ్ 27 పరుగుల తేడాతో గెలుపొంది సిరీస్‌లో బోణీ కొట్టింది. అయితే, రెండో టీ20లో యూఏఈ సంచలన ప్రదర్శన చేసింది. బంగ్లాదేశ్ నిర్దేశించిన 206 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించి చారిత్రక విజయాన్ని నమోదు చేసింది. ఇది టీ20ల్లో యూఏఈకి అత్యధిక పరుగుల ఛేదన కావడం విశేషం. దీంతో సిరీస్ 1-1తో సమం అయింది.




# జోకోవిచ్ తొలి విజయం

**న్యూఢిల్లీ:** ఎటిపి 250 జెనీవా ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో సెర్బియా ప్లేయర్ నోవాక్ జోకోవిచ్ తొలి విజయాన్ని సాధించాడు. ఎటిపి ర్యాంకిగ్స్‌లో 6వ స్థానంలో ఉన్న జోకోవిచ్ ప్రపంచ 134 ర్యాంకర్ పుక్సోవిక్స్‌పై ఆధిపత్య విజయంలో ఒక్క బ్రేక్ పాయింట్ కూడా ఎదుర్కోలేదు. గురువారంతో 38 ఏళ్లు నిండిన జనోకోవిచ్ 24 సార్లు గ్రాండ్ స్లామ్ ఛాంపియన్ నిలిచాడు. జెనీవాలోని క్లే కోర్ట్ సీజన్‌లో గురువారం జరిగిన టోర్నమెంట్‌లో రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌లో జోకోవిచ్ హంగేరీ ఆటగాడు మార్టన్ పుక్సోవిక్స్‌ను ఖంగుతినిపించాడు. పుక్సోవిక్స్‌పై 6-2, 6-3 తేడాతో విజయం సాధించి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నాడు.
ఇక గత నెలలో జరిగిన మాడ్రిడ్ మాస్టర్స్‌లో తన తొలి మ్యాచ్‌లో ఇటాలియన్ అర్నాల్డి జోకోవిచ్‌ను బయటకు పంపాడు. మోంటేకార్లోలో జరిగిన తన తొలి మ్యాచ్‌లో అలెజాండ్రో టాబిలో చేతిలో సెర్బియన్ ఓటమి చెందాడు. కాగా అమెరికన్ టాప్ సీడ్ టేలర్ ఫ్రిట్జ్ కూడా చివరి ఎనిమిది స్థానాన్ని బుక్ చేసుకున్నాడు. ఫ్రెంచ్ ఆటగాడు క్వెంటిన్ హాలీస్‌ను 6-4, 7-6 (7/5) తేడాతో ఓడించాడు.

### మలేసియా మాస్టర్స్‌లో..

# క్వార్టర్ ఫైనల్స్‌కు శ్రీకాంత్

## ఆయుష్, కరుణాకరన్ నిష్క్రమణ

## మిక్స్‌డ్ డబుల్స్‌లో తనీషా-ధ్రువ్ విజయం



**న్యూఢిల్లీ:** మలేషియా మాస్టర్స్- 2025 టోర్నీలో భారత్ ఆటగాడు కిదాంబి శ్రీకాంత్ దూసుకుపోతున్నాడు. ఈ టోర్నమెంట్‌లో శ్రీకాంత్ క్వార్టర్ ఫైనల్స్‌లోకి ప్రవేశించాడు. అయితే ఇదే సమయంలో మరో భారత్ ప్లేయర్లు ఆయుష్ శెట్టి, సతీష్ కరుణాకరన్ టోర్నీ నుండి నిష్క్రమించారు. కౌలాలంపూర్‌లో గురువారం జరిగిన తన రెండో రౌండ్ మ్యాచ్‌లో ఐర్లాండ్‌కు చెందిన నాట్‌న్గున్‌ను భారత్ సీజన్డ్ షట్లర్ ఓడించాడు. ప్రపంచ 33వ ర్యాంక్‌తో 59 నిముషాల పోరాటంలో శ్రీకాంత్ 23-21, 21-17 తేడాతో విజయం సాధించాడు. చాలా కాలంగా ఫామ్‌లో వెనుకబడి ఉండటం వల్ల ప్రస్తుతం ప్రపంచ ర్యాంక్‌లో 65వ స్థానంలో ఉన్న శ్రీకాంత్, చివరి ఎనిమిదవ దశలో ఫ్రాన్స్‌కు చెందిన తోమా జూనియర్ పోపోవ్‌తో తలపడనున్నాడు. కాగా పోపోవ్ మరో భారత్ ఆటగాడు ఆయుష్ శెట్టిని 21-13, 21-17 తేడాతో ఓడించి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాడు. అలాగే భారత్‌కు చెందిన మరో ప్లేయర్ సతీస్ కరుణాకరన్ కూడా డబుల్స్ భాగస్వామి క్రిస్టో పోపోవ్ చేతిలో 14-21, 16-21 తేడాతో ఓడి టోర్నమెంట్ నుండి నిష్క్రమించాడు.
ఇక మిక్స్‌డ్ డబుల్స్‌లో తనీషా క్రాస్టో-ధ్రువ్ కపిల ద్వయం 21-17, 18-21, 21-15 తేడాతో ఫ్రాన్స్‌కు చెందిన లియా పలెర్మో-జూలియన్ మైయోపై విజయం సాధించి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. తదపరి ఈ భరత్ ద్వయం చైనా జంట జియాంగ్ జెన్ బ్యాంగ్-వీయా జిన్‌తో తలపడనున్నారు.

# ఈ స్టార్స్‌కు ఇదే లాస్ట్ ఐపిఎల్

## ఈ సీజన్ తర్వాత రిటైర్మెంట్



**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ ( ఐపీఎల్)-2025, సీజను 18 జూన్ 3న ముగుస్తుంది. ఇలాంటి పరిస్థితిలో చాలా మంది స్టార్ ఆటగాళ్ళు టోర్నమెంట్‌కు వీడ్కోలు పలికే అవకాశం ఉందని ఊహాగానాలు వస్తున్నాయి. ఈ సంవత్సరం ఐపీఎల్ లీగ్ నుంచి ఏడుగురు క్రికెటర్లు రిటైర్ కావొచ్చని తెలుస్తోంది. ఈ ఏడుగురు క్రికెటర్ల ప్రదర్శన చాలా పేలవంగా ఉంది. దీంతో వచ్చే సీజన్‌కు ముందు ఫ్యాన్స్‌కు బిగ్ షాక్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా ఈ సీజన్ ఎంఎస్ ధోనికి భారీ పరాజయమే మిగిలింది. ధోని బ్యాటింగ్‌లో బాగా రాణించలేకపోయాడు. అలాగే, కెప్టెన్సీలో ప్రత్యేకంగా ఏమీ చూపించలేకపోయాడు. ధోని జట్టు ఐపీఎల్ 2025 నుంచి నిష్క్రమించింది. ఇటువంటి పరిస్థితిలో, ఈ సీజన్ ఎంఎస్ ధోనికి చివరి సీజన్ అని, అతను రిటైర్ కావచ్చునని చెబుతున్నారు. అలాగే ఈ సీజన్ కర్ణ్ శర్మకు చాలా చెడ్డది. బౌలింగ్‌లో అతను పెద్దగా మ్యాజిక్ చూపించలేకపోయాడు. కర్ణ్ వయసు 37 సంవత్సరాలు. దేశవాళీ క్రికెట్ ఆడుతున్నాడు. ఇటువంటి పరిస్థితిలో, ఈ సంవత్సరం తర్వాత రిటైర్మెంట్ ప్రకటించే ఛాన్స్ ఉంది. అలాగే డు ప్లెసిస్ ఈ ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడుతున్నాడు. అయితే ఢిల్లీకి ఈ ఆటగాడు పూర్తిగా పరాజయం పాలయ్యాడు. డు ప్లెసిస్ అనేక ఐపీఎల్ జట్ల తరపున ఆడాడు. కానీ ఈ సంవత్సరం అతనికి ఏమాత్రం కలసిరాలేదు. ఇక ఐపీఎల్ 2025 సీజన్ ఇషాంత్ శర్మకు అంత ప్రత్యేకమైనది కాదు. అతనికి అవకాశం వచ్చిన మ్యాచ్‌లలో దారుణంగా విఫలమయ్యాడు. ఇషాంత్‌ను టీం ఇండియా నుంచి కూడా తొలగించారు. ఇటువంటి పరిస్థితిలో, అతను ఇప్పుడు పదవీ విరమణ చేయవచ్చు అని తెలుస్తోంది. మోయిన్ అలీ మోయిన్ అలీ కేకేఆర్ తరపున ఆడాడు. కానీ, అతను విఫలమయ్యాడు. అలీ ఎక్కువ మ్యాచ్‌లు ఆడలేదు. ఆడిన మ్యాచ్‌ల్లో ఈ ఇంగ్లాండ్ స్పిన్నర్ అద్భుతాలు చేస్తాడని భావించారు, కానీ అది జరగలేదు. ఇది అలీకి చివరి సీజన్ కావొచ్చని అంతా భావిస్తున్నారు. ఆర్ అశ్విన్ పదవీ విరమణ చేసిన సంగతి తెలిసిందే. అశ్విన్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఈ సంవత్సరం అశ్విన్ చెన్నై జట్టులో చోటు దక్కించుకున్నాడు. కానీ, అతను ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. ఎక్కువ మ్యాచ్‌లు ఆడే అవకాశం కూడా రాలేదు. ఇటువంటి పరిస్థితిలో, అశ్విన్ ఇప్పుడు ఐపీఎల్ నుంచి రిటైర్ కావొచ్చు. అజింక్య రహానే కోల్‌కతా నైట్ రైడర్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. రహానే కెప్టెన్సీ, బ్యాటింగ్‌లో బాగా రాణించాడు. కానీ అతని జట్టు ఎలిమినేట్ అయింది. కోల్‌కతా నైట్ రైడర్స్ డిఫెండింగ్ ఛాంపియన్‌గా నిలిచింది. ఇటువంటి పరిస్థితిలో, రహానే టీం ఇండియాకు తిరిగి రావడం కష్టమే. కానీ, అతను ఐపీఎల్ నుంచి కూడా నిష్క్రమించవచ్చని కూడా చెబుతున్నారు.

# ఇంగ్లండ్ టూర్‌కు భారత్ జట్టు కన్ఫర్మ్

## కెప్టెన్‌గా ఆయుష్, డిప్యూటీగా అభిజ్ఞాన్

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే అండర్-19 భారత్ జట్టు ఖరారైంది. జూన్ 24 నుండి జూలై 23 వరకూ సుదీర్ఘ కాలం పాటు భారత్ జట్టు ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. ఈ మేరకు దీనికి సంబంధించి 16 మందితో కూడిన జట్టును భారత్ క్రికెట్ నియంత్రణ మండలికి చెందిన జూనియర్ సెలక్షన్ కమిటీ గురువారం ప్రకటించింది. 5 వన్డేలు, 2 మల్టీ డే మ్యాచ్‌లు ఆడేందుకు సెలక్టర్లు 16 మందితో కూడిన జట్టును ఎంపిక చేశారు. ఇందులో భాగంగా తొలుత 50 ఓవర్ల ఫార్మాట్లో వార్మప్ మ్యాచ్ జరగనుంది. అనంతరం ఐదు మ్యాచ్‌ల యూత్ వన్డే సిరీస్‌కు ఇంగ్లండ్ ఆతిథ్యం ఇవ్వనుంది. తదుపరి ఇరు జట్ల మధ్య రెండు మల్టీ డే మ్యాచ్‌లు జరుగుతాయి.
కాగా ఇంగ్లండ్‌లో పర్యటించే భారత్ జట్టుకు ముంబై ఆటగాడు, చెన్నై సూపర్ కింగ్స్ యువ సంచలనం ఆయుష్ మాత్రే కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. అతడికి డిప్యూటీగా అభిజ్ఞాన్ కుందును సెలక్ట్ చేశారు. అలాగే ప్రస్తుత ఐపీఎల్‌లో దుమ్ము రేపిన రాజస్థాన్ రాయల్స్ ప్లేయర్ వైభవ్ సూర్యవంశీకి ఈ జట్టులో చోటు దక్కింది. భారత్ జట్టులో ఆయుష్ మాత్రే (కెప్టెన్), అభిజ్ఞాన్ కుందు (వైస్ కెప్టెన్, వికెట్ కీపర్), హర్‌వన్ష్ సింగ్ (వికెట్ కీపర్), విహాన్ మల్హోత్రా, మౌల్యరాజ్ సింగ్ చావ్డా, రాహుల్ కుమార్, వైభవ్ సూర్యవంశీ, ఆర్ఎస్ అంబరీష్, కనిష్క్ చౌహాన్, జలాన్ పటేల్, హెనిల్ పటేల్, యుధాజిత్ గుహ, ప్రణవ్ రాఘవేంద్ర, మొహ్మద్ ఇనాన్, ఆదిత్య రానా, అన్మోల్‌జిత్ సింగ్, స్టాండ్ బై ప్లేయర్లుగా నమన్ పుష్కక్, దీపేశ్, వేదాంత్ త్రివేది, విక్సల్స్ తివారి, అలంకృత్ రాపోలే (వికెట్ కీపర్) ఉన్నారు.



# జానీ ఐవ్ 'ఐఓ'ను ఓపెన్ ఎఐ కొనుగోలు!

**వాషింగ్టన్, మే 22:** చాట్‌జీపీటీ మాతృ సంస్థ ఓపెన్‌ఏఐ (ఓపెన్ ఎఐ), ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) హార్డ్‌వేర్‌లను రూపొందించేందుకు సిద్ధమవుతోంది. అందులో భాగంగానే ఆపిల్ సంస్థ మాజీ డిజైనర్ జానీ ఐవ్ స్థాపించిన ఏఐ డివైజ్ స్టార్టప్ ఐఓను కొనుగోలు చేసింది. దీనికోసం 6.5 బిలియన్ డాలర్లు ఖర్చు చేసింది. ఈ కొనుగోలు ద్వారా చాట్‌జీ పీటీ సాంకేతికతను ఉపయోగించి వినూత్న హార్డ్‌వేర్ ఉత్పత్తులను రూపొందించనుంది. ఐఫోన్, ఐప్యాడ్, మ్యాక్‌బుక్ వంటి ఆపిల్ ఉత్పత్తుల డిజైన్‌లో జానీ ఐవ్ కీలకపాత్ర పోషించారు. ఆయన స్థాపించిన స్టార్టప్‌యే ఐఓ. ఇది ఏఐ ఆధారిత హార్డ్‌వేర్ ఉత్పత్తుల అభివృద్ధిపై పనిచేస్తోంది. ఈసంస్థ కొనుగోలుతో ఓపెన్ ఏఐ హార్డ్‌వేర్ రంగంలో బలమైన పోటీదారుగా నిలవనుంది. అయితే ఎలాంటి హార్డ్‌వేర్‌ను రూపొందించబోతున్నారనే విషయంపై కంపెనీ స్పష్టత ఇవ్వలేదు. తాజా కొనుగోలుపై ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్‌ఆల్ట్‌మన్ స్పందించారు. ఇప్పటివరకు కంపెనీ చేసిన అతిపెద్ద



చర్యగా అభివర్ణించారు. దీంతో ఓపెన్‌ఏఐ విలువ లక్ష కోట్ల డాలర్ల వరకు పెరిగే అవకాశం ఉందన్నారు. ఐఓ విభాగానికి ఓపెన్‌ఏఐ ఎగ్జిక్యూటివ్ పీటర్ వెలిండర్ నాయకత్వం వహించనున్నారు. ఈ కొనుగోలు కోసం ఓపెన్ ఏఐ 5 బిలియన్ డాలర్లను ఈక్విటీ రూపంలో చెల్లిస్తోంది. గతంలో ఐఓలో ఓపెన్‌ఏఐ 23 శాతం వాటా కలిగిఉండగా, తాజా నిర్ణయంతో కంపెనీ పూర్తి యాజమాన్యాన్ని సొంతం చేసుకుంది.

# భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 22:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. వరుస నష్టాల తర్వాత బుధవారం లాభాలు చవిచూసినసూచీలు.. గురువారం మరోసారి నష్టాల బాట పట్టాయి. రిలయన్స్, ఐటీసీ, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ దాదాపు 1100 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ 24,500 పాయింట్ల దిగువకు చేరింది. ట్రేడింగ్ చివర్లో కొన్ని రంగాల్లో కొనుగోళ్ల మద్దతు సూచీలను కొంత మేర కోలుకున్నట్టు చేసింది. అయితే ఇండస్‌ఇండ్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, అల్ట్రాటెక్ సిమెంట్ మాత్రమే పాజిటివ్ ముగిసిన షేర్లుగా నిలిచాయి. ఆఖర్లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు కోలుకోవడం ఊరటనిచ్చే అంశం. దిగుమతి ఆధారిత కంపెనీలపై ఇది ప్రతికూల ప్రభావం చూపవచ్చని నిపుణులు భావిస్తున్నారు. సెన్సెక్స్ ఉదయం 81,323.05 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లో కదలాడిన సూచి ఇంట్రాడేలో 80,489.92 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 644.64 పాయింట్ల



నష్టంతో 80,951.99 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 203.75 పాయింట్ల నష్టంతో 24,609.70 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ మరో 42 పైసలు క్షీ ణించి 86.01గా ఉంది. ఇండస్ ఇండ్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, అల్ట్రాటెక్ సిమెంట్ మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, టెక్ మహీంద్రా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఐటీసీ షేర్లు ప్రధానంగా నష్ట పోయాయి.
అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 63.99 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 3305 డాలర్ల వద్ద కొనసాగింది. కానీ, మూలధన మద్దతు ఉన్న రంగాల్లో నెమ్మదిగా రికవరీ ఉండొచ్చని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ముఖ్యంగా బ్యాంకింగ్, ఎఫ్ఎంసీజీ, ఐటీ రంగాలు కీలకం.

# త్వరలోనే ఎన్ఎస్ఇ ఐపిఒ!

**ముంబై, మే 22:** ఇన్వెస్టర్లు చాలా కాలంగా ఎదురుచూస్తున్న నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఇ ఐపిఒ) పబ్లిక్ ఇష్యూకి మార్గం సుగమం కానున్నట్లు తెలుస్తోంది. మార్కెట్ నియంత్రణ సంస్థ నుంచి త్వరలోనే గ్రీన్ సిగ్నల్ పొందే అవకాశం ఉందని సెబి ఛైర్మన్ తుహిన్ కాంత పాండే స్వయంగా తెలిపారు. ఎన్ఎస్ఈ ఐపీఓకు సంబంధించిన అన్ని పెండింగ్ సమస్యలు త్వరలోనే తొలగనున్నాయన్నారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సెబి చీఫ్ ఎన్ఎస్ఈ ఐపీఓ గురించి ప్రస్తావించారు. త్వరలోనే అన్ని అవాంతరాలు దాటుకొని ఎన్ఎస్ఈ ఐపీఓకు వస్తుందని తెలిపారు. అయితే ఎప్పటిలోగా ఈ సమస్యలు పరిష్కారమవుతాయనే విషయాన్ని మాత్రం ఆయన వెల్లడించలేదు. రెగ్యులేటరీ ఆందోళన నేపథ్యంలో ఎన్ఎస్ఈ ఐపీఓ ప్రతిపాదన గత ఎనిమిదేళ్లకు పైగా మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి వద్దనే పెండింగ్‌లో ఉంది. సిబ్బందికి ఇచ్చే పరిహారం, క్లియరింగ్ కార్పొరేషన్‌లో యాజమాన్యం, టెక్నాలజీ వంటి అనేక అంశాలపై సెబి పలు ప్రశ్నలు సంధించింది. దీని కారణంగా ఐపీఓ రాక ఆలస్యం అవుతూనే వస్తోంది. అయితే తాజాగా ఎన్ఎస్ఈ తన లిస్టింగ్ ప్రక్రియను పునఃప్రారంభించింది. సెబి వద్ద నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్ (ఎన్ఓసి) కోసం దరఖాస్తు చేసింది. ఎన్ఎస్ఈ 2016 నుంచి ఐపీఓకు రావాలని చూస్తోంది. రెగ్యులేటరీ ఆందోళనల కారణంగా ఈ ప్రక్రియ ఆలస్యం అవుతూ వస్తోంది. 2019లో ఒకసారి, 2020లో రెండు సార్లు, 2024 ఆగస్టులో కూడా ఐపీఓ కోసం అభ్యర్థనలు చేసింది. ఇలా ఐపీఓ ప్రతిపాదన సెబి వద్ద ఎనిమిది సంవత్సరాలకు పైగా నిలిచిపోయింది. ఇదిలా ఉండగా, 2024 బుర్గండీ ప్రైవేట్ హురూన్ ఇండియా 500 జాబితా ప్రకారం, ఎన్ఎస్ఈ విలువ సుమారు రూ.4.7 లక్షల కోట్లుగా ఉంది. దీంతో భారత్‌లోనే 10వ అత్యంత విలువైన ప్రైవేటు కంపెనీగా నిలిచింది. ప్రముఖ స్టాక్ ఎక్స్ఛేంజీలు ఎన్ఎస్ఈ, బీఎస్ఈలు తరచుగా కాంట్రాక్ట్‌ల గడువును మార్చుకుంటున్న విషయం తెలిసిందే. తాజాగా ఎన్ఎస్ఈ ప్రస్తుతం ఉన్న గురువారంగా ఉన్న కాంట్రాక్ట్ ఎక్స్‌పైరీని




మంగళవారానికి మార్చాలని సెబీని కోరినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ కాంట్రాక్ట్ ఎక్స్‌పైరీలపై ఈ నెలలోపు సెబి మార్గదర్శకాలు జారీ చేయనున్నట్లు సమాచారం. ఈ వార్తల నేపథ్యంలో గురువారం మార్కెట్ ముగిసే సమయానికి బీఎస్ఈ షేర్లు 3 శాతం మేర నష్టపోయాయి.

# తయారీ రంగంలో భారత్ ముందడుగు

**న్యూఢిల్లీ, మే 22:** తయారీ రంగంలో భారత్ ఎంతో పురోగతి సాధించిందని, అంతర్జాతీయ ఇన్వెస్టర్లకు ఎంతో ఆకర్షణీయంగా మార్చిందని ఎస్అండ్‌పి గ్లోబల్ పేర్కొంది. అంతర్జాతీయ వాణిజ్యంలో ప్రస్తుతం జరుగుతున్న మార్పులు దీర్ఘకాలంలో భారత్‌కు ప్రయోజనం కలిగిస్తాయని అభిప్రాయపడింది. అభివృద్ధి చెందుతున్న పరిణామాలు, వాణిజ్య సవాళ్లకు అనుగుణంగా ఆర్థిక వ్యవస్థలు మారుతున్నందున ఈ అవకాశాన్ని భారత్ సద్వినియోగం చేసుకుని తన తయారీ వృద్ధిని వేగవంతం చేసుకోగలదని, అంతర్జాతీయ సరఫరా వ్యవస్థతో మరింత బలంగా అనుసంధానం కాగలదని ఈ నివేదిక అంచనా వేసింది. స్థానికంగానే విడిభాగాల సమీకరణ, తుది మార్కెట్ల అవసరాలకు అనుగుణంగా ఉండడం, ప్రాంతీయ అనుసంధానత పెంచుకోవడం ద్వారా భారత్ తయారీ రంగం మరిన్ని అదనపు పెట్టుబడులను ఆకర్షించొచ్చని సూచించింది. భారత్ అత్యాధునిక టెక్నాలజీ సామర్థ్యాలు, తయారీ పోటీతత్వాన్ని పెంచుకోవడం ద్వారా తయారీలో



అదనపు ఉపాధి అవకాశాలను కల్పించొచ్చని పేర్కొంది. సరఫరా వ్యవస్థ వైవిధ్యంలో భాగంగా మధ్యకాలం నుంచి దీర్ఘకాలంలో భారత్‌కు ప్రయోజనం లభిస్తుందని వివరించింది. 2024-25లో భారత జిడిపి వృద్ధి నిదానించినప్పటికీ ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఉన్నట్లు గుర్తు చేసింది. భారత వృద్ధిలో ఎగుమతులపై ఆధారపడడం మోస్తరుగానే ఉన్నట్లు తెలిపింది. ఈ సానుకూలత వల్లే అంతర్జాతీయ వాణిజ్యం, టారిఫ్ విధానాల్లో ప్రస్తుతం కొనసాగుతున్న మార్పుల ప్రభావం భారత్‌పై పెద్దగా ఉండబోదని పేర్కొంది. భారత స్థూల జిడిపిలో తయారీ విలువ 17.2 శాతంగా ఉన్నట్లు తెలిపింది. ఇటీవలి తయారీ పిఎంఐ గణాంకాలు పటిష్టంగా ఉండడాన్ని ప్రస్తావించింది.

# వాణిజ్యం

## చమురుకు పెరిగిన డిమాండ్

**న్యూఢిల్లీ, మే 22:** దేశీయంగా చమురు వినియోగం వచ్చే దశాబ్ద కాలం పాటు గణనీయంగా పెరగనుంది. వార్షికంగా 4శాతం చొప్పున వృద్ధి చెందనుంది. ఎస్అండ్‌పి గ్లోబల్‌లో కమొడిటీ ఇన్‌సైట్స్ ఈ మేరకు అంచనాలు వెలువరించింది. దీని ప్రకారం 2025లో ఇప్పటి వరకు ఆయిల్ వినియోగం రోజుకు 4.8మిలియన్ బ్యారెళ్లుగా ఉంది. గతేడాది ఇదే వ్యవధితో పోలీస్తే 4.3శాతం పెరిగింది. చమురు ఎగుమతి దేశాల నుంచి సరఫరా పెరగడం, అంతర్జాతీయంగా డిమాండ్ కాస్త మందగించడం వంటి అంశాల కారణంగా ఈ యేడాది చమురు రేట్లు కొంత నెమ్మదించినట్లు సంస్థ హెచ్ ఆఫ్ ఇండియా కంటెంట్ (క్రాస్ కమోడిటీస్) పులకిత్




అగర్వాల్ తెలిపారు. మెరుగైన ఆర్థిక వృద్ధి వంటి సానుకూలాంశాలతో భారత్‌లో ఆయిల్‌కు డిమాండ్ పెరుగుతోందన్నారు. అంతర్జాతీయంగా భారత్‌కి మరింత ప్రాధాన్యం లభిస్తోందని వివరించారు. రష్యా నుంచి వరుసగా నాలుగో యేడాది కూడా నిరాటంకంగా సరఫరా కొనసాగుతున్న నేపథ్యంలో ముడి చమురు కొనుగోళ్లకు మనకు మరిన్ని వనరులు అందుబాటులో ఉంటున్నాయని పేర్కొన్నారు. పర్యావరణహిత ఇంధనాల వ్యయాలు ఎంత తక్కువగా ఉంటే అంత వేగంగా వాటి వైపు మళ్లడం ఉంటుందని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గౌరి జోహార్ చెప్పారు. ఈ విషయంలో వివిధ టెక్నాలజీలను వినియోగంలోకి తెచ్చేందుకు ప్రభుత్వ విధానాలు, నియంత్రణ సంస్థల నిబంధనలు, కార్పొరేట్ల చొరవ మొదలైన అంశాలన్నీ కీలక పాత్ర పోషిస్తాయన్నారు. అయితే హరిత ఇంధనాల వైపు మళ్లినంత మాత్రాన పాత ఇంధనాల వినియోగం పూర్తిగా నిలిచిపోతుందడానికి లేదని తెలిపారు. బొగ్గు నుంచి చమురుకు మారినప్పటికీ ప్రపంచంలో బొగ్గు వినియోగం ఆగిపోలేదన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14